ఈనాడు
విశాఖపట్నం

సిటీ | గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు



సి.ఐ. బెండి వెంకటరావు

న్యాయం కోసం వస్తే...

ఈనాడు, విశాఖపట్నం

★ బాధితురాలితో అసభ్యకరంగా ప్రవర్తించిన సీఐ

★ ఆధారాలతో సీపీకి ఫిర్యాదు చేసిన యువతి

★ సస్పెన్షన్ వేటు వేసిన యోగానంద్

ప్రియుడు మోసం చేశాడని, తనకు అతనితో వివాహమయ్యేలా న్యాయం చేయాలని వచ్చిన ఓ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై నగరంలోని మూడో పట్టణ సీఐ బెండి వెంకటరావుపై నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ సస్పెన్షన్ వేటు వేశారు. ఐటీ ఉద్యోగినిగా పని చేస్తున్న బాధితురాలి పట్ల సీఐ అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో ఆధారాలు ఉన్నాయంటూ సీపీ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నగరంలోని ఒక ఐ.టి. ఉద్యోగినిని ఒక ప్రబుద్ధుడు ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేశాడు. అతడికి బుద్ధి చెప్పాలన్న ...మిగతా 7లో



అధునాతనంగా రూపుదిద్దిన ప్రజా మరుగుదొడ్డి

స్వచ్ఛ బాటలో...

● జాతీయ పోటీకి నగరం సర్వసన్నద్ధం

● నేటి నుంచి క్షేత్రస్థాయికి సర్వేక్షణ్ బృందాలు

● విశాఖకు సంక్రాంతి తరువాత వచ్చే అవకాశం

ప్రజలు సహకరించాలి



స్వచ్ఛ సర్వేక్షణ్ - 2018 కోసం నగరానికి రానున్న బృందం ప్రజలను వివిధ ప్రశ్నలడుగుతుంది. మనకు మంచి ర్యాంకు దక్కేలా ప్రజలు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. నగరంలో తడి, పొడి చెత్త సేకరణకు, బహిరంగ మల విసర్జన చేయకుండా అందరూ సహకరించాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ జరుగుతున్న విషయాన్ని ప్రజలందరికీ తెలిసేలా ప్రత్యేక బృందాలను నియమించి ప్రచారం చేస్తున్నాం. సర్వేలో మొత్తం 1400 మార్కులు పూర్తిగా విశాఖకు వచ్చేలా సహకరించాలి.

- హరినారాయణన్, జీవీఎంసీ కమిషనర్

న్యూస్‌టుడే, కార్పొరేషన్: దేశవ్యాప్తంగా స్వచ్ఛ ర్యాంకు కోసం విశాఖ నగరం 4041 నగరాలతో పోటీ పడుతోంది. గతేడాది జాతీయస్థాయిలో మూడో స్థానంలో నిలిచిన నగరం ఈసారి మొదటి స్థానంపై దృష్టి పెట్టింది. అందుకు తగ్గట్టుగానే ముస్తాబవుతోంది. స్వచ్ఛభారత్ ...మిగతా 7లో

www.swachhsurvkshan2018.org వెబ్‌సైట్ ద్వారా లేక స్వచ్ఛతా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా లేదా 1969 నెంబరుకు ఫోన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు.

ఆకర్షణీయ నగర పనులకు.. నగరానికి రానున్న సీఎం చంద్రబాబు

నేడు శంకుస్థాపన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖను ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం శంకుస్థాపన చేయనున్నారు. దీనితోపాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నగరంలో నిర్మించనున్న గృహ నిర్మాణ పథకం, మంచినీటి పైపులైను పనుల శిలా ఫలకాలను కూడా ఆవిష్కరించనున్నారు. అనంతరం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సభలో పాల్గొంటారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సీఎం గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్తారు. సాయంత్రం అక్కడి నుంచి ...మిగతా 7లో

వికెట్లతో ఆట... పరుగుల వేట...

ఆకట్టుకుంటున్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: పదునైన బంతులతో వికెట్లపై దాడి ఓవైపు... బౌండరీలు, సిక్సర్లతో పరుగుల వర్షం మరోవైపు... ఆడుతున్నది అంతర్జాతీయ క్రీడాకారులా? అన్నంతగా మైమరపిస్తున్నారు. పోరాట స్ఫూర్తితో.. క్రీడా నైపుణ్యంతో చూపరులను ఆకట్టుకుంటున్నారు. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ మైదానాల్లో బుధవారం జరిగిన 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ మ్యాచ్‌లు ఆద్యంతం అలరించాయి.

భీమిలి జీవీఎంసీ మినీ గ్రౌండ్‌లో

అదరగొట్టిన అనిట్స్ కళాశాల జట్టు



అనిట్స్ కళాశాల జట్టు 44 పరుగుల తేడాతో బీవీకే డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత అనిట్స్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 120 పరుగులు చేసింది. ప్రసాద్ 56 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం బీవీకే జట్టు 9.5 ఓవర్లలో 8 వికెట్లకు 76 పరుగులే చేసి ఓటమి పాలైంది.

వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ జట్టు విజయం



వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ జట్టు 7 వికెట్ల తేడాతో ఎన్.ఎస్.ఆర్.ఐ.టి. జట్టుపై విజయం సాధించింది. తొలుత ఎన్.ఎస్.ఆర్.ఐ.టి. జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 78 పరుగులు చేసింది. అనంతరం వైజాగ్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ టెక్నాలజీ జట్టు 9.5 ఓవర్లలో 3 వికెట్లకు 79 పరుగులు చేసి విజయాన్నందుకుంది.

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐఎన్ఎస్ శాతవాహన

చైతన్య ఇంజినీరింగ్ జట్టు గెలుపు ఆనందం



చైతన్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 పరుగుల తేడాతో రఘు ఇన్‌స్టిట్యూటు ఆఫ్ టెక్నాలజీ జట్టుపై విజయం సాధించింది. తొలుత చైతన్య జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 91 పరుగులు చేసింది. తర్వాత రఘు జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 81 పరుగులే చేసి ఓటమి పాలైంది.

సుజన కళాశాల జట్టు అలవోక గెలుపు



సుజన కాలేజ్ ఆఫ్ ఫార్మశీ జట్టు 6 వికెట్ల తేడాతో పైడా కౌశిక్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టుపై గెలుపొందింది. తొలుత పైడా కౌశిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 102 పరుగులు చేసింది. అనంతరం సుజన కళాశాల జట్టు 8.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసి గెలుపొందింది. సాయికుమార్ 45 పరుగులతో రాణించాడు.

కైలాసగిరి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో

రఘు డిగ్రీ కళాశాల జట్టు ఉత్కంఠ గెలుపు



రఘు డిగ్రీ కళాశాల జట్టు శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల(కొమ్మాది) జట్టుపై 3 వికెట్ల తేడాతో జయకేతనం ఎగరేసింది. తొలుత శ్రీచైతన్య ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 67 పరుగులు చేసింది. తర్వాత రఘు డిగ్రీ కళాశాల జట్టు చివరి వరకూ పోరాడి 9.5 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసి విజయాన్నందుకుంది.

వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్ జయకేతనం



వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ జట్టు 16 పరుగుల తేడాతో సెయింట్ జేవియర్స్ డిగ్రీ జట్టుపై జయకేతనం ఎగరేసింది. తొలుత వెల్ఫేర్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 91 పరుగులు చేసింది. తర్వాత సెయింట్ జేవియర్స్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 75 పరుగులు మాత్రమే చేసింది.

విశాఖ టెక్నికల్ క్యాంపస్ విజయదుందుభి



విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 32 పరుగుల తేడాతో ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టుపై విజయదుందుభి మోగించింది. తొలుత విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 10 ఓవర్లలో 97 పరుగులకు ఆలౌటైంది. తర్వాత ఆదిత్య డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 65 పరుగులు చేసి ఓటమిని చవిచూసింది.

సాయిగణపతి ఇంజినీరింగ్ జట్టు జయభేరి



సాయిగణపతి ఇంజినీరింగ్(గిడిజాల) కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో ఎ.క్యు.జె.డిగ్రీ, పీజీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత ఎ.క్యు.జె.డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 64 పరుగులు చేసింది. అనంతరం సాయిగణపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 7.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసి విజయఢంకా మోగించింది.



టి.ఎస్.ఆర్ అండ్ టి.బి.కె.జట్టు గెలుపు

టి.ఎస్.ఆర్ అండ్ టి.బి.కె.కళాశాల జట్టు 30 పరుగుల తేడాతో దారివీరునాయుడు కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత టి.ఎస్.ఆర్ అండ్ టి.బి.కె. జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 111 పరుగులు చేసింది. పి.పోలరాజు 51 పరుగులు చేశాడు. తర్వాత దాడి వీరునాయుడు కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 81 పరుగులే చేసి ఓటమి పాలైంది.

04-01-2018 గురువారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ Vs డా॥ వి.ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, మద్దిలపాలెం

ఉదయం 10.30 గంటలకు: విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, మిందివానిపాలెం Vs ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి

మధ్యాహ్నం 12.30 గంటలకు: గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: సుజన కాలేజ్ ఆఫ్ ఫార్మశీ, ఆనందపురం Vs సాయి గణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల

ఉదయం 10.30 గంటలకు: రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐ.ఎన్.ఎస్. శాతవాహన

ఉదయం 8.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ

ఉదయం 10.30 గంటలకు: టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక Vs అనిట్స్, సంగివలస

05-01-2018 శుక్రవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, మిందివానిపాలెం (or) ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి Vs గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ (or) వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

ఉదయం 10.30 గంటలకు: సుజన కాలేజి ఆఫ్ ఫార్మశి, ఆనందపురం (or) సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి (or) చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

మధ్యాహ్నం 12.30 గంటలకు: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ (or) డా॥ వి.ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, మద్దిలపాలెం Vs టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక (or) అనిట్స్, సంగివలస

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

క్రీడాకారులకు అందుబాటులో వైద్య సేవలు

విశాఖ క్రీడలు: క్రీడాకారులు గాయాల బారినపడినా, అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలు అందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. భీమిలి మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి సేవా పీఠం అంబులెన్స్‌ను, కైలాసగిరి పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద కళాఆసుపత్రి అంబులెన్స్, శాతవాహన డాల్ఫిన్ స్పోర్ట్స్ కాంప్లెక్సు గ్రౌండ్ వద్ద డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ఆసుపత్రి అంబులెన్స్‌లు, వైద్యసేవలు అందించారు.

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ గమ్యం పెంపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విశాఖ మీదుగా నిడిచే (12504/12503) కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ వారాంతపు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 12 నుంచి అగర్తలా వరకూ పొడిగిస్తున్నట్లు తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ కో ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ తెలిపారు. ఈ నెల 5న అగర్తలా నుంచి ప్రయాణం ప్రారంభించనున్న ఈ రైలు జనవరి 12 నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటుందన్నారు.

★ ప్రారంభ ప్రయాణమిలా.. ఈ నెల 5న మధ్యాహ్నం ఒంటిగంటకు అగర్తలాలో బయలుదేరి 7వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖ వస్తుంది. ఇక్కడి నుంచి 10.20 గంటలకు బయలుదేరి 8వ తేదీ ఉదయం 5.15 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్‌కు చేరుకుంటుంది.

★ **అగర్తలా-బెంగళూరు కంటోన్మెంట్ (12504):** ఈ రైలు ప్రతి మంగళవారం ఉదయం 5 గంటలకు అగర్తలాలో బయలుదేరి గురువారం తెల్లవారుజాము 2.10 గంటలకు విశాఖ వస్తుంది. తిరిగి 2.20 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9.15 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

★ **బెంగళూరు కంటోన్మెంట్-అగర్తలా (12503):** ఈ రైలు రైలు ప్రతి శుక్రవారం ఉదయం 10.15 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.10 గంటలకు విశాఖ వస్తుంది. ఇక్కడి నుంచి 5.30 గంటలకు బయలుదేరి సోమవారం తెల్లవారుజాము 3.45 గంటలకు అగర్తలా చేరుకుంటుంది.

★ ఈ రైలుకు 16 థర్డ్ ఏసీ ఎల్‌హెచ్‌బీ, 1 ప్యాంట్రీకార్ బోగీలు ఉంటాయి. ఈ రైలు అంబస, ధర్మానగర్, భద్రపూర్, న్యూ హాల్ఫాంగ్, గువాహటి, కామాఖ్య, న్యూ బంజైగన్ జంక్షన్, న్యూ జల్పాయిగురి, కిషన్‌గంజ్, మాల్డా టౌన్, రామ్‌పుర్హాత్, హావ్‌డా, ఖరగ్‌పూర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మాపుర, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ, విజయవాడ, పెరంబూర్, కాట్పాడి, వైట్ ఫీల్డ్ మీదుగా బెంగళూరు కంటోన్మెంట్‌ను చేరుతుంది.

సింహాచలం ఈవోకు రాజధానికి పిలుపు

సింహాచలం: సింహాచలం దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్‌కు రాజధాని రావాలని ప్రభుత్వం నుంచి పిలుపురావడంతో ఆయన బుధవారం అమరావతి బయలుదేరి వెళ్లారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో క్షుద్రపూజలు జరిగాయన్న వార్తల నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ఈవోకు పిలుపు వచ్చిందని సిబ్బంది తెలిపారు. ఈయన్ను దుర్గగుడికి ఇంచార్జి ఈవోగా నియమిస్తారని కొందరు, పూర్తిగా అక్కడకు బదిలీ చేస్తారని మరికొందరు సిబ్బంది చెబుతున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వు వెలువడలేదని ఆలయ వర్గాలు ధ్రువీకరించాయి.

ఘనంగా సౌత్‌జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం

తగరపువలస, న్యూస్‌టుడే: ఏయూ, రఘు కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలు భీమిలి మండలం దాకమర్రిలోని రఘు కళాశాల క్రీడామైదానంలో బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటే క్రీడాకారులకు అకడమిక్ పరీక్షల్లో వెయిటేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అగనంపూడి వద్ద 150 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత క్రీడా కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ వర్సిటీ రెండు ప్రతిష్ఠాత్మక క్రీడాంశాల నిర్వహణ బాధ్యతను తమ వర్సిటీకి అప్పగించిందన్నారు. ఆంధ్రా రంజీ క్రికెట్ జట్టుకు ఎంపికైన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్, రఘు కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువున్న విద్యార్థి వై.పృథ్వీరాజ్‌కు రూ.20వేల నగదు ప్రోత్సాహాన్ని, జ్ఞాపికను మంత్రి అందించారు. జేఎన్‌టీయూకే ఉపకులపతి ఆచార్య వీవీఎస్ కుమార్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, రఘు ఛైర్మన్ కలిదిండి రఘు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్, ఏయూ పీడీ, పోటీల నిర్వహణ కార్యదర్శి ఆచార్య ఎన్.విజయ్‌మోహన్ పాల్గొన్నారు.

★ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 98 జట్లు పాల్గొన్న ఈ పోటీలు ఈ నెల 12వ తేదీ వరకూ జరుగుతాయని నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు. తొలిమ్యాచ్‌లో పాండిచ్చేరి వర్సిటీ, కేరళ రాష్ట్రంలోని కన్నూర్ వర్సిటీ జట్లు తలపడ్డాయి.



పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

సావిత్రిబాయి పూలే విశిష్ట సేవా పురస్కారాల ప్రదానం

సీతంపేట, న్యూస్‌టుడే : విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని, ఒకనాడు ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యను అందించేవారని, ఇప్పుడు ఉపాధ్యాయుల్లో వృత్తి పట్ల అంకిత భావం లోపిస్తోందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని డాక్టర్ జి.సీతామహాలక్ష్మి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పలువురు సంఘ సేవకులను సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఇప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలామంది వృత్తిపై కంటే ఇతర వ్యాపకాలపై దృష్టి సారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు రావలస్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సేవకులు ఎం. భాస్కర్ నాయుడు (నెల్లూరు)కు సావిత్రిబాయి పూలే విశిష్ట సేవాసంస్థ పురస్కారం అందించారు. సావిత్రిబాయి పూలే విశిష్ట సేవా మహిళా పురస్కారాన్ని మానస స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు కన్నెగంటె అనసూయ(హైదరాబాద్), మహిళా ఉపాధ్యాయ పురస్కారాన్ని ఉపాధ్యాయురాలు విజయభాను కోటె(పాయకరావుపేట), విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మీ సుహాసిని(గూడూరు)లకు అందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ నిర్మాణ్ కంపెనీ అధ్యక్షులు డాక్టర్ ఎస్.విజయకుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.






సావిత్రిబాయి పూలే విశిష్ట సేవా పురస్కారాలతో కన్నెగంటె అనసూయ, విజయభాను కోటె, డాక్టర్ లక్ష్మీసుహాసిని, ఎం.భాస్కరనాయుడులను సత్కరిస్తున్న అతిథులు

క్రమబద్ధీకరణకు మరో మూడు నెలల గడువు

ఈనాడు, విశాఖపట్నం: అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ, అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువు మీద గడువు పొడిగిస్తున్నా.. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపించడం లేదు. గతేడాది డిసెంబరు నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పొడిగించింది. అయినా స్పందన అంతంతమాత్రంగానే ఉంది. మరికొంత గడువు కావాలన్న విజ్ఞప్తులు అందడంతో ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లకు మార్చి నెలాఖరు వరకు సమయం దక్కింది. వుడా పరిధిలోని అనకాపల్లి, గాజువాక, పెందుర్తి, విశాఖ సిటీ, మధురవాడ, ఆనందపురం, భీమిలి, విజయనగరం, శ్రీకాకుళం, వీకేపీసీపీఐఆర్ జోన్ల పరిధిలో లేఅవుట్ల క్రమబద్ధీకరణకు 4,632 దరఖాస్తులొచ్చాయి. వీటిలో 381 దరఖాస్తులు తిరస్కరణకు గురవగా.. క్రమబద్ధీకరించినవి 455. మరో 87 అనుమతులకు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన వాటిలో 3,709 దరఖాస్తుల్లో చిన్నచిన్న అభ్యంతరాలు తెలిపిన వుడా వాటికి సంబంధించిన ఆధారాలు, ఇతరత్రా అంశాలతో మళ్లీ దరఖాస్తు చేయాలని సంబంధితులకు తాకీదులిచ్చింది. తాజాగా గడువు పెరిగినందున ఈసారైనా మొత్తం దరఖాస్తులను పరిష్కరించాలని వుడా భావిస్తోంది.

ఉత్తమ ఉపాధ్యాయినులకు పురస్కారాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయినులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ మందిరంలో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు పురస్కారాలను సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎస్ఎస్ఏ రాష్ట్ర ఈడీ శ్రీనివాస్, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు పొందిన వారిలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయినులు.. : కస్తూరిబా బాలికా విద్యాలయాలు: ఎల్.లలితభాను ఉమ(సబ్బవరం, విశాఖ), పి.సరోజని (రాంబిల్లి, విశాఖ). **కస్తూరిబా బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారులు..:** గంగ (పద్మనాభం, విశాఖపట్నం). **సెకండ్ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జిటి) విభాగం:** ఎం.అనసూయ (ఎస్ఆర్‌పురం, విశాఖపట్నం). **ఐఈఆర్‌టీ విభాగం..:** బి.ఉమాదేవి(గాజువాక, విశాఖనగరం).



పురస్కారాలు పొందిన మహిళా ఉపాధ్యాయులు

చిట్టీల పేరుతో రూ. 4 కోట్లకు కుచ్చుటోపీ

మాధవధార, న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో మోసానికి పాల్పడి సుమారు రూ.4 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టి ఓ వ్యక్తి పరారైన ఘటన ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుచ్చిరాజుపాలెంలో నివాసం ఉంటున్న కొట్యాడ దేముడు (42), గత ఆరేళ్లుగా చిట్టీలు నిర్వహిస్తున్నాడు. చుట్టుపక్కల పరిచయమున్న వారినందరినీ కూడగట్టి చిట్టీలు వేయడమే కాకుండా వడ్డీ వ్యాపారం కూడా నిర్వహించేవాడు. కొంతకాలం నమ్మకంగా ఎవరి డబ్బులు వారికి ఇచ్చేశాడు. ఇటీవల చాలా మంది నుంచి సుమారు రూ.4 కోట్ల వరకు పోగు చేశాడు. సంక్రాంతికి డబ్బులు అవసరమై చాలామంది అడుగుతారన్న ఉద్దేశంతో గత నెల 24న పని ఉందని చెప్పి భార్య, పిల్లల్ని తీసుకుని పరారయ్యాడు. ఈ నెల 5న పలువురు బాధితులకు చిట్టీ డబ్బులు ఇవ్వవలసి ఉండటంతో గత రెండు రోజుల నుంచి దేముడు ఇంటికి బాధితులు తిరుగుతున్నారు. తాళం వేసి ఉండటంతో ఇంటి యజమానిని వాకబు చేయగా గత నెల 24నే వెళ్లి తిరిగి రాలేదని ఆయన చెప్పారు. స్థానిక ఓ ప్రయివేటు పాఠశాలలో పనిచేస్తున్న అతని భార్య, పిల్లల గురించి వాకబు చేయగా భార్య పాఠశాల మానేసిందని, పిల్లలు టీసీ తీసుకొని వెళ్లిపోయినట్లుగా తెలుసుకుని అవాక్కయ్యారు. దీంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు బుధవారం ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి పూర్తి వివరాలు తీసుకున్న సి.ఐ ఎన్.వి.ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 20 మంది బాధితులు వచ్చారని, దేముడు పక్కా ప్రణాళికతో కుటుంబ సభ్యులతో పరారయ్యాడని సి.ఐ తెలిపారు. కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలియజేశారు.

జీవీఎంసీకి సీఎంఆర్ సంస్థల విరాళం

గ్లోసైన్ బోర్డులు, కంపోస్టు యంత్రాల అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : సమాజ సేవ చాలా గొప్పదని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అన్నారు. సీఎంఆర్, ఎంవీఆర్ మాల్స్ ఆధ్వర్యంలో జీవీఎంసీ మరుగుదొడ్ల వద్ద ఏర్పాటు చేసే 320 గ్లోసైన్ బోర్డులతోపాటు, రెండు కంపోస్టు యంత్రాలను సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ జీవీఎంసీకి అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ సమాజ సేవ చేయడం చాలా అదృష్టంగా భావించాలన్నారు. స్వచ్ఛభారత్ ప్రజా ఉద్యమంలా ముందుకు సాగాలని కోరారు. ప్రతీ పౌరుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మావూరి వెంకటరమణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో విశాఖ భారతదేశంలో మొదటిస్థానంలో నిలవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్లు ఆచార్య బాలమోహన్‌దాస్, పీఎల్‌కె మూర్తి, జి.జె.వలసరాజు, జీవీఎంసీ అధికారులు హేమంత్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కంపోస్టు యంత్రాలను పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, సీఎంఆర్, ఎంవీఆర్ మాల్స్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ తదితరులు

పెందుర్తి

అసంఘటిత కార్మికులకు.. చంద్రన్న బీమా వరం

వేపగుంట, న్యూస్‌టుడే : అసంఘటిత రంగ కార్మికులకు చంద్రన్న బీమా పథకం వరమని జీవీఎంసీ జోన్- 6 యూసీడీ ఏపీడీ ప్రసాదరావు అన్నారు. గత ఏడాది సభ్యత్వం పొందిన వారికి గుర్తింపు కార్డులు వచ్చాయని, ఈ ఏడాది రెన్యువల్ నగదు రూ. 15 చెల్లించి కార్డులు పొందాలన్నారు. గత ఏడాది ఎవరైనా బీమా ప్రీమియం చెల్లించకుంటే రెండు సంవత్సరాలకు సంబంధించి మొత్తం రూ. 30 చెల్లించాలన్నారు. వార్డుల వారీగా కేటాయించిన కేంద్రాల్లో ఈ కార్డులను అందజేస్తారని పేర్కొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ చేపట్టారు. ఉప ఎంపీపీ చింతకాయల సుజాత, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి శుభాష్, వీఆర్వో గంగునాయుడు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం పెదగొల్లల పాలెం గ్రామ పంచాయతీ జగన్నాథపురానికి చెందిన కోడూరు పైడమ్మ అనారోగ్యం కారణంగా ఈనెల 2న మృతి చెందింది. చంద్రన్న బీమా పథకంలో భాగంగా తక్షణ సహాయం నిమిత్తం రూ. 5వేలను ఎంపీటీసీ సభ్యురాలు పెట్లు బంగారమ్మ, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు మోపాడ గంగరాజు చేతుల మీదుగా మృతురాలి భర్త కోడూరు సన్యాసికి బుధవారం అందజేశారు. మిగిలిన రూ. 25వేలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని బీమామిత్ర కళ తెలిపారు.

వేపగుంట : ముత్యమాంబ కాలనీకి చెందిన తూరిబిల్లి అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. చంద్రన్న బీమా పరిహారం కింద మృతుని భార్య దేవుడమ్మకు రూ. 5వేలను బుధవారం అందజేశారు. తెదేపా వార్డు మహిళా కార్యదర్శి దమరసింగు శ్రీదేవి, బీమా మిత్ర అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా సబ్బవరం దుర్గాంబ ఆలయ మండపం నిర్మాణం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో గ్రామస్థులు, ప్రభుత్వ భాగస్వామ్యం రూ. కోటి వ్యయంతో చేపట్టిన శ్రీదుర్గాంబ ఆలయ మండపం నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే నిర్మాణం శ్లాబ్ స్థాయికి చేరుకుంది. ప్రభుత్వ సహాయం కింద మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఇప్పటికే రూ. 5లక్షలు విడుదల కాగా మిగిలిన రూ.5లక్షలు పనులు పూర్తయిన వెంటనే విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నాటికి మండపం అందుబాటులోకి వస్తుందని ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.



మండపం శ్లాబ్ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

పరవాడ మండలం తానాం మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఇక్కడ 5వ తరగతి నుంచి పదోతరగతి వరకు 453 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరు వ్యవసాయ, కూలీల కుటుంబాలకు చెందిన వారు. వేర్వేరు జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చారు. చిన్న నాటి నుంచి క్రీడలపై ఉన్న మక్కువతో నిత్యం సాధన చేస్తూ నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. ప్రతి రోజు క్రీడా సాధనకు ఉదయం, సాయంత్రం కలుపుకుని 4గంటల సమయం కేటాయిస్తున్నారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో తానాం బీసీ గురుకులం బాలికల ప్రతిభ

క్రీడల్లో కదం తొక్కి..
ఛాంపియన్లుగా నిలిచి..

పరవాడ, న్యూస్‌టుడే

పాఠశాలలో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. ప్రిన్సిపల్ మన్మథరావు, అధ్యాపక సిబ్బంది ఇస్తున్న ప్రోత్సాహంతో పీఈటీ రాజేశ్వరి పర్యవేక్షణలో కఠోర సాధన చేస్తున్నారు. గతనెల 27 నుంచి మూడు రోజుల పాటు సింహాచలం గురుకుల పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి గురుకుల పాఠశాలల క్రీడా పోటీల్లో సత్తాచాటి ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌తో పాటు స్పోర్ట్స్, వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుని శభాష్ అనిపించుకున్నారు

గేమ్స్‌లో సాధించిన పతకాలు

- ✦ కబడ్డీ పోటీల్లో ప్రథమ
- ✦ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రథమ
- ✦ ఖోఖో పోటీల్లో ప్రథమ



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

సరైన సౌకర్యాలు లేకపోయినా..

గురుకుల పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానం ఉంది. అయితే రన్నింగ్ ట్రాక్ లేకపోవడంతో సాధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా టైమింగ్, మార్జిన్, డిస్టెన్స్‌పై అవగాహన ఉండడం లేదని విద్యార్థినులు చెబుతున్నారు. ట్రాక్ నిర్మిస్తే మార్జిన్‌లో పరిగెత్తడంపై అవగాహన మరింత పెరిగి గోల్‌ను సులభతరం చేసుకుంటామని చెబుతున్నారు. మైదానంలో కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు పోల్స్ లేవని... గీతలు గీసుకుని ఆడుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. క్రీడా దుస్తులు కూడా అందరికీ లేవు. మైదానంలో హైమాస్టు దీపాలు లేకపోవడంతో చీకటి కారణంగా ఉదయం, సాయంత్రం సాధనకు అవస్థలు తప్పడం లేదు.

స్పోర్ట్స్‌లో సాధించిన విజయాలు

- ★ 100మీ పరుగులో ఎస్.యశోద బంగారు, ఎల్.నాగమణి రజతం
- ★ 200మీ పరుగులో ఎస్.యశోద బంగారం, ఎస్.లావణ్య రజతం
- ★ 400మీ పరుగులో కె.రోహిణి రజతం, లావణ్య కాంస్యం
- ★ 800మీ పరుగులో కె.అనిత కాంస్యం
- ★ 1500మీ పరుగులో పి.మాధవి కాంస్యం
- ★ 4x100 రిలే పరుగులో నాగమణి, యశోద, కె.రోహిణి, ఎస్.లావణ్య బంగారు పతకాలు
- ★ లాంగ్‌జంప్‌లో ఎల్.నాగమణి బంగారు పతకం
- ★ ట్రిపుల్‌జంప్‌లో నాగమణి బంగారు పతకం
- ★ షాట్‌పుట్‌లో ఎస్.లక్ష్మి బంగారం
- ★ డిస్కస్‌త్రోలో ఎస్.లక్ష్మి బంగారం
- ★ జావెలిన్‌త్రోలో ఎస్.లక్ష్మి బంగారం, కె.కాంతప్రియ కాంస్య పతకం సాధించారు.
- ★ పాఠశాలకు చెందిన లక్ష్మి, నాగమణి గేమ్స్, స్పోర్ట్స్‌లో రెండింటిలో రాణించి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు.

రెండు వారాల ముందుగా ప్రత్యేక శిక్షణ

విద్యార్థినులు ప్రతి రోజు ఉదయం 5 నుంచి 6.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 6గంటల వరకు సాధన చేస్తారు. పోటీలకు వెళ్లే సమయంలో 15 రోజుల ముందు నుంచి మరో గంట అదనంగా సాధన పెంచుతారు. కండరాలు పట్టకుండా ఉండడానికి జంపింగ్, స్కిప్పింగ్, లేడర్ సాధన చేస్తారు. సాధారణ ఆహారంతోపాటు ప్రతిరోజు ఒక కోడిగుడ్డు, పాలతో కలిపి బూస్ట్‌ను తీసుకుంటారు.



మంత్రి గంటా నుంచి ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న దృశ్యం

జాతీయస్థాయి పోటీల్లోనూ రాణిస్తా..



చిన్ననాటి నుంచి ఖోఖో, జావెలిన్‌త్రో క్రీడ అంటే ఇష్టం. శిక్షణ ఇచ్చేవారు లేక అప్పుడు నేర్చుకోలేక పోయా. గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన తర్వాత సాధన ప్రారంభించా. నైపుణ్యాలు పెంచుకుని పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నా. స్వగ్రామం అరకు దరి కుజబంగి. తల్లిదండ్రులు నారాయణ మూర్తి, గంశ్యామీ వ్యవసాయం చేస్తారు. ✦ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఖోఖోలో ప్రథమ, జావెలిన్‌త్రోలో తృతీయస్థానం సాధించా. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడల్లో రాణించడమే నా లక్ష్యం. **– కె.కాంతప్రియ, 9వ తరగతి**

మరింత ప్రతిభ చూపుతాం..

మా స్వగ్రామం తుని దగ్గర తాటిపాక. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 200మీ పరుగు, 4x100 రిలే పరుగులో రజతం, బంగారు పతకాలు సాధించా. పాఠశాలలో మైదానం ఉన్నప్పటికీ రన్నింగ్ ట్రాక్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. దీన్ని ఏర్పాటు చేస్తే మరింత రాణిస్తాం. తొలుత నాకు క్రీడలపై ఆసక్తి ఉండేది కాదు. ఆటల్లో రాణిస్తే చదువు బాగా వస్తుందని, మంచి భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. దీంతో 6వ తరగతి నుంచి క్రీడలకు కొంత సమయం కేటాయిస్తున్నా. భవిష్యత్తులో క్రీడల్లో మరింత రాణించి పోలీసు అధికారిణి అవుతా. **– ఎస్.లావణ్య, 8వ తరగతి**



సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పరవాడ: పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు విజయ్‌బాబు, హెచ్‌ఎం జగన్నాథ్‌దాస్ తదితరులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పెందుర్తిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోను కృష్ణ అధ్యక్షతన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

బొగ్గు రవాణాపై భగ్గుమన్న బండారు

సబ్బవరం, న్యూస్‌టుడే: అసకపల్లి కూడలి నుంచి లంకెలపాలెం వరకు ప్రతి రోజు ప్రజలకు ఇబ్బంది కలిగించేలా పరుగులు పెడుతున్న బొగ్గు లారీలపై స్థానికులు విసిగి పోయారు. పలుమార్లు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి తమ బాధలు ఏకరవు పెట్టారు. భారీ వాహనాల వల్ల రోడ్డు ధ్వంసమైంది. లారీలపై పట్టాలు కప్పకుండా బొగ్గును రవాణా చేయడంతో గాలికి బొగ్గు పొడి రేగి గ్రామాలు మసిబారిపోయాయి. ప్రజలు ఆస్తమా, ఉదరకోశ వ్యాధులతో సతమతమవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఎట్టకేలకు స్పందించిన ఎమ్మెల్యే బండారు బుధవారం ఉదయం ఆ రోడ్డు మీదుగా ప్రయాణించారు. పైడివాడ అగ్రహారం వద్ద లారీలను స్వయంగా ఆపి లారీ ఆపరేటర్లను ప్రశ్నించారు. పట్టాలు కప్పకుండా బొగ్గును రవాణా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి పట్టాలు కప్పకుండా బొగ్గు, క్వారీ మట్టి రవాణా చేస్తే గ్రామస్థులే అడ్డుకుంటారని హెచ్చరించారు.



లారీ ఆపరేటర్లను నిలదీస్తున్న ఎమ్మెల్యే బండారు

పెందుర్తి

సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **ఎంసీఏ**
స్క్రీన్ 2: **హలో, ఒక్క క్షణం**

గోపాలపట్నంలో సినిమాలు
నరసింహ: **ఒక్క క్షణం**, శ్రీనరసింహ: **2 కంట్రీస్**, సుకన్య: **10 (టెన్)**, సౌజన్య: **హలో**, శంకర: **ఎంసీఏ**, సత్యం: **ఒక్క క్షణం**, మౌర్య: **ప్రాజెక్ట్-2**

గాజువాకలో సినిమాలు
కన్య: **ఎంసీఏ**, శ్రీకన్య: **2 కంట్రీస్**, శ్రీకన్య హెవెన్ : **ప్రాజెక్ట్-2**, లక్ష్మీకాంత్: **ఒక్క క్షణం** లక్ష్మి: **ఒక్క క్షణం** విశేష్: **ఒక్క క్షణం**, మినీ మోహినీ: **మామ ఓ చందమామ**, మోహినీ (35ఎంఎం): **హలో**, మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**

జ్ఞానజ్యోతుల్లో... శ్రీనివాసుడి దర్శనం


లక్ష్మీపురం పోర్టుకాలనీలోని కల్యాణ వెంకన్నకు దీపాలతో ఆరాధన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని తిరుప్పావై 'కుత్తువిళక్కేరియ' పాశుర విశేషాన్ని అనుసరించి శ్రీమన్నారాయణుడిని జ్యోతుల వెలుగుల్లో దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందానికి లోనయ్యారు. బుధవారం వేంకటాద్రిపై శ్రీనివాసుడి సన్నిధిలో వైభవంగా పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకుడు మహర్తి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు స్వామి చెంతన దీపాలు వెలిగించి దర్శనం కల్పించారు.

★ లక్ష్మీపురం పోర్టుకాలనీలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుత్తువిళక్కేరియ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు పీసపాటి కృష్ణమాచార్యులు భక్తులకు పాశుర విశేషాన్ని వివరించారు. మహిళలు స్వామికి దీపాలను సమర్పించి ఆరాధించారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

ప్రహ్లాదపురం (వేపగుంట): ప్రహ్లాదపురం దరి గౌతంవీధిలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పిళ్లా రవికుమార్, కమల దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామికి నిర్వహించిన పంచామృతాభిషేకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.


వేంకటాద్రిపై దీపాల వెలుగుల్లో స్వామి దర్శనం కల్పిస్తున్న అర్చకులు

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన వ్యాన్

పరవాడ, న్యూస్‌టుడే: గాజువాక-ఎలమంచిలి ప్రధాన రహదారిలో పరవాడ సినిమాహాలు కూడలిలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పరవాడ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పరవాడ సినిమాహాల్ కూడలికి చెందిన బండారు హరీష్, బండారు అజయ్, కె.రాము నగరంలోని ఓ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై కూర్మన్నపాలెం నుంచి పరవాడ వస్తుండగా సినిమాహాల్ కూడలి తుక్కు దుకాణం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొట్టి వెళ్లిపోయింది. స్థానికులు వెంబడించి పరవాడ తహసీల్దారు కార్యాలయ సమీపంలో పట్టుకుని వ్యాన్‌ను, డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు. ప్రమాదంలో హరీష్, రాముకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హరీష్‌ను నగరంలోని ప్రయివేట్ ఆసుపత్రికి, రామును స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసులు స్వాధీనం చేస్తున్న ప్రమాదానికి కారణమైన వ్యాన్

బీఆర్టీఎస్‌పై వేగనిరోధకాలు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే : ఎట్టకేలకు బీఆర్టీఎస్ మార్గంలో వేగనిరోధకాలను ఏర్పాటు చేశారు. వేగ నిరోధకాలు లేకపోవడంతో వాహనదారులు వేగంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని గత నెల 21 'అప్రమత్తత లేకుంటే ఆపదే ' అనే కథనం 'ఈనాడుమినీ'లో ప్రచురితమైంది. దీనికి ట్రాఫిక్ విభాగం సీఐ కాంతారావు స్పందించి నాయుడుతోట, సుజాతనగర్ ప్రాంతాల్లో వేగ నిరోధకాలు వేయించారు. వాస్తవానికి పెందుర్తి నుంచి గోపాలపట్నం వరకు, వేపగుంట నుంచి సింహాచలం వరకు ఉన్న కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలి. కేవలం రెండు ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు తగ్గవని ప్రయాణికులు అంటున్నారు. దీనిపై ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ తాము దాతల చేయూతతో రెండు ప్రాంతాల్లో వేగనిరోధకాలు ఏర్పాటు చేయించామని, వాస్తవానికి జీవీఎంసీ వీటిని వేయాల్సి ఉందన్నారు. విషయాన్ని మరోమారు జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళామని పేర్కొన్నారు.


నాయుడుతోటలో ఏర్పాటు చేసిన వేగ నిరోధకాలు

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం


అంగన్‌వాడీ భవనం శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలు బుధవారం సబ్బవరం మండలంలోని నల్లరేగులపాలెం, బాట జంగాలపాలెం, అమృతపురం, తవ్వవానిపాలెం గ్రామాల్లో నిర్వహించారు. బండారు నల్లరేగులపాలెం, తవ్వవానిపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. నల్లరేగులపాలెం, నారపాడు, బల్జిపాలెం గ్రామాల ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేస్తే ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆరిపాక జెడ్పీ హైస్కూలు విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వెలుగు పథకంలో మంజూరైన ఉపకార వేతనాలు, డ్వాక్రా రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

★ తవ్వవానిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బండారు అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు శంకరరావు, కె.రామకృష్ణరాజు, నేతలు బుచ్చిరాజు, డి.సూర్యప్రకాశరావు, గండిదేముడు, గండి ముత్యాలునాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, ప్రత్యేక అధికారి కేవీఎస్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 21 మందికి నూతన రేషన్ కార్డులు, 48 మందికి పింఛన్లు, చందన్న బీమా పథకంలో భాగంగా 162 మంది విద్యార్థులకు రూ.1,94,400 ఉపకారవేతనాలు, 83 డ్వాక్రా సంఘాలకు రూ.9.84 లక్షల వడ్డీరాయితీ, ఉన్నతి పథకం కింద రూ.20వేలు, చంద్రన్న కానుకలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్, భారత ఆహార సలహా మండలిసభ్యుడు పైలా సన్యాసిరాజు, తదితరులు పాల్గొన్నారు..

★ కన్నూరు పంచాయతీలో జరిగిన గ్రామ సభలో తహసీల్దారు మల్లేశ్వరరావు, ఈవోఆర్డీ హేమసుందర్రావు పాల్గొన్నారు. 14 మందికి పింఛన్లు, 96 మంది విద్యార్థులకు రూ.1,15,200 ఉపకార వేతనాలు, 36 డ్వాక్రా సంఘాలకు రూ.4.40లక్షల వడ్డీరాయితీ, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. వెలుగు అధికారి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: మండలంలోని రాజయ్యపేట, వాలిమెరక పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమాలు జరిగాయి. ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, తెదేపా నియోజకవర్గ ఇంఛార్జి బండారు అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే 1100కి ఫోన్ చేయాలని కోరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు జరిపారు.


గర్భిణీలకు సీమంతాలు చేస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి

★ రాజయ్యపేటలో 7 పింఛన్లు, 7 రేషను కార్డులు, 68మందికి ఉపకార వేతనాలు, వాలిమెరకలో 22 మందికి పింఛన్లు, 2 రేషను కార్డులు, 118మందికి ఉపకార వేతనాలు అందజేశారు. డ్వాక్రా బృందాలకు వడ్డీ రాయితీ రూ.6.28లక్షలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారిణి పి.ప్రసన్నవాణి, తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సర్పంచులు దూరెడ్ల సూరయ్య, ఇప్పిలి దేవి, ఎంపీటీసీలు బంధం రాంబాబు, గ్లోరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెందుర్తి జూనియర్ కళాశాల వార్షికోత్సవం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పెందుర్తి జూనియర్ కళాశాల 44వ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి గతంలో పనిచేసిన ప్రజా ప్రతినిధులు పాటుపడ్డారన్నారు. తాను కూడా హుద్‌హుద్ తుపాను అనంతరం కళాశాల అదనపు భవనాల నిర్మాణానికి కృషి చేసినట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వినోద్‌బాబు, తెదేపా నాయకులు పీలా శ్రీనివాసరావు, శరగడం చినఅప్పలనాయుడు, రెడ్డి నారాయణరావు, అవగడ్డ అప్పలనాయుడు, కరక దేముడు, కోరిబిల్లి సుందరరావు, బొబ్బర నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వకం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం నారపాడు పంచాయతీలోని సర్వేనెం. 163/1లోని డీపట్టా భూమిలో అక్రమంగా గ్రావెల్ క్వారీని తవ్వుతున్న విషయాన్ని తెలుసుకున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారి వి.కోటేశ్వరరావు బృందం బుధవారం దాడులు చేసి పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తవ్విన కంకర (గ్రావెల్)ను అనకాపల్లి మండం కొండుపాలెం-మామిడిపాలెం రహదారి నిర్మాణానికి గుత్తేదారు వెంకటపతిరాజుకు చేరవేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని విజిలెన్స్ అధికారి జి.బైరాగినాయుడు తెలిపారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

పెందుర్తి రైతుబజారులో బుధవారం నాటి కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. అల్లం రూ. 36, మామిడి అల్లం రూ. 40, ఆనపకాయ కిలో రూ. 12, ఆగాకర (హైబ్రిడ్) 42, దేశవాళీ 64, బీన్స్ 36, బీన్స్ పిక్కలు 60, గ్రీన్‌పీస్ 46, అరటికాయలు (చిన్నవి) 6, (పెద్దవి) 7, బీట్‌రూట్ 20, బెండ 34, బరబాటీ 28, బీరకాయ 48, వంకాయలు 26 (తెలుపు), 22 (నలుపు), 30 (వెల్లంకి), క్యారెట్ 36, గాజర్ 32, క్యాబేజీ 15, ఎరుపు 24, క్యాలీఫ్లవర్ 12, బ్రకోలి 56, చామ 28, క్యాప్సికం 30, దేవుడు చిక్కుడు 32 (పొడుగు) 26 (పొట్టి), బద్ద చిక్కుడు 28, గోరు చిక్కుడు 26, దొండకాయలు 34, దోసకాయలు 14, మిర్చి (తెల్లవి) 26, (నల్లవి) 28, బజ్జీ మిర్చి 34, కాకర 28, కీరదోస 16, ఉల్లిపాయలు 40, ఉల్లి కాడలు కిలో 40, టమోటా 10, బంగాళదుంపలు 8, పొటాల్స్ 54, కర్రపెండలం 18, ములక్కాడలు 75, చిలగడ దుంపలు 20, వెల్లుల్లి 32 (చిన్నవి), 42 (పెద్దవి), కంద 34, పొట్లకాయలు 12, నిమ్మకాయలు 35, కరివేపాకు 40, ముల్లంగి 16, బొప్పాయి 20, ఉసిరి (హైబ్రిడ్) 40, కోడిగుడ్డు 4, కూరపెండలం 30

స్వచ్ఛత.. పడకేసింది



స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో నగరం ముందుండాలని అధికారులు ఒకవైపు ప్రచారం చేస్తుంటే వార్డు స్థాయిలో దానికి సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు. జీవీయంసీ 70వ వార్డు చినముషిడివాడ కూడలి వద్ద బీఆర్టీఎస్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన కుండీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. చెత్తకుండీలోని చెత్తను తరలించిన పారిశుద్ధ్య సిబ్బంది కుండీని సరి చేయకుండానే వదిలేశారు. కుండీ ఇలా ఉంటే చెత్త ఎక్కడ వేయాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

– న్యూస్‌టుడే, చినముషిడివాడ (పెందుర్తి)

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY ... CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Apartment Flats available for Sale at Sheelanagar Cost per Sft.: 2500/- Cont: 9494166863, 0891-2574666.

2 BHK NEW FLATS FOR SALE



Luxury Finishing, Excellent Elevation, GF Reserved only for Parking, Ready to Occupy. walking distance from Airport, 700 meters from NH. www.abhiramhomes.com Kakani Nagar, NAD Kotha Road, 9948350002/ 7799333442

JOBS

Job Supported Meidcal Coding & CPC Training @ Joshi Medicode, Visakhapatnam, Ph: 9032795333, www.joshimedicode.com

సూపర్‌వైజర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద లైట్ వెహికిల్స్ (కార్స్) మెయింటెనెన్స్ చూసుకొనుటకు అనుభవం గలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

కారు డ్రైవర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు మంచి నడవడిక + LMV లైసెన్స్ + బాడ్జి కలిగిన డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

AUTOMOTIVE

VEHICLES WANTED

Wanted Tata Indica, Tata Indigo, Swift D-Zire for Dry Lease ✆ 9494467595, 7702011223.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

Wanted Independent Business Associates to do Part / Full Time work in wellness Industry to make Extra Income. Age 25+ ✆ 7842176975.

R.K.లక్ష్మీబాలజి పేపర్ ప్రొడక్ట్స్. J.K.K. రాజు మా వద్ద పేపర్ ప్లేట్స్, టేబుల్ రోల్స్, బఫే ప్లేట్స్, డిస్పోజిబుల్ ఐటమ్స్, రా మెటీరియల్, మిషనరీ లభించును. 92467 48697, 08821-224631.

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సైకి ఇంజినీరింగ్, వైజాగ్ - 77940 62711.

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్‌బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీ స్టాల్స్ కొరకు సంప్రదించండి. ★ అమలాపురం మరియు విశాఖపట్నం. Contact: 90141 42345.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/ తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, స్టేషన్ రోడ్, ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు.

HYPNOTISM

పరీక్షల భయమా! ఆలోచనలా! ఏకాగ్రత లేదా! చదివినా గుర్తుండదా! నిద్రలేమి మానసిక సమస్యలా! టెన్షన్, గుండె దడలతో సమస్యా, కాళ్లు చేతులు వణుకులు, చెడు అలవాట్లా ✆ 9440186589.

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీసాయిదుర్గా జ్యోతిష్యాలయం విద్యా, ఉద్యోగ, వ్యాపార, పెళ్లి, ప్రేమ, శత్రుపీడ స్త్రీ-పురుష ఎటువంటి సమస్యలకైనా పరిష్కారముకు సం॥ కొత్తగాజువాక. 7702201190.

BOOK YOUR CLASSIFIED

గమనిక: ఆదివారం రోజున క్లాసిఫైడ్ ప్రకటన కావలసినవారు శుక్రవారం సాయంత్రం 7గం॥ల లోపు ఇచ్చి సహకరించవలసినదిగా కోరుచున్నాము.

UPTO 5 LINES - 510/-

3 ADS SPL. PACKAGE - 1300/-

5% GST అదనం

Please Call: 80085 97604, 80087 09365

PEOPLE CARE

OLD AGE HOME

Elder's Home Medical & 24 Hrs Nursecare, Beside Attenders, Home care Services & Physiotherapy @ Rly. New Colony, Gajuwaka. ✆ 8790449799.

SVS Old age Home, VZM. భోజన వసతి, 1st AID వైద్యం మంచం పట్టినవారిని కూడా వైద్యం చేయబడును. హోమ్ కేర్ సదుపాయం కలదు. 9440435006.

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat 2270 Sft. N/F & S/F at Plot No.36 Doctors Colony, Seethammadhara. Ready to Start. Contact: 9866611179 / 9640755318.

2 BHK 1025 Sft 3rd Floor Gitam College Main Road, Lift, Car Parking, Yendada. ✆ 8099920300.

100% Bank Loan Buy New Apartment with 0% Down Payment & Registration Charges Free as special offer. ✆ 9703400023/ 27.

HOUSE FOR SALE

House with VUDA LP No. Construction Cost per Sft. Rs. 1499/- Plots Avl 90, 167, 180, 200, 267 Sq.Yds. (1) Near Vizag City at "Y" Jn., Near IIM Dorathota Bheemili Road (2) Atchutapuram (3) Pendurthi. In Gated Community. 65% Bank Loan. Venugopal, Director, Diamond Home Projects. 7995881655.

Independent House 3 Floors 100 Sq.Yds North Facing at BVK College Backside Road, Dwarakanagar, Vizag. ✆ 7995106813.

Commercial Plot 450 Sq.yds. G+1, 2 Floors old House Sale. At Ramatalkies North 40' Road size 51x80 Venugopal ✆ 7995881655.

LAND FOR SALE

3 Acres Land for Sale at Bheemili, Ready to Construct 267 Yds VUDA Plot for Sale at Satya Kalyani, Layout. ✆ 99894 58845.

PLOT FOR SALE

Ready for Construction in VUDA Site NH-5 Facing at Bhogapuram beside Bank & Hotels Contact: 73862 97555.

VUDA LP No Plots At SONTYAM Highway & Gandigundam. Price Starts From 6.95 Lac. Loans Available. ✆ 8639273289

Own Plot Nr. AP Model School Kothavalasa 200 Syds W/F in gated community, well developed. ✆ 8367626789, 9948955788.

At Revidi Near Oakridge International School N/r New Airport Bhogapuram 500 Sq.Yds. Vacant Plot approved layout. 9618665992.

విజయనగరం కలెక్టర్ ఆఫీస్ దగ్గర 1250చ॥గ॥ Vuda ప్లాట్ E/N/W కార్నర్, అర్జెంట్ సేల్ ఓన్లీ డైరెక్ట్ పార్టీస్ @ Sq.yd. 5000/- ✆ 9052445644.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

తగరపువలసకు 1KMలో అతితక్కువ ధరలో ఉడా ప్లాట్స్ కలవు. చ॥గ॥ 8,500/- మాత్రమే. Contact: 7032776515.

కొత్తవలస టౌన్ పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకొనే ఫెసిలిటీతో బిల్డింగ్‌లకు ఆనుకొని రైల్వేస్టేషన్ దగ్గర్లో 30 ఫీట్ రోడ్స్‌తో స్థలం చ॥గ॥ 2900/-కే ✆ 9059334789.

విశాఖజిల్లాలో విలేజ్ ఆనుకొని 30 ఫీట్‌రోడ్స్, కన్వర్షన్‌తో, మార్కెట్, బస్‌స్టాప్, వెంటనే ఇల్లు కట్టుకొనే ఫెసిలిటీతో ఒక్కొక్క Bit 500 చ॥గ॥. చ॥గ॥ 1200/-కే. 9618885533.

వంటింటి ఆదాయంతో సొంత ఇంటి స్థలం. సులభ వాయిదాల పద్ధతిలో స్థలం పొందండి. 3 రకాల లాభాలు పొందండి. వెంటనే సంప్ర:- ✆ 7997481081.

కొత్తవలసలో గోల్డ్‌స్టార్ జంక్షన్ దగ్గర ప్లాట్స్ అమ్మకమునకకు సిద్ధముగా యున్నవి. (ప్లాట్స్ రోడ్డుకు ఆనుకొని యున్నవి). Cont.: 6281962575, 6281950265 (No Mediators).

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

JOBS

Wanted Telecallers (Female) & Male Executives for Airtel - Srinagar - Gajuwaka Freshers also apply. 9100056780 / 81.

Wanted Exp. Salesman for Men's Wear Showroom (Experience Compulsory) Modern Point, Dwarakanagar, Vizag. Cont: 7995880376.

Grow- better sKills and better Jobs looking for a Job? We Offer training and employment with reputed Companies. Ph: 7337550603. @ Anakapalli.

Part/Fulltime Jobs Online Promotion for all Students, Employees, Housewifes for a Free Demo & Training. Tech Media. ✆ 72074 14075.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Wanted Marketing Executives & field officers, 2 wheeler must, Good Salary Cont: M.J.S college, NAD Ph no: 7331175611

Wanted Receptionist (F) in Logos Educational Institute. Qlf.: Any Degree Address Opp: Swarna Bharathi Indoor Stadium, Resapuvanipalem, VSP. ✆ 9246638222.

Excellent Career Opportunities for Denties in Gadam Dental. Eligible candidates will get Good Remuneration, Accommodation preference for Couple. Dentists. ✆ 9490399902.

Wanted: Urgent Office Staff 2 No's (Female only) Languages: Hindi & Telugu, Sal: 8000/- to 10,000/-+ T.A. Ph: 9706618915.

Required 10th/ ITI/ Diploma. Salary: 6000 to 7000 Marine Corporation Of India, Rajavari Street, VSP. ✆ 9490671085.

Wanted Personal Assistant (M) for Male MBA Student for Motivation & Helpings at Seethammadhara. ✆ 8247429749, 9866914254.

Experienced & Trained Lady Teachers to Teach English, Social Studies & Telugu for Mid School Candidates who have studied in English Medium Schools only need apply Olivet School, Ph: 2569859.

Wanted Female Telecallers with 6 months exp. to recover Bank loans by doing Telecalling. Walk-in: Padmalaya Solutions, Lalithanagar. ✆ 2703889.

Wanted Sales Managers for MNC Insurance Company Male / Female any Degree. Salary 15K-25K ✆ 9652558993 / 9848158215.

Amruta's 6teen to 6t wanted experienced qualified Hair Stylist n Beautician & House keeping for a family salon. C: 9640662999.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

ప్రముఖ స్వీట్‌షాప్ హౌస్‌కీపింగ్‌లో సెక్యూరిటీగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 8000/- Ph: 8106532652.

రాంబిల్లిలో ఎలక్ట్రికల్ & మెకానికల్ వర్క్సు పనిచేయుటకు ITI మరియు డిప్లొమా (EEE & MEC) చదివి 0-1 Yr. అనుభవంగలవారు కావలెను. ✆ 90591 32562.

మీ ప్రస్తుత ఉద్యోగానికి/చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రముఖ కార్పోరేట్ కంపెనీతో పార్ట్/ఫుల్ టైం వర్క్‌చేస్తూ మంచి ఆదాయం సంపాదిస్తూ మీ కలల్ని సాకారం చేసుకొనే గొప్ప అవకాశం. ✆ 7702607920.

Airtel పోస్టుపెయిడ్ కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. అర్హత: ఇంటర్ & above. మచి జీతం+ ఇన్సెంటివ్. రైల్వే కాలనీ. ✆ 89788 32668, 70953 60313.

ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Hardware & Retail కోర్సుల్లో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశం. ✆ 96424 34570, 95733 44477.

అవకాశాలు కోసం ఎదురుచూస్తున్న వారికి ఒక కంపెనిలో పార్ట్/ఫుల్ టైం వర్క్ చేసుకునే అద్భుత అవకాశం Q: డిగ్రీ, ఏజ్: 24+ ✆ 9849170937

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

బ్యాడ్జి నెంబర్ కల్గిన డ్రైవర్స్ కావలెను. రోజుకు రూ॥ 1200/- + వసతి కలదు. లక్ష్మి టెక్నాలజిస్, వనస్థలిపురం, Hyd. ✆ 7997977267.

విశాఖ సిటీలో కార్పొరేట్ స్కూల్స్‌లో పనిచేయుటకు ఇంగ్లీష్ (25 వేలు P.M), కెమిస్ట్రీ (50 వేలు P.M) Faculty కావలెను. Cont: Xperthrd Consultants, 9533342719, 9912342719

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విశాఖపట్నంలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటీవ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విశాఖపట్నం ✆ 7995599940

కంప్లీట్ DTP, ఫొటోషాప్ డిజైనింగ్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చి వెంటనే మా ద్వారా ఖచ్చితమైన జాబ్ అసిస్టెన్స్ ఇవ్వబడును (M/F) శాలరీ: 10-15 వేలు. Q: 10th పాస్ / ఫెయిల్ ✆ 7286849692.

వైజాగ్ ప్రైవేట్ బ్యాంక్ క్లర్క్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎగ్జిక్యూటివ్స్, BDM, CRM కావలెను. ఫాస్ట్‌ట్రాక్ సర్వీసెస్. ఫోన్: 81210 08736.

ఉద్యోగం లేదని చింతించకండి. Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌ల్లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. ✆ 9618812967, 7702877622.

ప్రముఖ SFC సంస్థ నందు పనిచేయుటకు MBA, B.Tech., Dip., Degree / Inter చదివిన యువతీ, యువకులు కావలెను. జీ॥ 8K - 12K + వసతి. ✆ 8885494368, 7036139196.

బ్యాడ్జీ మరియు అనుభవం ఉన్న డ్రైవర్లు మా స్కూల్ బస్ నడుపుటకు కావలెను. జీ॥ 9000 + వసతి / బస్‌పాస్ సదుపాయం. ✆ 7386442990 / 9291671692 / 7396999968.

SBI Lifeలో సేల్స్ ఆఫీసర్స్ M/F కావలెను. 10th+ & Govt. & Pvt. Rtd. ఎంప్లాయిస్, H.వైఫ్స్, బిజినెస్ పర్సన్స్, Ex. సర్వీస్‌మెన్స్ పాన్‌కార్డుతో సం॥ P.M. 10-30K. 9247225447.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు జిల్లాలవారిగా సూపర్‌వైజర్స్, అటెండర్స్, మేనేజర్స్ 10th to MBA, ఐటిఐ (ఆల్‌బ్రాంచ్) (ఫుడ్ + వసతి) జీ॥ 8K to 20K. ✆ 7032226195 / 7036139196.

డ్రైవరు కావలెను. మా వద్ద ఉంటూ పనిచేయుటకు అనుభవం గల ఇన్నోవా డ్రైవరు కావలెను. Ph: 8919186364, 7386846110.

భారత ప్రముఖ సంస్థ Exide Life నందు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేయుటకు ఉద్యోగావకాశం. గమనిక: 25సం॥పై వయస్సు, డిగ్రీ అర్హత & 1సం॥ కనీస అనుభవం సంప్ర॥ ✆ 9849166788.

ISO సర్టిఫైడ్ కంపెనీ MVP బ్రాంచ్‌కి Asst. General Manager కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. రిటైర్డ్ పర్సన్స్ & గృహిణులు కూడా అర్హులు. Age: 35 yrs. ఆపైన 2 వీలర్ ఉన్నవారికి ఏదైనా డిగ్రీ కల్గివుండాలి. Peela Subramanyam ✆ 9948441497.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

14 రో॥ నేపాల్- ముక్తినాథ్ యాత్ర. ఖాట్మాండ్, ముక్తినాథ్, జనక్‌పూర్, లుంబిని, పోక్రా, మనోకామ్న, కాశీ తే. 27.03.18 Rs @ 15,999/- పసుపతినాథ్ ట్రావెల్స్. ✆ 96767 43487.

18 రో॥ అమర్‌నాథ్ & పంచకన్యకలు యాత్ర అమృత్‌సర్, వైష్ణవిదేవి జమ్ము, నైనాదేవి, చింతపూర్ణి, కాగ్డా వజ్రేశ్వరి, జ్వాలాముఖి, చాముండా, ధర్మశాల రైల్లో యాత్ర తేది: 27-07-18 అన్ని ఖర్చులతో మనిషి ఒక్కరికి 22,999/- Shree Rajesh Travels Vizag. 9347559136, 9963186928.

భద్రాచలం- గోదావరినదిపై బోటుయాత్ర * 2 రో॥ * 15/01 రాత్రి * పాపికొండలు * పేరంటాలపల్లి * పోచారం * పర్ణశాల * ద్వారకాతిరుమల * మద్ది ఆంజనేయస్వామి * భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 98496 56525/ 98669 55238.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మెకానికల్ విభాగ ఇంజినీర్లపై చర్యలు తీసుకోండి!

జీవీఎంసీకి మున్సిపల్ శాఖ ఉత్తర్వులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థలో మెకానికల్ విభాగంలో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఇంజినీర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2009-10లో సహాయ ఇంజినీరుగా పని చేసి, ప్రస్తుతం అదే విభాగంలో ఉప కార్యనిర్వాహక ఇంజినీరుగా విధులు నిర్వహిస్తోన్న ఇమంది వెంకటరావు, ఉప కార్య నిర్వాహక ఇంజినీరుగా పనిచేసిన బి. కోటేశ్వరరావు(విశ్రాంత), కార్యనిర్వాహక ఇంజినీరు వై. సైమన్‌రాజు(విశ్రాంత) 2009-10లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించి సింగిల్ కొటేషన్‌ను ప్రోత్సహించిన కారణంగా వారిపై క్రమశిక్షణ చర్యలకు ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. సింగిల్ కొటేషన్ వల్ల జీవీఎంసీకి రూ. 17,39,424లు నష్టం వాటిల్లినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఆరోపణలపై విజిలెన్స్ విచారణ పూర్తికావడంతో ఆరోపణలపై రాత పూర్వకంగా నివేదించడానికి అభియోగాలు ఎదుర్కొంటున్నవారికి 10 రోజుల గడువు ఇచ్చారు.

గురుకులాల్లో ఈ-గ్రంథాలయాలు

కొమ్మాది, న్యూస్‌టుడే : విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నాణ్యమైన విద్యతో పాటు మరిన్ని అంశాలపై అవగాహన పెంపొందించవచ్చని విశాఖ జిల్లా గ్రంథాలయాల కో-ఆర్డినేటర్ ఆర్. డి. వి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ఏపీ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఈ-గ్రంథాలయాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. మధురవాడ రిక్షాకాలనీలోని గురుకుల పాఠశాల, కళాశాల వేదికగా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల గురుకులాల్లో గ్రంథాలయ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన రెండురోజుల శిక్షణను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ఈ-గ్రంథాలయాల నిర్వహణ'పై ఇచ్చే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రూపావతి, శిక్షణ శిబిరం కో-ఆర్డినేటర్ ఎన్. వి. ఎస్. భ్రమరాంబ, వైస్‌ప్రిన్సిపల్ ఎస్. వి. రమణ జవహర్ నవోదయ రిసోర్స్‌పర్సన్ ఎం. కృష్ణా రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు పి. నిర్మలా రాజు, టి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ బాటలో...

(మొదటి పేజీ తరువాయి) మిషన్‌లో పొందుపరిచిన అన్ని అంశాలను పాటిస్తూ, స్వచ్ఛత వైపుగా అడుగులేస్తోంది. దేశవ్యాప్తంగా గురువారం నుంచే స్వచ్ఛ సర్వేక్షన్ మొదలవుతోంది. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ప్రతినిధులను నగరాలకు పంపించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయించనుంది. వారిచ్చే నివేదికలపైనే ర్యాంకు ఆధారపడి ఉంటుంది. ఈ బృంద సభ్యులు మన నగరానికి జనవరి 15 తరువాత వచ్చే అవకాశం ఉంది. ఇక్కడికొచ్చాక వారు ఏయే ప్రాంతాలను సందర్శిస్తారో రహస్యంగా ఉంచుతారు. వారు ఎంపిక చేసుకున్న రెండు, మూడు ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. ఎంపిక చేసుకున్న మురికివాడకు వెళ్లి అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులు తెలుసుకుంటారు. డంపింగ్‌యార్డు, వర్మీకంపోస్టు తయారీ, చెత్త తరలింపు కేంద్రాలను కూడా పరిశీలిస్తారు. చెత్త తరలించే వాహనాలకు జీపీఎస్ ఉందా లేదా, సక్రమంగా పని చేస్తోందా? రాత్రి విధులను కార్మికులు నిర్వహిస్తున్నారా? లేదా? డంపర్‌బిన్లను ఏయే సమయాల్లో ఖాళీ చేస్తున్నారో కూడా పరిశీలిస్తారు.

✦ నగరంలో 2017 ఏప్రిల్ వరకు 100 మెట్రిక్ టన్నుల చెత్తను తడి-పొడిగా వేరు చేసేవారు. ప్రస్తుతం 200 మెట్రిక్ టన్నుల వరకు వేరు చేస్తున్నారు. ఈ ఏడాది డిసెంబరుకల్లా 400 మెట్రిక్ టన్నులకు చేర్చాలన్నది జీవీఎంసీ లక్ష్యం.

✦ ప్రస్తుతం జీవీఎంసీ ఇళ్ల నుంచి చెత్త సేకరణను 40 శాతం వరకు చేస్తోంది. ఈ ఏడాది చివరికి దీన్ని 60 శాతానికి తీసుకెళ్లాలన్నది లక్ష్యం.

✦ కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో చెత్త నుంచి విద్యుదుత్పత్తికి 25 ఎకరాలను కేటాయించిన జీవీఎంసీ ప్లాంటు నిర్మాణపనులను వేగవంతం చేసింది.

✦ ప్లాస్టిక్ వ్యర్థాలతో 2016లో 11 రహదారులను నిర్మించిన జీవీఎంసీ 2017లో 16 రహదారులను నిర్మించింది.

✦ గతేడాది 90 సామాజిక మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసింది.

✦ స్వచ్ఛభారత్ మిషన్ సిఫార్సుల ప్రకారం జీవీఎంసీ 34 ఆధునిక వాహనాలను (కాంపాక్టర్ బిన్‌లు కలిగిన వాహనాలు), 700 బిన్నులు, మూడు స్వీపింగ్ యంత్రాలు, మూడు ఫాగింగ్ వాహనాలను సమకూర్చుకుంది.

✦ కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో రెండెకరాల్లో సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది.



తడి-పొడి చెత్త సేకరిస్తున్నదీ లేనిదీ తెలుసుకుంటున్న కమిషనర్ హరినారాయణన్

ప్రజల భాగస్వామ్యానికి 1400 మార్కులు

స్వచ్ఛ సర్వేక్షన్ - 2018 నిబంధనల ప్రకారం.. 4 వేల మార్కులకుగాను 1400 మార్కులు ప్రజల భాగస్వామ్యం, అభిప్రాయానికే కేటాయించారు. స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పరిశీలనకు 30 శాతం, సేవల పురోభివృద్ధికి 35 శాతం మార్కులు కేటాయించారు. ★ స్వచ్ఛ సర్వేక్షన్ బృందాలు కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటుంది. వెబ్‌సైట్ ద్వారా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి, మార్కులు కేటాయిస్తారు. 2017లో యాప్ వినియోగించేలా లక్ష మందిని సిద్ధం చేసిన అధికారులు ఈసారి 2 లక్షల మందిని భాగస్వామ్యం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాలకు ప్రత్యేక బృందాలను పంపి స్వచ్ఛత యాప్ ద్వారా విలువైన అభిప్రాయాలు తెలిపేలా చర్యలు తీసుకుంటున్నారు.

అన్నీ సిద్ధం చేస్తున్నాం

స్వచ్ఛ సర్వేక్షన్‌కు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడంతోపాటు, బృందాలు పర్యటించినపుడు వారడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చేలా నగరంలో 2 లక్షల కరపత్రాలను పంపిణీ చేస్తున్నాం. అందులో పేర్కొన్న ప్రశ్నలకు సమాధానం ఇచ్చేలా ప్రజల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ విషయంలో నివాస సంక్షేమ సంఘాల సహకారం తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి ఉత్తమ ర్యాంకు వచ్చేలా చూడాలని ప్రజలతోపాటు, పారిశుద్ధ్య సిబ్బందికి విజ్ఞప్తి చేస్తున్నాం. **- డాక్టర్ హేమంత్‌కుమార్, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి**

న్యాయం కోసం వస్తే...

(మొదటి పేజీ తరువాయి) ఉద్దేశంతో బాధితురాలు మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించింది. తమ ప్రేమకు సంబంధించిన అన్ని ఆధారాలనూ అందించింది. కేసు నమోదు చేసిన సి.ఐ. వెంకటరావు తొలుత ఆమెతో మర్యాదగానే వ్యవహరించారు. కేసు దర్యాప్తు కూడా బాగానే చేశారు. ఆమెకు న్యాయం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. కొద్దిరోజుల తరువాత ఆయన ప్రవర్తనలో మార్పు వచ్చింది. దీంతో బాధితులికి ఏమీ పాలుపోలేదు. ఈ విషయాన్ని మాటలతో చెబితే సరిపోదని, పక్కా ఆధారాలు ఉండాలన్న ఆలోచనతో ఆయన అసభ్య ప్రవర్తనను నిరూపించేలా కొన్ని సాక్ష్యాలను సంపాదించి నేరుగా పోలీస్ కమిషనర్ యోగానంద్‌ను ఆశ్రయించింది. వాటిని పరిశీలించిన సీపీ వెంటనే స్పందించారు. ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ చేయించి బాధితురాలి ఫిర్యాదు వాస్తవమేనని నిర్ధరించుకున్నారు. ఆ వెంటనే సీఐ వెంకటరావును సస్పెండ్ చేశారు.

బాధితురాలు సి.ఐ.పై కేసు నమోదు చేయాలని పట్టుబడుతోందా? లేదా? అన్నదానిపై స్పష్టత రాలేదు. సీఐ వ్యవహారశైలిని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లే ఉద్దేశంతోనే ఆమె ఫిర్యాదు చేశారని, కేసు పెట్టే ఉద్దేశం లేదని తెలుస్తోంది. సీఐ బెండి వెంకటరావు బుధవారం సాయంత్రం వరకు విధి నిర్వహణలోనే ఉన్నారు. సస్పెన్షన్ వేటును ఆయన ఊహించలేదు. పోలీసు ఉన్నతాధికారులు మూడో పట్టణ సీఐగా స్టీల్‌ప్లాంట్ సి.ఐ. ఎం. శేషుకు పోస్టింగు ఇచ్చి.. విజయనగరం నుంచి కమిషనరేట్‌కు వచ్చిన సీఐ ఎ.వి.లీలారావుకు తాత్కాలికంగా స్టీల్‌ప్లాంట్ పోలీస్‌స్టేషన్ సీఐగా అటాచ్‌మెంట్ ఇచ్చారు.

ఆకర్షణీయ నగర పనులకు నేడు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి) వచ్చి నగరంలోని కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవి పూర్తయ్యాక పోర్టు అతిథి గృహానికి వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు. చివరి నిమిషంలో ఈ కార్యక్రమాల్లో మార్పులుండొచ్చని అధికారులు చెబుతున్నారు.

శుక్రవారంనాటి పర్యటన వివరాలిలా..: 5వ తేదీ శుక్రవారం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగరం వెళ్తారు. అక్కడ మధ్యాహ్నం వరకూ జన్మభూమి-మావూరు గ్రామసభలో పాల్గొంటారు. అనంతరం విజయనగరం జిల్లా బొబ్బిలికి వెళ్లి జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం విశాఖ విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగుప్రయాణమవుతారు. సీఎం పర్యటన ఖరారైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ధర్మసాగరం గ్రామానికి వెళ్లి బహిరంగ సభవేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. సాయంత్రం నుంచి జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.

తోకలేని పిట్ట.. కొత్తదారుల్లో తుర్రుమంటోంది... ఒకప్పుడు ఉత్తరాల బట్వాడాకే పరిమితమై... కొన్నాళ్లుగా నిరాదరణలో ఉన్న తపాలాశాఖ ప్రస్తుతం సాంకేతికత దిశగా దూసుకెళ్తూ కొత్త సేవలను అందుబాటులోకి తెస్తోంది. సాంకేతిక యుగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ వినూత్న సేవలకు శ్రీకారం చుడుతోంది. నగరంతో పాటు, గ్రామీణ జిల్లాలోని తపాలా కార్యాలయాలలో సేవలన్నీ ఆన్‌లైన్‌తో అనుసంధానమయ్యాయి. డాబాగార్డెన్స్‌లోని ఉప తపాలాశాఖ కార్యాలయంలో గతేడాది సెప్టెంబరు 15న పార్శిల్ సేవలు ప్రారంభమయ్యాయి.

సామగ్రి పెట్టె... తపాలాలో ఎగురుతోంది ఇట్టే..!

ఈనాడు, విశాఖపట్నం



తపాలా సేవలు ఇలా..

- స్పీడ్ పోస్టు
- బిజినెస్ పార్శిల్
- ఎక్స్‌ప్రెస్ పార్శిల్
- ప్యాక్ పోస్టు
- బిజినెస్ పోస్టు
- లాజిస్టిక్ పోస్టు
- మీడియా పోస్టు
- డైరెక్ట్ పోస్టు
- ఈ- పేమెంట్
- ఈ- పోస్టు
- ప్యాకింగ్ సేవలు

తొలిసారిగా ప్యాకింగ్ సేవలు..

ఉత్తరమైనా.. సరకైనా గమ్యస్థానానికి సురక్షితంగా చేరాలంటే.. ప్యాకింగ్ కీలకం. అది సరిగ్గా చేయకపోతే...సరకు తరలించే సమయంలో దెబ్బతినే ప్రమాదం ఉంది. తాజాగా ప్రత్యేక ప్యాకింగ్ సేవలనూ అందుబాటులోకి తెచ్చింది. అతిచిన్న (మినీ), చిన్న (స్మాల్), మధ్య తరహా (మీడియం), పెద్దవి (లార్జ్), బాగా పెద్దవి (ఎక్స్‌ట్రా లార్జ్), అతి పెద్దవి (జంబో సైజుల్లో) ప్యాకింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ తరహా సేవలు రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోనే మొదలయ్యాయి. ప్యాకింగ్‌ను బట్టి ధర వసూలు చేస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించింది. పార్శిల్ సేవల కోసం విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు ప్రత్యేక వ్యానును ఏర్పాటు చేశారు. నిత్యం ఇది రాకపోకలు సాగిస్తోంది. డోర్ డెలివరీ సౌకర్యం కల్పించడంతో ప్రజలు ఈ సేవల వైపు మొగ్గు చూపుతున్నారు.


పార్శిల్ ప్యాకింగ్‌లో సిబ్బంది

పార్శిల్.. ఈ- సేవలు ఇలా..

ఉత్తరాల బట్వాడా నిర్ణీత సమయంలో జరిగేలా తపాలాశాఖ సేవలందిస్తోంది. సరకులకు, విలువైన పత్రాలకు బీమా సౌకర్యం, డోర్ టు డోర్ సేవలు, గమ్యస్థానానికి చేరకపోతే తిరిగి వెనక్కి తెచ్చి అప్పగించే సౌకర్యం, రాయితీలు, అడ్వాన్స్ డిపాజిట్.. క్రెడిట్‌కార్డు సౌకర్యం కూడా అందుబాటులోకి తెచ్చింది.

స్పీడ్ పోస్టు: 35 కేజీల వరకు బరువు ఉన్న లేఖలు, పత్రాలను ఈ విధానంలో సకాలంలో గమ్యస్థానానికి చేరుస్తోంది.

★ **బిజినెస్ పార్శిల్:** రెండు కిలోల నుంచి అందుబాటులో ఉన్నాయి.

సరి కొత్తగా...

ఎక్స్‌ప్రెస్ పార్శిల్: విమానమార్గంలో పార్శిళ్లను సకాలంలో గమ్యస్థానానికి చేర్చే ఏర్పాటు చేస్తోంది. రిటైల్, హోల్‌సేల్ వ్యాపారులకు ఇది ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. కనిష్ఠంగా 500 గ్రాములు.. గరిష్ఠంగా 20 కిలోలు (రిటైల్ వినియోగదారులకు), బిజినెస్ కస్టమర్లకు 35 కిలోల వరకు అవకాశం కల్పిస్తోంది. క్యాష్ ఆన్ డెలివరీ సౌకర్యం ఉంది.

ప్యాక్ పోస్టు : ప్యాకింగ్ అండ్ బుకింగ్ సౌకర్యం కోసం ప్రత్యేక సదుపాయం కల్పించింది. దేశీయ, విదేశీయ ప్యాకింగ్, పార్శిల్ సేవలు.. బల్క్‌పార్శిల్స్.. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వివిధ సైజుల్లో అత్యంత తక్కువ ధరలకే సురక్షితంగా ప్యాకింగ్ చేసి తరలించే వెసులుబాటూ కల్పిస్తోంది.

బిజినెస్ పోస్టు: బల్క్ మెయిల్ సమస్యలను అధిగమించడానికి బిజినెస్ పోస్టు అందుబాటులోకి తెచ్చింది. మార్కెటింగ్ మెటీరియల్, ప్రచార పత్రాలు, ఆహ్వాన పత్రికలు, కాల్ లెటర్లు...వంటివి భారీ మొత్తంలో గమ్యస్థానానికి చేర్చే సదుపాయం ఉంది.



ఈ- పోస్టు: ఈ పోస్టు సాఫ్ట్‌వేర్‌ను మెరుగుపరచడం ద్వారా కార్పొరేట్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తపాలాశాఖ రంగం సిద్ధం చేసింది. టెక్స్ట్ మెసేజ్‌లు, స్కానింగ్ చిత్రాలు.. వంటి వాటిని అంతర్జాలం ఆధారంగా చేరవేసే సేవలను అందిస్తారు. ఆయా సంస్థ అవసరాలకు తగినట్టుగా సమాచార, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారు.


మీడియా పోస్టు: వాణిజ్య పరమైన అంశాల ప్రచారం కోసం నిర్దేశించిన ఈ సేవలు విశాఖపట్నం, వాల్తేరు, సింహాచలంలోని ప్రధాన పోస్టాఫీసుల్లో అందుబాటులో ఉన్నాయి. డిస్‌ప్లే విధానంలో వాణిజ్య ప్రకటనలకు అవకాశం కల్పిస్తున్నారు. ఎల్‌సీడీ టీవీలో ప్రచారానికి అర్బన్‌లో రూ.3 వేలు.. గ్రామీణంలో రూ.2 వేల చొప్పున ధర నిర్ణయించారు. దీనికి పన్నులు అదనం. మూడు నెలలు బుకింగ్ చేసుకుంటే 10 శాతం, ఆరు నెలలు బుకింగ్ చేసుకుంటే 20 శాతం రాయితీ ఇస్తున్నారు. సేవింగ్ పాసుపుస్తకం చివరి పేజీలో ప్రచార చిత్రాలకు అవకాశం కల్పిస్తున్నారు. ఒక పాసు పుస్తకానికి రూ.3 చొప్పున వసూలు చేస్తారు.


ప్యాకింగ్ బట్వాడాకు సిద్ధమైన సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

డైరెక్ట్ పోస్టు: దేశంలో వాణిజ్య అంశాలకు పెరుగుతున్న ప్రాధాన్యం దృష్ట్యా ప్రత్యక్ష ప్రచార సేవలు అందుబాటులోకి తెస్తున్నారు. కరపత్రాలు, ఉత్తరాలు, కార్డులు, బ్రోచర్లను డెలివరీ చేస్తారు. ఇందులో నేరుగా వినియోగదారులకే చేరవేసే సౌకర్యం కల్పిస్తున్నారు.

లాజిస్టిక్ పోస్టు: రోజూ విశాఖ నుంచి విజయవాడ మధ్య 50 కిలోలకు పైబడిన గూడ్స్ రవాణా జరుగుతోంది. ఇందులో పికప్, లోడింగ్, అన్‌లోడింగ్, డోర్ డెలివరీ వంటి సదుపాయాలు ఉన్నాయి. సరసమైన ధరలకు వేగంగా సమర్థమైన సేవలు అందుబాటులో ఉన్నట్లు తపాలా అధికారులు చెబుతున్నారు.

ఈ- పేమెంట్: పోస్టాఫీసు ద్వారా వ్యాపార సంస్థలకు సంబంధించిన బిల్లులు, ఇతర చెల్లింపులను అవకాశం కల్పిస్తున్నారు. టెలిఫోన్ బిల్లులు, పరీక్ష రుసుము, పన్నులు తదితరమైనవి. ఈ- బిల్లర్ ఐడీ ద్వారా సంబంధిత సంస్థలు చెల్లింపుల ప్రక్రియను వీక్షించే అవకాశం ఉంది. ఈ సేవలకు రూ.వెయ్యికి రూ.5, రూ.వెయ్యి నుంచి రూ.2,500 వరకు రూ.10 చొప్పున., రూ.2,501 నుంచి రూ.5 వేలు వరకు రూ.15 చొప్పున, రూ.5 వేలకు మించితే రూ.20 చొప్పున సేవా రుసుము వసూలు చేస్తారు.



పార్శిల్, ప్యాకింగ్ సేవలకు ఆదరణ...



పార్శిల్, ప్యాకింగ్ సేవలకు ప్రజల ఆదరణ బాగుంది. ఈ ప్రక్రియకు 15 మంది నిపుణులైన సిబ్బంది సేవలను వినియోగిస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికైనా తక్కువ ధరకు, సురక్షితంగా పార్శిళ్లు చేరవేస్తాం. ఈ ప్రక్రియ అంతా జవాబుదారీగా సాగుతుంది. డోర్ డెలివరీ సౌకర్యం ఉంది. పలు వ్యాపార సంస్థలు సరకులను తపాలా శాఖ ద్వారానే పంపుతున్నాయి. విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల కుటుంబీకులు వివిధ రకాల సామగ్రిని చేరవేసేందుకు మా సేవలను వినియోగించుకుంటున్నారు.

– ఎం.సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ (మార్కెటింగ్), తపాలాశాఖ

సమర్థ సేవలకు చర్యలు



మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలాశాఖ సేవలను విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఆన్‌లైన్‌తో పాటు వివిధ సేవలను అందుబాటులోకి తెచ్చాం. మరింత ప్రచారం ద్వారా కొత్త సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అన్ని పోస్టాఫీసుల్లో ప్రచార చిత్రాలు ఏర్పాటు చేస్తున్నాం. విద్య, వైద్య, వ్యాణిజ్య, పారిశ్రామిక రంగాలకు సంబంధించి అన్ని అసరాలకు పోస్టల్ సేవలను వినియోగించుకునే వీలుంది. గమ్యస్థానానికి సమర్థంగా, సకాలంలో చేరవేసేందుకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం.


– ఎం.హరిప్రసాద్ శర్మ, సీనియర్ సూపరింటెండెంట్, తపాలాశాఖ, విశాఖపట్నం


8 విశాఖ తపాలా రీజినల్ పరిధిలోని డివిజన్లు { పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం }

66 విశాఖపట్నం సూపరింటెండెంట్ కార్యాలయ పరిధిలో హెడ్, సబ్ పోస్టాఫీసులు

93 జిల్లా వ్యాప్తంగా బ్రాంచి పోస్టాఫీసుల సంఖ్య




ఆశల తీరం దాటుతూ..


ఆకట్టుకునే చేపల వేట చిత్రం

రోహిణి... చిత్రలేఖనంలో రాణి

చిచ్చర పిడుగు

న్యూస్‌టుడే, గాజువాక

సత్తా చాటుతున్న ఎనిమిదో తరగతి బాలిక

చిన్నారి ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు


పతకాలతో చిన్నారి రోహిణి

రంగు రంగుల బొమ్మలు కనిపిస్తే పిల్లలు ఎగిరి గంతులేస్తారు. బొమ్మలతో ఆడుకుంటూ ఆనందిస్తారు. అలాంటి చిత్రకళలో ఓ చిన్నారి ఆరో ఏట నుంచే తనదైన అద్భుతాలు సృష్టిస్తోంది. సృజనాత్మకతతో చిత్రాలు గీచి అందరినీ అబ్బురపరుస్తోంది. కళ్ల ముందు కనిపించే ప్రకృతి సౌందర్యాన్ని అంతర్నేత్రాలతో చూసి అచ్చుగుద్దినట్లు గీస్తోంది.

గాజువాక దరి జోగవానిపాలేనికి చెందిన మొల్లేటి కోటేశ్వరరావు, వరలక్ష్మి దంపతుల కుమార్తె రోహిణి (11). ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది. ఆరో ఏట నుంచే కాగితాలపై బొమ్మలు వేయడం ప్రారంభించింది. తల్లి వరలక్ష్మికి చిత్రకళలో ప్రవేశం ఉండటంతో.... చిన్నారి ఆసక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించారు. చిత్రలేఖనంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతో పాటు, ఇంటి వద్ద ఖాళీ సమయాల్లో శిక్షణ ఇచ్చేవారు. రోహిణిని ఉత్తమ చిత్రకళాకారిణిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఉన్నామని తల్లిదండ్రులు తెలిపారు.


పతకాలు... ప్రశంసలు

- మూడో తరగతిలోనే జిల్లాస్థాయి ప్రాథమిక పాఠశాలలకు జరిగిన చిత్రలేఖనం పోటీల్లో ద్వితీయ బహుమతి.
- రాజమహేంద్రవరంలోని ఓఎన్‌జీసీ సంస్థ నిర్వహించిన బాలల పోటీల్లోనూ ప్రతిభ చూపి భళా అనిపించింది.
- **నేవీ దినోత్సవంలో తూర్పు నావికాదళం నిర్వహించిన పోటీల్లో అద్భుత సృజనాత్మకతతో గీచిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి.**
- **కేవీఎస్ క్లస్టర్ పరిధిలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమస్థానం దక్కించుకుని, అందరి ప్రశంసలు అందుకుంది.**
- **గుంటూరు, విజయవాడ, ఢిల్లీలో జరిగిన జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పతకాలు కైవశం చేసుకుంది.**
- **సహజసిద్ధమైన వాటర్ కలర్స్, బొగ్గు, పెన్సిల్, స్కెచ్ పెన్నులతో సహజత్వం ఉట్టిపడేలా చిత్రాలు గీస్తూ... చిన్నతనంలోనే చిత్రకళాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంది.**


చిలుక

చూడచక్కని బొమ్మలు...

ఇంటి గోడలు, ఆవరణలో రోహిణి వేసిన బొమ్మలు మనసును దోచుకుంటాయి. 'నదిలో నావ ప్రయాణం, జాలరి చేపల వేట, స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పరిశుభ్రత, ప్రజారోగ్యాన్ని గుర్తు చేసే సందేశాత్మక చిత్రాలు ఆ ఇంట్లో కొలువుదీరాయి. ఇప్పటికి తాను గీచిన 200లకు పైగా చిత్రాలను పలు ప్రదర్శనల్లో ఉంచింది.


కాన్వాస్‌పై చిత్రరాజం..

చిల్లరిచ్చి... సమస్య తీర్చి..!

సేవా స్ఫూర్తి

రైతుబజారుకు వచ్చిన స్వరాజ్యం ఓ దుకాణంలో కిలో వంకాయలు తీసుకున్నారు. ధర రూ. 18 ఉందని, మరో రెండు కాయలు వేసుకుని రూ. 20 ఇవ్వాలని రైతు చెప్పాడు. ఆమె నిరాకరించి... కిలోకే డబ్బులు తీసుకోవాలని కోరింది. చిల్లర లేదని రైతు మొరాయించాడు. ఇలా రైతుబజార్లలో చిల్లర సమస్యతో నిత్యం వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

తన వద్ద ఉన్న రూ.10 నాణాలతో కూరగాయలు కొనుగోలు చేసేందుకు రైతుబజారుకు వచ్చిన రాజశేఖర్‌కు చుక్కెదురైంది. పది నాణేలు తీసుకోమంటూ వ్యాపారులు మొండికేయటంతో అతడు చేసేది లేక కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వ్యాపారులు మాత్రం... తాము తీసుకుంటే తమ వద్ద నుంచి వినియోగదారులు తిరిగి తీసుకోవడం లేదని సమాధానం చెబుతున్నారు.


నలిగిన నోట్లు

నోట్ల రద్దు తర్వాత నగరంలో చిల్లర సమస్య మరింత పెరిగింది. దీంతో పాటు రూ.10 నాణేలపై లేనిపోని అపోహలు వ్యాప్తిలో కొచ్చాయి. వీటిని తీసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. రైతుబజార్లలో చిల్లర సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు బ్యాంకర్లతో సంప్రదించి అప్పుడప్పుడు చిల్లర మేళాలను నిర్వహిస్తున్నా... శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేక పోతున్నారు. ఇలాంటి సమస్యలతో నిత్యం రైతుబజార్లతో ఎదురయ్యే ఇబ్బందుల్ని పరిష్కరించేందుకు ఇద్దరు వ్యక్తులు ఉచితంగా చిల్లరను పంపిణీ చేస్తూ... అందరి మన్ననలు పొందుతున్నారు. వీరిద్దరూ గతంలో కమిషన్‌పై చిల్లర పంపిణీ చేసే వ్యాపారులే. అయినా తమ వద్ద ఉన్న చిల్లరను ఎలాంటి కమీషన్ లేకుండా రైతుబజార్లలో పంపిణీ చేస్తుండటం విశేషం. తమకున్న పరిచయాలతో దేవాలయాల నుంచి సేకరించిన చిల్లరను రైతులకు, వినియోగదారులకు అందజేస్తున్నారు.




అక్కయ్యపాలెం రైతుబజారులో చిల్లర పంపిణీ చేస్తున్న వీరభద్రరావు

రూ. 10 నాణెం నుంచి నలిగిన నోటు వరకు....

ఆరిలోవ ప్రాంతానికి చెందిన వీరభద్రరావు గతంలో కమీషన్ ప్రాతిపదికన చిల్లర వ్యాపారం చేసేవారు. ప్రస్తుతం దేవాలయాల్లో పేరుకుపోతున్న చిల్లరను మార్కెట్లోకి ప్రవేశపెట్టేందుకు తన వంతు బాధ్యతగా రైతు బజార్లను ఎంపిక చేసుకున్నారు. జ్ఞానాపురం, ఇతర ప్రాంతాల్లోని ఆలయాల కమిటీ సభ్యులతో మాట్లాడి రూ.1, రూ.2, రూ.5 నాణేలను తీసుకువచ్చి అక్కయ్యపాలెం, కంచరపాలెం రైతుబజార్లలో చిల్లర అవసరమైన వారికి అందజేస్తుంటారు.

జగదాంబకూడలికి చెందిన శ్రీనివాసరావు కూడా ఇలానే చిల్లరను సేకరించి ఎంవీపీకాలనీ రైతుబజారులో రైతులకు, వినియోగదారులకు అందజేస్తుంటారు. చిల్లర సమస్యను పరిష్కరించటంతో పాటు రూ.10 నాణేలను, చిరిగిన, నలిగిన నోట్లను తీసుకుని వాటికి సరిపడా చిల్లర అందజేస్తుంటారు. ఎంత మొత్తం తీసుకుంటే అంతే మొత్తంలో ఇస్తున్నారు. వీరిద్దరూ రోజుకు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు చిల్లరను పంపిణీ చేస్తుండటం విశేషం.


ఎంవీపీ రైతుబజారులో చిల్లర అందజేస్తున్న శ్రీనివాసరావు


తిరిగి ఆలయాల్లో జమ..

వారంలో రెండు రోజుల పాటు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఆయాబజార్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని చిల్లరను పంపిణీ చేస్తుంటారు. చిల్లర ఇవ్వగా వచ్చిన మొత్తాన్ని తిరిగి ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు తిరిగి ఇచ్చేస్తారు. అప్పుడు ఆ కమిటీ సభ్యులు రూ.10 నాణేలు, నలిగిన నోట్లను బ్యాంకుల్లో జమ చేస్తుంటారు.

స్వైపింగ్‌తో నిలిచిన చిల్లర

గతంలో చిల్లరకు ఎంతో డిమాండ్ ఉండేది. రూ. 100 ఇస్తే కమీషన్ రూ. 10 తీసుకుని, చేతికి రూ. 90 చిల్లర ఇచ్చేవారు. గతంలో ఈ చిల్లరను పెద్ద పెద్ద వ్యాపారులు, హోటళ్లు, వాణిజ్య సంస్థలు, మాల్స్ తదితర యాజమాన్యాలు అధిక మొత్తంలో తీసుకునేవి. ప్రధానంగా దేవాలయాల హుండీల ద్వారా అధిక మొత్తంలో చిల్లర పోగయ్యేది. ఆయా ఆలయ కమిటీ సభ్యులు కూడా కమీషన్ పద్ధతిలోనే చిల్లర ఇచ్చేవారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత స్వైపింగ్‌కు ఆదరణ పెరిగింది. దీంతో చిల్లర అవసరం లేకుండా పోయింది. దేవాలయాల హుండీల్లో చిల్లర అలానే నిల్వ ఉండిపోతోంది. దీంతో ఇలాంటి నూతన ప్రక్రియలకు శ్రీకారం చుడుతున్నారు. వినియోగదారులు, అధికారులు సహాయ సహకారాలు అందించడంతో తమ వంతు కృషి చేస్తున్నామని వీరిద్దరూ చెబుతున్నారు.

అల అలసింది.. శిల వెలిసింది


● అలలు వెనక్కి వెళ్లడంతో ఏర్పడిన మైదానం

గుడ్లవానిపాలెం, ముసలయ్యపాలెం ప్రాంతాల్లోని సముద్రతీరంలో బుధవారం కెరటాలు బాగా వెనక్కి వెళ్లాయి. సాధారణ రోజులకంటే దాదాపు 100 అడుగుల దూరం వెనక్కి వెళ్లడంతో... రాళ్లు బయటపడ్డాయి. మైదాన ప్రాంతంలా మారిన తీరం, రాళ్లపై పేరుకుపోయిన నాచు చూపరులకు కనువిందు చేశాయి. – న్యూస్‌టుడే, సాగర్‌నగర్

క్లిక్... క్లిక్...


● బయటపడిన సముద్రంలోని రాళ్లు



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) IIవ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.

✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.

✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.

✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌తో గొంతు కలిపాయి.

✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.

✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.

✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.

✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.

✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.

✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

అత్యాచారం కేసులో మరికొందరు నిందితులు?

- ✦ నివేదిక ఇవ్వని హెచ్.బి.ఎల్.
- ✦ బాధితురాలు మేజరేనని పత్రం

ఈనాడు, విశాఖపట్నం: దువ్వాడ వీసెజ్‌లో గిరిజన బాలికపై అత్యాచారం కేసు మలుపులు తిరుగుతోంది. ఈ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించింది ముగ్గురని తేల్చిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అత్యాచారం చేయడానికి ప్రధాన నిందితుడిని పురికొల్పిన వారు మరికొందరున్నట్లు, వారిని రక్షించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. నిందితుడు పనిచేస్తున్న హెచ్‌బిఎల్ సంస్థ యాజమాన్యానికి అత్యాచార సమాచారం తెలిసినా వారు పట్టించుకోకపోవడంతో వీసెజ్ డీసీ ఇప్పటికే నోటీసు జారీ చేశారు. ఇప్పటికీ ఆ సంస్థ నుంచి స్పందన లేదు. సంఘటన సంస్థ వెలుపల జరిగింది కాబట్టి తమకు సంబంధం లేదన్నది అందులోని కొందరు ఉద్యోగుల వాదన. ఆ సంస్థ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకోవచ్చన్న అంశంపై వీసెజ్ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్ విశ్వనాథం సంఘటనకు ముందు ఎవరెవరితో మాట్లాడాడు.. ఎవరిని కలిశాడో తెలిస్తే మిగిలిన నిందితుల పాత్ర కూడా నిర్ధరణ అవుతుందని భావిస్తున్నారు. సంస్థలోని సీసీ కెమెరాల్లో ఇప్పటి వరకు ఎలాంటి కీలక ఆధారాలూ లభ్యం కాలేదు. హెచ్.బి.ఎల్.సంస్థలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

బాలిక మైనరా? మేజరా?: మైనరును ఎందుకు విధుల్లో నియమించుకున్నారో తెలిపాలన్న వీసెజ్ ఉన్నతాధికారుల నోటీసుకు వుడా గుత్తేదారు సమాధానం ఇచ్చారు. ఆ బాలిక మైనరు కాదని, మేజరని వాదించారు. వీసెజ్‌లో మొక్కల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆ గుత్తేదారు ఇచ్చిన ధ్రువపత్రం విశ్వసనీయతపై అధికారులు పరిశీలన చేస్తున్నారు. ఆ పత్రం ప్రకారం ఆమె వయసు 19 సంవత్సరాలని గుత్తేదారు వాదిస్తున్నారు. ఆ బాలిక గత మూడేళ్లుగా వీసెజ్‌లో పని చేస్తున్నట్లు ఉన్నతాధికారులు తేల్చారు.

అఘాయిత్యం ఘటనలో ముగ్గురిపై కేసు

బాధితురాలి దుస్తులు కాల్చేసిన బస్సు ట్రావెల్స్ యాజమాని



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సీఎస్టీ సెల్-2 ఏసీపీ ప్రవీణ్‌కుమార్

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : దువ్వాడ సెజ్‌లో గిరిజన బదిరి బాలికపై అత్యాచార ఘటన బస్సులోనే జరిగిందని ఎస్సీఎస్టీ సెల్-2 ఏసీపీ కె.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం దువ్వాడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. శనివారం సాయంత్రం సెజ్‌లోని హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్ పరిశ్రమకు సంబంధించిన తోటలో ఒంటరిగా పనులు చేస్తున్న బాలికపై నిందితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడన్నారు. కమల అనే తోటి కార్మికురాలు కూడా అక్కడే పని చేసి అంతకుముందే వెళ్లిపోయింది. బాధితురాలు ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కమలతో పాటు తోటి కూలీలంతా పరిసర ప్రాంతాల్లో వెతకగా ఆమె బస్సులో ఏడుస్తూ కనిపించింది. వారంతా బస్సు డ్రైవర్‌ను ప్రశ్నించడంతో అతడు అక్కడి నుంచి బస్సుతో పరారయ్యాడు. కూలీలంతా హెచ్‌బీఎల్ పరిశ్రమ అధికారులకు, గార్డెనింగ్ సూపర్‌వైజర్‌కు సమాచారం అందించారు. సోమవారం సెక్యూరిటీ అధికారి ఎం.సూర్యప్రకాశరావు, జయశ్రీ ట్రావెల్స్ యజమాని మువ్వల అప్పలరాజును తీసుకువచ్చి రాజీ కుదిర్చారు. రూ.1.20 లక్షలు బాధితురాలికి ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది. దీంతో బాధితురాలి దుస్తులను ట్రావెల్స్ యజమాని కాల్చివేశాడు. ఇంతలో ఈ ఘటన విషయం బయటకు పొక్కడంతో సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టినట్లు ఏసీపీ రామ్మోహనరావు తెలిపారు. డ్రైవర్ చింతాడ విశ్వనాథ్, అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి మాటూరి సూర్యప్రకాశరావు, ట్రావెల్స్ యజమాని మువ్వల అప్పలరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

ఆర్టీసీలో సంక్రాంతి సందడి

ప్రత్యేక సర్వీసుల షెడ్యూల్ విడుదల

కార్పొరేషన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆర్ఎం సుదేష్‌కుమార్ తెలిపారు. నేటి నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు సర్వీసులు నడపడంతోపాటు దూర ప్రాంతాలకెళ్లే బస్సుల షెడ్యూల్‌ను విడుదల చేశారు. నగరం నుంచి శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, సోంపేట, పాలకొండ, పలాసకు 100 సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు ముందస్తు రిజర్వేషన్ కోసం www.apsrtconline.in వెబ్‌సైట్‌లోగానీ ఆర్టీసీ అధీకృత టిక్కెట్ బుకింగ్ ఏజెంట్ల నుంచిగానీ బస్‌స్టేషన్ కౌంటర్లలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 99592 25602, 91771 01947లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



ప్రత్యేక సర్వీసులు ఇలా..

తేదీ	సర్వీసు	గరుడ	సూపర్ లగ్జరీ	అల్ట్రా డీలక్స్	మొత్తం
4.1.18	బీహెచ్‌ఈఎల్–హైదరాబాద్ నుంచి విశాఖ	0	2	0	2
7/8.1.18	బీహెచ్‌ఈఎల్–హైదరాబాద్ నుంచి విశాఖ	0	2	2	4
8/9.1.18	బీహెచ్‌ఈఎల్–హైదరాబాద్ నుంచి విశాఖ	1	4	5	10
9/10.1.18	బీహెచ్‌ఈఎల్–హైదరాబాద్ నుంచి విశాఖ	1	5	4	10
10/11.01	బీహెచ్‌ఈఎల్–హైదరాబాద్ నుంచి విశాఖ	1	5	7	13
	బెంగళూరు నుంచి విశాఖ	1	1		
	చెన్నై– విశాఖ	0	1	0	1
11/12.01.18	బీహెచ్‌ఈఎల్ హైదరాబాద్ నుంచి విశాఖ	2	6	20	28
	బెంగళూరు నుంచి విశాఖ	0	1	1	
	చెన్నై నుంచి విశాఖ	0	1	0	1
12/13.01.18	బీహెచ్‌ఈఎల్ హైదరాబాద్ నుంచి విశాఖ	0	0	2	2

తిరుగు ప్రయాణంలో బస్సులిలా...

తేదీ	బెంగళూరు	చెన్నై	హైదరాబాద్	విజయవాడ	అమలాపురం	నరసాపురం	భీమవరం
14న	0	0	5	3	1	1	1
15న	1	1	5	3	1	1	1
16న	1	1	10	3	1	1	1
17న	1	1	10	3	1	1	1
18న	0	0	10	3	1	1	1
19న	0	0	10	5	2	1	1
20న	0	0	10	5	2	1	1
21న	1	1	25	10	3	1	1

ఉప పట్టణ ప్రణాళికాధికారులకు ఉద్యోగోన్నతి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థలో డీసీపీ (ఉప పట్టణ ప్రణాళికాధికారులు)లుగా విధులు నిర్వహిస్తున్నవారికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ ప్రణాళిక విభాగంలో ఉప సంచాకుల నుంచి సంయుక్త సంచాలకులుగా పదోన్నతి కల్పించడంతో పాటు, జీవీఎంసీలోనే విధులు నిర్వహించేలా ఆదేశాలిచ్చింది. జీవీఎంసీలో జోన్-2, 3 ఉప ప్రణాళికాధికారిగా విధులు నిర్వహిస్తోన్న బీర సురేష్ కుమార్, భీమిలి, జోన్-1 ఉప ప్రణాళికాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ.ప్రభాకరరావుకు పదోన్నతులు కల్పించారు.

సమస్యలు పరిష్కరించకపోతే.. సంక్రాంతిలోపే ఆందోళన



ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేత పలిశెట్టి

ఈనాడు, విశాఖపట్నం: జిల్లా పరిధిలోని ఆర్టీసీ డిపోల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే సంక్రాంతిలోపే ఆందోళనకు దిగుతామని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు స్పష్టం చేశారు. ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు. జిల్లాలోని 10 డిపోల్లో యాజమాన్యం వైఖరి కారణంగా అధిక శాతం కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. కొందరు అధికారులు, సూపర్వైజర్లు ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ నిబంధనలు లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం విఫలమైందన్నారు. విశాఖ రీజియన్‌లో ఏడీసీల పదోన్నతిలో అవకతవకలను సరి చేసి రూరల్ డివిజన్‌లో ఉన్నవారందరికీ న్యాయం చేయాలని కోరారు. స్టీల్ సిటీ డిపోలో అక్రమంగా సస్పెండ్ చేసిన ఆరుగురిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. అర్హత ఉన్న సీనియర్లకు గ్రేడ్ 1 పదోన్నతులు అన్ని కేటగిరీల్లోనూ ఇవ్వాలన్నారు. గాజువాక, మద్దిలపాలెం, సింహాచలం, వాల్తేరు డిపోల్లో ఉద్యోగాలు చేయకుండా కొందరు అధికారుల అండదండలతో జీతాలు పొందుతున్నారని.. దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ రూరల్ డిపోలో పనిచేస్తూ 55 ఏళ్లు దాటిన డ్రైవర్లను సిటీ డిపోలకు బలవంతంగా బదిలీ చేయకుండా అదే డిపోల్లోని పల్లెవెలుగు సర్వీసులు ప్రవేశపెట్టి విధుల్లో వేయాలన్నారు. కేసుల పరిష్కారంలో గాజువాక, స్టీల్‌సిటీ, సింహాచలం డిపోల్లో డిపో మేనేజర్లు వివక్ష వీడాలని దామోదరరావు డిమాండ్ చేశారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగయశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె.వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి.హెచ్. సంధ్యారాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్లారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ఏపీ టెట్

చరిత్ర

ప్రతిభ

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చట్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా
- శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
- నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
- వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
- చింతకుంట, దాపల్లి - కడప
- కావలి, నందిపాడు - నెల్లూరు
- వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్తాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పాళ్యాయిలో బూడిద దిబ్బలు/మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో ఢిల్లీ, ఆత్రంజీఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (దౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మ్యాకదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహనహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మ్యాకదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతామూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతామూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలెండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

సంక్షేమ పథకాలకు ఏటా రూ. 65 వేల కోట్లు

మంత్రి అయ్యన్న పాత్రుడు

అరిలోవ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి రూ. 65 వేల కోట్లతో 130 పథకాల్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అరిలోవ అయిదో సెక్టారు సాయి కళ్యాణ మండపంలో బుధవారం జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పింఛను పథకం ప్రవేశపెట్టారని, అప్పట్లో రూ. 75 అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 200 చేసిందని, ఇప్పుడు రూ. వెయ్యి పింఛను ఇస్తున్నామన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపడితే, అలాంటి కార్యక్రమమే వైకాపా నిర్వహించిందని, అది దొంగల పార్టీ కావడంతో, ఇంట్లో నుంచి ఏ వస్తువు పట్టుకుపోతారోనని ప్రజలు భయపడేవారని ఎద్దేవా చేశారు. వృద్ధులకు పింఛను ఇవ్వడం వల్ల తన కోడలు రోజూ భోజనం పెడుతోందని ఓ వృద్ధురాలు తనతో చెప్పిన విషయాన్ని మంత్రి ఉటంకించారు. చంద్రన్న బీమా, ఉపకార వేతనాలను విద్యార్థులకు అందచేశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.



కొత్త రేషన్ కార్డును లబ్ధిదారునికి అందిస్తున్న మంత్రి అయ్యన్న

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రజలతో జన్మభూమి, మా ఊరు ప్రతిజ్ఞ చేయించారు. 227 కొత్త రేషన్ కార్డులు, 230 ఇంటి పన్ను పుస్తకాలు, 129 వృద్ధాప్య పింఛన్లు, 67 ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. వినతులను స్వీకరించారు. జన్మభూమి ప్రత్యేక అధికారి వై.వి. అనూరాధ, జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్, మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, మాజీ కార్పొరేటరు ఒమ్మి సన్యాసిరావు, చినగదిలి తహశీల్దార్ బాస్కరరెడ్డి, జోనల్ కమిషనర్ సత్యవేణి, తెదేపా వార్డు అధ్యక్షుడు ధర్మారావు, కార్యదర్శి యల్లమిల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. 1,2,3 వార్డుల పరిధిలో క్రీడా మైదానం, రైతుబజారు, జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలంటూ మంత్రి అయ్యన్నపాత్రుడికి సి.పి.ఐ. నాయకుడు పిల్లి వీర్రాజువినతి పత్రం అందచేశారు. కార్యక్రమానికి ముందు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత మాదే

మంత్రి గంటా

బ్యాంక్‌కాలనీ(భీమునిపట్నం), న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోన్‌లో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం 14వ వార్డు రాయిపాలెంలో సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి గంటా మాట్లాడుతూ భీమిలి పురపాలక సంఘాన్ని జీవీఎంసీలో విలీనం చేసిన తర్వాత రూ. 46 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రాయిపాలెం మున్సిపల్ హైస్కూలులో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, సామాజిక భవనాన్ని సైతం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో కొత్తగా 2వేల సంక్షేమ పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నివారణపై ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ ఈ-పాస్ యంత్రంలో తమ వేలిముద్రలు సరిగా పడక పోవడంతో సరుకులు అందడం లేదన్నారు. కుళాయిలు సరిగా రావడం లేదని ఫిర్యాదు చేశారు. వీటిని పరిశీలించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ వై.వి. అనూరాధ, భీమిలి జెడ్పీ బి. సన్యాసినాయుడు, పట్టణ ప్రణాళిక అధికారి వై. ఉమామహేశ్వరరావు, మంత్రి గంటా ప్రతినిధి సి.హెచ్.విజయ్‌బాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి డి.వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



భీమిలి 14వ వార్డులో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా

144 ప్రాంతాల్లో జన్మభూమి గ్రామసభలు

పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జన్మభూమి-మవూరు 5వ విడత గ్రామసభలు వరుసగా రెండోరోజు బుధవారం కొనసాగాయి. మొత్తం 147 చోట్ల సభలను నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల మూడు సభలు జరగలేదు. విశాఖ నగరంతో పాటు ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాల్టీల్లో 24 వార్డుల్లో సభలను నిర్వహించారు. రేషనుకార్డులు, సంక్రాంతి కానుకలు, పింఛన్లు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా మంత్రులు అయ్యన్నపాత్రుడు నగర పరిధిలో జరిగిన గ్రామసభలో పాల్గొనగా మరో మంత్రి గంటా శ్రీనివాసరావు తన నియోజకవర్గమైన భీమిలిలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. మిగతా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమతమ నియోజకవర్గాల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. నగర పరిధిలో జరిగిన గ్రామసభలకు జేసీ డాక్టర్ జి.సృజన, వుడా వీసీ పి.బసంత్‌కుమార్‌లు హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన సీనియర్ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు వై.వి.అనూరాధ, పి.ఎ.శోభ, శేఖర్‌బాబు పాడేరు ఐటీడీఏ పీవో రవిపట్టంశెట్టి, పాడేరు సబ్‌కలెక్టర్ డి.కె. బాలాజీలు వారి వారి ప్రాంతాల్లో జరిగిన గ్రామసభలకు హాజరయ్యారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామానికి వెళ్లారు. ఇక వినతులు ఎప్పటి మాదిరి గానే వస్తున్నాయి. కొన్ని చోట్ల పింఛన్లు తమకు రాలేదని వృద్ధులు నిరసన తెలిపారు. గత రెండు రోజుల వ్యవధిలో గ్రామీణ ప్రాంతాల్లో 240 సభలు, నగర, పట్టణ ప్రాంతాల్లో 48 వార్డుల్లో సభలను పూర్తి చేశారు. మండల, గ్రామ, నియోజకవర్గ స్థాయిలో సభలకు హాజరవుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక అధికారుల వివరాలను సేకరిస్తూ ప్రతీరోజూ ప్రణాళిక విభాగం ప్రభుత్వానికి నివేదికలు పంపుతోంది.



అరిలోవ 5వ సెక్టార్‌లో జన్మభూమి సభలో పాల్గొన్న ప్రజలు

‘జన్మభూమి’తో తెలుగు భాష పరిరక్షణ జోడించాలి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 2018ని తెలుగు భాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని లోక్‌నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. సిరిపురం బాలాజీనగర్‌లో బుధవారం ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో తెలుగు భాష పరిరక్షణ కార్యక్రమాలను కూడా జోడించాలన్నారు. జన్మభూమి సభల్లో అన్ని వర్గాల వారు హాజరవుతారని, ఈ సందర్భంలో వార్డు, పంచాయతీ, గ్రామాల్లోని పాఠశాలల్లో తెలుగు ఎలా అమలవుతుందో ఆరాతీయాలన్నారు. ఒకటి నుంచి ఇంటర్ వరకూ తెలుగు చదువుతున్నారా.. లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతోన్న కట్టడాలకు వేసే శిలాఫలకాలు, పేర్లు తెలుగులోనే రాయించాలని కోరారు. రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.



మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సీహెచ్ శ్రీనివాసరావు

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈస్ట్-1 ట్రాఫిక్ సీఐ సీహెచ్ శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి ఒక్క రోజులో 329 మంది మద్యం చోదకులను, ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. తనిఖీలలో పట్టుబడితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందన్నారు.

కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెంలో బుధవారం రెండు కుక్కలు దాడి చేసిన ఘటనలో బి.మనోహర్(20), కె.అశోక్(5) గాయపడ్డారు. స్థానికులు వీరిని ఆసుపత్రిలో చేర్పించారు. ఇదే ప్రాంతంలో మంగళవారం ఓ బాలుడిపై కుక్కదాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ఉన్న కుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

పరవాడ, న్యూస్‌టుడే: మరుగుదొడ్డి వ్యర్థాల విషయమై తోడికోడలు దుర్భాషలాడడంతో మనస్థాపం చెందిన వివాహిత మడక శ్వేత (35) ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కన్నూరు పంచాయతీ పరిధి మడకపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. మృతురాలు తల్లి కృష్ణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోలుగుంట మండలం కొంతలం గ్రామానికి చెందిన కృష్ణకుమారి, సన్యాసిరావు దంపతుల కుమార్తె శ్వేత, మడకపాలేనికి చెందిన వెంకటరమణకు 1997లో వివాహమైంది. వెంకటరమణ పంజాబ్‌లోని ఆర్మీ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా శ్వేత ఇంటి ముందుకు పక్కనే ఉన్న తోడికోడలు నాగరత్నం మరుగుదొడ్డి నుంచి వ్యర్థాలు వస్తుండటంతో ఇద్దరి మధ్య తరచూ ఘర్షణ జరిగేది. గతంలో ఈ విషయాన్ని పంచాయతీ పెద్దల సమక్షంలో పెట్టగా ఇటువంటి పొరపాటు జరగకుండా చూసుకుంటామని నాగరత్నం భర్తయిన సర్పంచి రాజునాయుడు హామీ ఇచ్చారు. మళ్లీ బుధవారం ఉదయం ఈ విషయమై ఇద్దరి మధ్య గొడవలు రావడంతో నాగరత్నం, శ్వేతను దర్భాషలాడింది. తీవ్ర మనస్థాపానికి గురైన శ్వేత వెంటనే ఇంటి తలుపులు వేసుకుని చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. కుటుంబసభ్యులు ఆమెను అగనంపూడి సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు. మృతురాలి పెద్ద కుమారుడు తరుణ్ ఇంటర్, చిన్న కుమారుడు దీపక్ పదోతరగతి చదువుతున్నాడు. భర్త వెంకటరమణ పంజాబ్ నుంచి బయలు దేరాడని పోలీసులు తెలిపారు.



మృతిచెందిన శ్వేత

శివసదన్‌కు రూ.10 లక్షల విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా అన్నవరం దేవస్థానంలో సత్యగిరిపై నిర్మించనున్న 138 గదుల వసతిగృహ సముదాయం(శివసదన్)కు విరాళాలు ఇచ్చేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే అనేక మంది ఒక్కొక్క వసతి గదికి రూ.9 నుంచి 10 లక్షల వరకు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రాగా విశాఖపట్నంకు చెందిన శ్రీవల్లీ షిప్పింగ్ కంపెనీ అధినేత పోలిన బాబూరావు బుధవారం రూ.10 లక్షలు డీడీని ఈవో జితేంద్రకు అందించారు. ఈ సందర్భంగా దాతను ఈవో అభినందించారు. వసతిగదులకు విరాళాలు ఇవ్వడానికి ఇప్పటికే 10 మంది సుమారు రూ.కోటి అందించేందుకు అంగీకారం తెలిపి విరాళాలు అందిస్తున్నారన్నారు. మరికొంత మంది దాతల సహకారంతో ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని వసతి సముదాయం నిర్మాణం త్వరలోనే ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నామని ఈవో తెలిపారు.

ఇన్‌సెంటివ్‌లో దగాను సహించం: ఇంటక్

ఉక్కునగరం, న్యూస్‌టుడే: స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్) విభాగంలో 1,400 - 1,700 డిగ్రీల వేడిలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న కార్మికులకు ఇన్‌సెంటివ్ చెల్లింపులో దగా విధానాలను సహించబోమని ఎస్ఎంఎస్-1, 2 విభాగాల కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఇంటక్ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. ఇన్‌సెంటివ్ చెల్లింపులో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో బీఎఫ్, సెంటర్ ప్లాంటు నిర్దేశ లక్ష్యానికి చేరుకోలేకపోయేవని, ఇప్పుడు అవి లక్ష్యాలను చేరుకుంటున్నా కార్మికులకు కోత విధించడం అన్యాయమన్నారు. ఒక్కో కార్మికుడు రూ.1,500 నుంచి రూ.2 వేల మేర నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆ పరిణామాలు ఉత్పత్తిపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో డి.సంపూర్ణం, జి.వి.సుబ్బయ్య, పి.వి.రమణమూర్తి, చిన్నారావు, కృష్ణ పాల్గొన్నారు.



విభాగం హెచ్ఓడీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఇంటక్ నాయకులు

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా: ఇన్‌సెంటివ్ విషయంలో కార్మికులను నష్టపరచడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. బుధవారం జరిగిన ధర్నాలో పాల్గొన్న సంఘ అధ్యక్షుడు జి.బోసుబాబు మాట్లాడుతూ.. తక్షణమే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈడీ (వర్క్స్) ఒ.ఆర్. రమణికి వినతి పత్రం సమర్పించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలకు ఆత్మరక్షణ అంశాలపై శిక్షణ

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమారదళ బాలికలకు ఆత్మరక్షణ అంశాలపై శిక్షణ అవసరమని ఆర్ఎంఎస్ఏ ఆత్మరక్షణ శిక్షణ తరగతుల రాష్ట్ర సమన్వయకర్త పి.గీత అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో న్యూ ఏపీ తైక్వాండో అసోసియేషన్ సహకారంతో బాలికలకు మార్షల్‌ఆర్ట్స్‌లో ఇస్తున్న శిక్షణ శిబిరాలను ఆమె బుధవారం పరిశీలించారు. ఎండాడ, చంద్రంపాలెం, ఆనందపురం ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల తొమ్మిదో తరగతి బాలికలతో మాట్లాడి శిక్షణ అంశాలను తెలుసుకున్నారు. జిల్లాలో 387 పాఠశాలల్లో 31,969 మంది బాలికలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సహాయ జీసీడీవో అధికారిణి ఎం.భారతి, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, అదనపు ప్రధానోపాధ్యాయులు ఎ.జయప్రద, పీడీ పి.రాము తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల తీరును బాలికలను అడిగి తెలుసుకుంటున్న కో-ఆర్డినేటర్ గీత



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?


1

◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.


2

◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.


3

◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.


4

◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


పుట్టింది ఎప్పుడంట?

● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్క్యాబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.





ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our (nose)
2. We [ ] with our (eyes)
3. We [ ] with our (ear)
4. We [ ] with our (tongue)
5. We [ ] with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.రాయ్‌పూర్ కవలలు: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

* ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
* ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
* ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
* ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
* ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
* ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
* ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
* ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
* ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
* ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
* ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
* ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
* ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (ఉ. 11:15)
* ★ డా. ఈటీవి: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
* ★ డా. ఈటీవి: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఝూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బిరానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు,7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

దుర్గమ్మ గుడిలో తాంత్రిక పూజలు దారుణం

విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు జరగడం దారుణమని విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గమ్మ గుడిలో జరిగిన సంఘటనపై స్వామీజీ బుధవారం మాట్లాడారు. ఆదిశంకరాచార్యులు యంత్ర ప్రతిష్ఠ చేసి రజోగుణంతో మహిషాసుర మర్దినిగా ఉన్న అమ్మవారిని సత్వ గుణ మూర్తిగా మార్చారన్నారు. సమాజం, దేశం కోసం ఆదిశంకరులు నాడు అంతటి మహత్కార్యం చేస్తే... రెండేళ్లుగా ఆలయంలో అపచారాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.



మాట్లాడుతున్న స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి

ఇంత జరిగినా ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఎలాంటి నిజ నిర్ధారణ కమిటీ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. దుర్గ గుడి ఈవోపై పలు ఆరోపణలు ఉన్నా నేటికి నిగ్గుతేల్చలేదని ఆరోపించారు. రాష్ట్ర రాజధానిలో 40ఆలయాలు కూల్చివేతకు గురైనా అడిగే నాథుడు లేకుండా పోయాడన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లేఖ రాయనున్నట్లు ప్రకటించారు. దేవాలయాల్లో జరుగుతున్న అకృత్యాలపై త్వరలో పీఠం తరపున కోర్టులో కేసు వేయనున్నట్లు పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

హాలో: సంగం, మెలోడి, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్): జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
సప్తగిరి ఎల్ఎల్‌బీ: వెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ఒక్క క్షణం: కిన్నెర, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
2 కంట్రీస్ : శ్రీరామా, జోతి
జ్యూమంజి: వెల్కమ్ ది జంగిల్: శారద, శ్రీవెంకటేశ్వర
టైగర్ జిందా హై: రమాదేవి
జవాన్ : విమాక్స్-2
ఇంద్రసేన: విమాక్స్-3
ప్రోజెక్ట్-జెడ్ : లీలామహల్
నీ ప్రేమే నా ప్రాణం : గోకుల్
రాజాది గ్రేట్ : శ్రీకాంతి

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్డ్: 160; స్కిన్‌లెస్: 170. వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 87; లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్: 180. (కిలోకి – రూపాయలలో)

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

విశాఖపట్నం : మార్గదర్శి చిట్‌ఫండ్ గాజువాక బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇవీ. అదనపు సమాచారం కోసం బ్రాంచి మేనేజరు కె. వెంకటేశ్వరరావును సంప్రదించవచ్చు. మొబైల్ నంబరు: 9618771316, ఫోన్ నంబర్లు: 0891-2516888, 2516359, 2756394.

చిట్టిగ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	విలువ
		Rs.	Rs.
LT II	50	80,000	40,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT A	50	3,000	1,50,000
LT M	50	2,000	1,00,000
LT H	50	500	25,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000
ST S	25	6,000	1,50,000
ST P	25	4,000	1,00,000

ఆసుపత్రి రంగంలో వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్) నిరుద్యోగ యువతకు ఆసుపత్రి, డయాగ్నస్టిక్ రంగంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ మేనేజర్ సాయి శ్రీనివాస్ తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డయాలిసిస్ టెక్నీషియన్, డెంటల్ అసిస్టెంట్, ఫ్లెబోటోమి టెక్నీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ శిక్షణకు 10 నుంచి డిగ్రీ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సుగల నిరుద్యోగ మైనారిటీ యువత దరఖాస్తు చేసుకోవాలని కోరారు. శిక్షణ కోసం ద్వారకానగర్ ఎఎన్ఆర్ షాపింగ్‌మాల్ దగ్గర, జికె టవర్స్‌లోని నాల్గవ అంతస్తులోని కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 90150 46000, 70937 04555 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

టీయూ సందర్శన వేళల మార్పు..

ఈనాడు, విశాఖపట్నం: సాగర తీరంలోని టీయూ-142 యుద్ధ విమాన ప్రదర్శనశాలలోకి సందర్శకులను అనుమతించే వేళల్లో మార్పు చేసినట్లు వుడా వీసీ బసంత్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శనకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.

నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాక

ఎం.వి.పి.కాలనీ: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ గురువారం నగరానికి రానున్నారు. సిరిపురం దరి ప్రభుత్వ అతిథిగృహంలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు ప్రజలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నుంచి ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు రమణమూర్తి తెలిపారు.

శరీర సౌష్టవ పోటీలకు ఎంపిక

గాజువాక: పంజాబ్, లూథియానాలో వచ్చే నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి శరీర సౌష్టవ పోటీలకు ఈ నెల 7న యానాం బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక జరగనుందని విశాఖ న్యూ ఫిట్‌నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజారావు తెలిపారు. ఈ ఎంపికలో జూనియర్స్, మాస్టర్స్, ఫిజికల్ ఛాలెంజర్స్ విభాగాలుగా అర్హులను ఎంపిక చేస్తామన్నారు.

తిరుమలదర్శిని

వసతి : రూ.500: మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి. రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి, శ్రీనివాసం (రూ.200): మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి, **దర్శనం: రూ.300 (శీఘ్రదర్శనం):** ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు(మార్చి 1, 13, 18న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : జనవరి 7 నుంచి మార్చి 31 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం జనవరి 15 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265 వెబ్‌సైట్: ttdsevaonline.com

నగరంలో ఈనాడు

★ ఉదయం 9.30 గంటలకు బుధిల్‌పార్క్ హోటల్‌లో మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు సన్మానం ★ 10 గంటల నుంచి 11.30 వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ప్రజావినతుల స్వీకరణ ★ 11 గంటలకు జీవీఎంసీ గాంధీవిగ్రహం వద్ద ఐద్వా, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ★ మధ్యాహ్నం 3.45 గంటలకు ఎంవీపీకాలనీలోని హెలెన్ కెల్లర్ పాఠశాలలో బ్రెయిలీ జయంతి కార్యక్రమం ★ సాయంత్రం 5 గంటలకు ప్రేమసమాజంలో వైజాగ్ సింగర్స్ సంగీత విభావరి ★ 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో అరుణకిరణాలు పద్యనాటకం

ఆన్‌లైన్‌లో గీతం ప్రవేశ పరీక్ష దరఖాస్తులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల్లో ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర విభాగాల కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని గీతం సంబంధిత విభాగం సంచాలకుడు ఆచార్య కె.నరేంద్ర బుధవారం తెలిపారు. గీతం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఐటీఏఎమ్.ఈడీయూ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంకు అన్ని శాఖల్లోనూ లభిస్తాయన్నారు. దరఖాస్తులను మార్చి 26లోగా అందజేయాలన్నారు. గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను 48 పట్టణాల్లో ఆన్‌లైన్ విధానంలో ఏప్రిల్ 11 నుంచి 26 వరకు నిర్వహించనున్నామన్నారు. ఏప్రిల్ 30న ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

గీతం జట్టు సభ్యుల విజయం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీల్లో బుధవారం గీతం జట్టు విజయం సాధించిందని గీతం క్రీడా విభాగం కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టుపై గీతం క్రీడాకారిణిలు రవీనా, అలేఖ్య అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. జేఎన్‌టీయూ(హైదరాబాద్) జట్టుపై ఎన్ఆర్ఎం వర్సిటీ జట్టు, రాయలసీమ జట్టుపై ఆంధ్రవిశ్వవిద్యాలయం జట్టు, కాలికట్ వర్సిటీ జట్టుపై భారతీయర్ వర్సిటీ జట్లు గెలుపొందాయన్నారు.


1st ANNIVERSARY
@DABA GARDENS
LUCKY shopping mall
*ఈ ఆఫర్స్ అన్ని లక్కీ షోరూంలలో వర్తించును.
మన వస్త్రాత్మీయ
అనుబంధానికి ఇది
తొలి వసంతం...
FLAT 50% off
₹599/- వర్క్ శారీస్
₹799/- ఔరా కాటన్ శారీస్
₹799/- సమ్మర్ కూల్ వర్క్ శారీస్
₹649/- జబర్దస్త్ మిర్రర్ బోర్డర్ శారీస్
₹999/- పట్టు సిల్క్‌బ్లౌజ్ వర్క్
10% off to 30% off
కోల్‌కత్త వర్క్ శారీస్
గాగ్రాస్, ఉప్పాడ పట్టుశారీస్
కంచిపట్టు శారీస్
3 సింథటిక్ ప్రింట్‌శారీస్
₹799/- ₹499/-
మైకో హెవీ వర్క్‌శారీ
₹1999/- ₹1399/-
కాటలాగ్ శారీస్
₹999/- ₹749/-
FLAT 50% off
₹1099/- ₹1299/- ₹1349/-
వర్క్ డ్రస్‌మెటీరియల్స్
₹549/- ₹599/- ₹649/-
ఫ్యాన్సీ కుర్తీస్
₹499/-
4 డోర్ కర్టెన్స్
4 నైటీస్, 4 పిల్లోస్
బాయ్స్
1+1
జీన్స్, షర్ట్స్, టీ-షర్ట్స్
KIDS
గర్ల్స్
1+1
టాప్స్, టీ-షర్ట్స్, స్కర్ట్స్
జీన్స్, మిడ్డిస్
U.S. POLO ASSN.
BUY2 30% | BUY1 20%
Levi's
BUY2 50% | BUY1 30%
INDIAN TERRAIN
BUY3 GET 2 | BUY2 GET 1
KILLER
BUY 3 GET 30%
BUY 2 GET 20%
BUY 1 GET 10%
XEMBERG
LIQUID
LIVE IN
WHITE HOUSE
BUY2 GET 1
BUY1 20%
mufti
On Shirts, T-Shirts 30%
On Jeans 40%
TWILLS
BUY2 20%
BUY1 10%
S/O COLOUR CODE ROCKSTAR
CLUB LINEN
FLAT 50% OFF
FORMAL SHIRTS & TROUSERS
3PCS ₹999/-
CARGOS 1+1 ₹999/-
• JAGADAMBA CENTRE • GOPALAPATNAM • DABA GARDENS • GAJUWAKA *T&C Apply

భీమిలి

వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

భీమునిపట్నం: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని భీమిలి ప్రాంతంలోని 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనెల 6న భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 'స్వామి వివేకానంద బాల్యం- విద్యాభ్యాసం' అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నామని యువభారత్ సంస్థ భీమిలిశాఖ అధ్యక్షుడు సంకురుభుక్త జోగారావు తెలిపారు. హైస్కూలు విద్యార్థులను జూనియర్లగా, ఇంటర్మీడియట్ విద్యార్థులను సీనియర్లగాను పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ఈనెల 12న వివేకానంద జయంతి సందర్భంగా బహుమతులు అందిస్తామని జోగారావు వెల్లడించారు.

డివైడరును ఢీకొన్న ఆటో

తిమ్మాపురం(గ్రామీణభీమిలి),న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేట వద్ద బుధవారం ఆటో డివైడరును ఢీకొట్టి బోల్తాపడింది. విశాఖ చేపలరేవు నుంచి పూసపాటిరేగ మండలం తిప్పలవలసకు వెళ్తున్న ఆటో ఈ ప్రమాదానికి గురైంది. డ్రైవరు సురపతి నర్సింగు(30), సురపతి నరిశమ్మ(35) గాయపడ్డారు. క్షతగాత్రులను బీచ్ పెట్రోలింగ్ కానిస్టేబుల్ బీవీ రమణ గీతం ఆసుపత్రికి తీసుకెళ్లారు. క్షతగాత్రులది తిప్పలవలస గ్రామం.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

తగరపువలస, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని భీమిలి జోనల్ కమిషనరు బంటు సన్యాసినాయుడు అన్నారు. తగరపువలస ఒకటోవార్డు బంగ్లామెట్టలో బుధవారం జరిగిన సభకు అధ్యక్షత వహించారు. 18 పింఛన్లు, 21 రేషనుకార్డులు, రూ. 3.50లక్షల వడ్డీలేని రుణాలను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చిక్కాల విజయ్‌బాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్ పంపిణీ చేశారు. జన్మభూమి, ప్రభుత్వపథకాలు, తెలుగుభాష గొప్పతనంపై బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన లఘునాటికలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానికులు అధికారులను నిలదీశారు. మేజరుడ్రైను నిర్మాణం కారణంగా చిన్నపాటి ధార వస్తోందని, ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. నగర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శులు చిలకా నర్సింగరావు, కోసూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

★ రెండోవార్డు కొండపేట జన్మభూమిలో ఈఈ వెంకటరావుతో కలిసి తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్, తదితరులు లబ్ధిదారులకు పింఛన్లు, రేషనుకార్డులను పంపిణీ చేశారు. ★ 13వ వార్డు చిల్లపేటలో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై వైకాపా నాయకులు వెంకటరెడ్డి, కిరణ్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు.



తగరపువలస బంగ్లామెట్టలో రేషనుకార్డులను అందిస్తున్న జడ్సీ సన్యాసినాయుడు, కొప్పల రమేశ్, విజయ్‌బాబు, తదితరులు



వేములవలసలో సామూహిక సీమంతాలు

పద్మనాభం మండలంలో..

పద్మనాభం, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం అయినాడ గ్రామంలో నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి వసంతరాయుడు పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు తునివలస, వెంకటాపురం గ్రామాల్లో మండల అధికారుల బృందం బుధవారం పర్యటించింది. ఎమ్పీపి కె.పద్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, మండల తెదేపా అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేములవలస(ఆనందపురం), న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవ చేయడానికే జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని తెదేపా ప్రభుత్వం నిర్వహిస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బంటుబిల్లి మణిశంకర్‌నాయుడు అన్నారు. బుధవారం వేములవలస, చందక, శిర్లపాలెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనందపురం సహకార సంఘం ఆధ్వర్యంలో ఆనందపురం, పద్మనాభం మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను, పింఛన్లు అందించారు. సామూహిక సీమంతాలను నిర్వహించారు. ★ చందకలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు తమ భూములను విశాఖ నగరానికి చెందిన వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని రెవెన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మీ, మాజీ ఎంపీపీ కె.రాజుబాబు, తహసీల్దార్ కరణం వెంకట ఈశ్వరరావు, ఎంపీడీవో బి.అరుణశ్రీ, ఈవోఆర్డీ ఎన్.రమణయ్య పాల్గొన్నారు.

భీమిలి గ్రామాల్లో...

కె.నగరపాలెం, ఐఎన్ఎస్‌కళింగ (గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే: నిడిగట్టులో ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు, కె.నగరపాలెంలో తహసీల్దారు పీవీఎల్ఎన్ గంగాధరం ఆధ్వర్యంలో జన్మభూమి-మావూరు కార్యక్రమాలు జరిగాయి. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషనుకార్డులు కావాలని స్థానికులు కోరారు. ఎంపీపీ యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, సర్పంచులు గజ్జి అచ్చియ్యమ్మ, గరికిన సుధ, ఎమ్పీటీసీలు ఇంటి నర్సుకొండ, పోతిన శివ, మండల తెదేపా అధ్యక్షుడు డీఏఎన్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.



నిడిగట్టులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ కృష్ణవేణి, ఎమ్పీడీవో హరిప్రసాదరావు

నేడు పీఎంపాలెంలో జన్మభూమి-మాఊరు

పీఎంపాలెం, న్యూస్‌టుడే : నాలుగో వార్డు పీఎంపాలెం ప్రధానరహదారిలోని రామాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో గురువారం ఉదయం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం జరుగుతుందని వార్డు తెదేపా అధ్యక్షుడు మన్యాల సోంబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు జి.ఆనందబాబు తెలిపారు. జోన్-1 జెడ్సీ పీఎం.సత్యవేణి పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాన్ని స్థానికులు విజయవంతం చేయాలన్నారు.

10, 11న ఆరో వార్డులో జన్మభూమి

ఎండాడ, న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని ఈనెల 10, 11వ తేదీల్లో ఆరోవార్డులో నిర్వహిస్తున్నట్లు జోన్-1 కమిషనర్ పీఎం సత్యవేణి, వార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్ గోపి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎండాడలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రుషికొండలో, 11న ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సాగర్‌నగర్‌లో నిర్వహిస్తామన్నారు.

సంక్రాతికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

మధురవాడ, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగకు ప్రయాణికుల కోసం మధురవాడ బస్ డిపో నుంచి అల్ట్రా డీలక్స్, సూపర్ డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి.వి.రమణ తెలిపారు. అమలాపురం, భీమవరం, ప్రొద్దుటూరు,హైదరాబాద్, కడప, కర్నూలు, శ్రీశైలం వంటి ప్రాంతాలకు ఈ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ భీమిలి అర్బన్ అధ్యక్షునిగా అప్పలరాజు

తగరపువలస, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ భీమిలి అర్బన్ శాఖ అధ్యక్షునిగా తగరపువలస బంగ్లామెట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డీజే గోపీనాథ్‌లకు అప్పలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌ల ఫలితాలు

తగరపువలస: సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నీ తొలిమ్యాచ్‌లో కన్నూర్(కేరళ) వర్సిటీ జట్టుపై పాండిచ్చేరి జట్టు మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కన్నూర్ జట్టు 104 పరుగులకు ఆలౌట్ అయింది. పాండిచ్చేరి బౌలర్లు విఘ్నేశ్, సంజీవ్ చెరో నాలుగేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పాండిచ్చేరి జట్టు ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సంతోష్ 47 పరుగులు చేశాడు.

★ మరో మ్యాచ్‌లో ఎక్కేడీ విశ్వవిద్యాలయం జట్టు 8 వికెట్ల తేడాతో వెల్‌టెక్ వర్సిటీపై విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌లలో యూనివర్సిటీ ఆఫ్ కేరళ జట్టు ఎంఎస్ వర్సిటీ జట్టుపై 24 పరుగుల తేడాతో నెగ్గగా, ఎస్వీ యూనివర్సిటీ జట్టు 6 వికెట్ల తేడాతో మణిపాల్‌పై, భారతీయర్ వర్సిటీ జట్టు 36 పరుగుల తేడాతో క్రైస్ట్ వర్సిటీ జట్టుపై గెలుపొందాయి.

వేములవలస 155వ సర్వేనెంబరు భూములను చూపాలని వినతి

ఆనందపురం, న్యూస్‌టుడే : వేములవలస రెవెన్యూ పరిధిలోని 155 సర్వే నెంబరులోని 11.02 ఎకరాల కొండ పోరంబోకు భూమి వేరే రెవెన్యూ గ్రామంలోకి వెళ్లిపోయిందని గ్రామ సర్పంచి కోరాడ అరుణజ్యోతి పేర్కొన్నారు. ఈ మేరకు వేములవలసలో జరిగిన జన్మభూమి - మావూరు కార్యక్రమంలో మండల తహసీల్దార్ కరణం వెంకట ఈశ్వరరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఆమె మాట్లాడుతూ... వేములవలస రెవెన్యూ గ్రామంలో 155 వరకు సర్వేనెంబర్లు ఉండగా దానిలో 155వ సర్వేనెంబరు ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిగా రెవెన్యూ దస్త్రాలు చూపుతున్నాయన్నారు. ఇటీవల స్వచ్ఛభారత్ అభియాన్ పథకంలో భాగంగా డంపింగ్‌యార్డు నిర్మాణం చేయడానికి ప్రభుత్వ భూముల గురించి ఆరా తీయగా 155వ సర్వేనెంబర్‌లో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ, వేరే గ్రామానికి చెందిన ప్రవేయిట్ వ్యక్తుల చేతుల్లో ఉందని నిర్ధారణ అయిందని పేర్కొన్నారు.

ఆత్మస్థైర్యంతో అతివల ఉన్నత శిఖరాలు

దాకమర్రి(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: అమ్మాయిలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సోప్రస్టీరియా కంపెనీ ఉపాధ్యక్షురాలు సబిత అన్నారు. జొన్నాడ లెండి కళాశాలలో బుధవారం జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. యువత సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేసుకుంటూ కాలాన్ని వృథా చేయరాదన్నారు. యుక్త వయస్సులో వచ్చే సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో లెండి ఛైర్మన్ మధుసూదనరావు, కారదర్శి శివరామకృష్ణ, ప్రిన్సిపల్ వీవీ రామారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు ఏర్పాటుకు డిమాండ్

తగరపువలస: తగరపువలస పట్టణంలో రైతు బజారును ఏర్పాటు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి మరుపల్లి పైడిరాజు డిమాండ్ చేశారు. ప్రధానరోడ్డులోని పార్టీ కార్యాలయం జీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన సీపీఐ నగర సమితి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 9,10,11 తేదీల్లో పాడేరులో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు జేడీ నాయుడు, వామనమూర్తి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత నారాయణకు నివాళి

తగరపువలస, న్యూస్‌టుడే: సీపీఐ సీనియర్ నేత నాగోతి నారాయణ(89) సంస్మరణ సభ తగరపువలస బాలాజీనగర్‌లో బుధవారం జరిగింది. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేత తెడ్లాపు గున్నారావు, సీపీఐ నగర కార్యదర్శి మరుపల్లి పైడిరాజు విచ్చేసి మాట్లాడారు. కార్మికులు, పేదలు, వ్యవసాయకూలీలకు అండగా పోరాడిన యోధుడు నారాయణ అంటూ కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ, పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్, మండల వైకాపా అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు, నాయకులు నాగోతి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

విద్యుత్తు ఒప్పంద కార్మికుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఒప్పంద కార్మికులు

మధురవాడ, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని బుధవారం జోన్-3 విద్యుత్తు కార్యాలయం వద్ద ఏపీ విద్యుత్తు ఒప్పంద కార్మికులు, జిల్లా ఐక్యవేదిక ప్రతినిధులు నిరసన తెలిపారు. సంఘం సభ్యుడు కె.జగదీశ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ కార్మికులు మరణిస్తే రూ. 20 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళతామన్నారు.. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని జోన్3 డీఈ రామమూర్తికి అందించారు. కార్యక్రమంలో శివనాగరాజు, సంతోష్‌కుమార్, రాజీవ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో బహుమతుల పంట

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రా వర్సిటీ స్థాయిలో జరిగిన యువజనోత్సవాల్లో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ గ్లోరీ దయాకుమారి తెలిపారు. గత ఏడాది డిసెంబరు 30 విశాఖ మిసెస్ ఎ.వి.ఎస్.కళాశాల్లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో, ఈనెల 2న ఏయూ టి.ఎల్.ఎన్. సభామందిరంలో జరిగిన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. బృంద నృత్యంలో పి.వరలక్ష్మి, పి.రోహిణి, ఎం.పావని, సి.హెచ్.చిట్టితల్లి, జి.కనకరాజు, వి.మౌనిక తృతీయ స్థానం, సంప్రదాయ నృత్యంలో ఎం.కొండ ద్వితీయ స్థానం, వ్యాసరచన పోటీల్లో అశోక్ తృతీయ స్థానం, ఏకపాత్రాభినయంలో రమణప్రసాద్ ద్వితీయ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను బుధవారం ప్రిన్సిపల్ గ్లోరీదయాకుమారి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ హరిప్రసాద్ అభినందించారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ గ్లోరీ దయాకుమారి తదితరులు

భీమిలి

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

సాగర్‌నగర్: సాగర్‌నగర్ సమీప బీచ్‌రోడ్డు నుంచి శాంతినికేతన్ లేఅవుట్ మీదుగా ముసలయ్యపాలెం ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు బుధవారం ఆరో వార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్.గోపి శంకుస్థాపన చేశారు. ఈ రహదారి చాలాకాలం నుంచి గోతులమయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడేవారు. మంత్రి గంటా శ్రీనివాసరావు సూచన మేరకు జీవీఎంసీ అధికారులు రూ.20 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో స్థానికులు పంచదార్ల గోపి, రాజేష్ అగర్వాల్, జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

తాతా : ఒక్కక్షణం
సప్తగిరి : ఎంసీఏ
గణేశ్ : హలో
దుర్గా : ఎంసీఏ
(మధురవాడ)



జ్ఞానకాంతుల్లో పరమాత్మ దర్శనం

అడివివరం: అనేకమనే అంధకారాన్ని వీడి జ్ఞానకాంతుల్లో దర్శిస్తే పరమాత్మ సాక్షాత్కారం కలుగుతుందని భక్తులకు అర్చకులు ప్రబోధించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుప్పావై పాశుర విశేషాన్ని అనుసరించి జ్యోతుల వెలుగుల్లో గోదాదేవి, గోపికలు స్వామిని దర్శించుకునే ఘట్టాన్ని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు శ్రావణాచార్యుల ఆధ్వర్యంలో స్వామి తెరలమాటున విశ్రాంతి తీసుకుంటున్నట్లు సుందరంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


తెరల మాటున విశ్రాంతి తీసుకుంటున్న స్వామివారు

త్రివిక్రమ స్వామిగా అప్పన్న

సింహాచలం: సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి బుధవారం త్రివిక్రమ స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాపత్ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నారు. భోగ మండపంలో స్వామిని సర్వాభరణాలతో అలంకరించారు. తర్వాత ఉభయ దేవేరులతో స్వామిని ముత్యాల పల్లకిలో అధిష్ఠింపజేసి ఊరేగించారు.


త్రివిక్రమ అవతారంలో ఊరేగుతున్న అప్పన్న స్వామి

నకిలీ లైసెన్స్‌తో వాహనం నడిపిన వ్యక్తి అరెస్టు

మధురవాడ, న్యూస్‌టుడే: నకిలీ లైసెన్స్‌తో వాహనం నడిపిన వ్యక్తిని పీఎంపాలెం సీఐ కె.లక్ష్మణమూర్తి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధురవాడ ప్రాంతానికి చెందిన జి.ఎల్లయ్యరాజు మంగళవారం సాయంత్రం ద్విచక్రవాహనం నడుపుకుంటూ వస్తుండగా కారుషెడ్ కూడలి వద్ద పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.ఆర్.కె.నరిసింగరావు తనిఖీ చేశారు. అపరాధ రుసుం రాసేందుకు అతని లెసెన్స్ పరిశీలించగా నకిలీదిగా గుర్తించి పీ.ఎం.పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సావిత్రిబాయి సేవలు ఆదర్శనీయం


పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎండాడ, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎండాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, శ్రీనివాస్, దేముడు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: విద్యాబుద్ధులు నేర్పిస్తూ క్రమశిక్షణ, వ్యక్తిత్వంలో అలవాటు చేసే గురువు దైవంతో సమానమని, అలాంటి గురువు స్థానానికే వన్నె తెచ్చిన ప్రథమ మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, అదనపు ప్రధానోపాధ్యాయులు ఎ.జయప్రద పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన పూలే జయంతిలో వారు పాల్గొన్నారు.

★ మధురవాడ రిక్షాకాలనీలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల, కళాశాలలోనూ ప్రిన్సిపల్ ఎస్.రూపావతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. వైస్‌ప్రిన్సిపల్ ఎస్.వి.రమణ, ఉపాధ్యాయులు టి.రాంబాబు, పి.నిర్మలారాజ, గణేష్‌పాత్రో, ఎన్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: రేవిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ ఉపాధ్యాయునిలు బి.సూర్యకుమారి, యూ.మల్లేశ్వరి, ఎన్.సుహాసినిలను సన్మానించారు. రౌతులపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్.వి.పురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయినిలను సన్మానిస్తున్న దృశ్యం

ప్రభుత్వం దృష్టికి మత్స్యకారుల సమస్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని కోరుతూ గత ఏడు రోజులుగా మత్స్యకారులు రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించిందని, దశలవారీగా అన్నింటినీ పరిష్కరిస్తుందన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చాలాకాలం నుంచి ఉందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారన్నారు. త్వరలో ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా మత్స్యకార నాయకులతో సమావేశం ఏర్పాటు చేయించి, రిజర్వేషన్ ప్రకటన చేసే వీలుందని పేర్కొన్నారు. మత్స్యకారులు తమ ఆందోళన విరమించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు పీసీ అప్పారావు, బర్రె కొండబాబు, గంటా పాపారావు, గరికిన గౌరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


మత్స్యకారుల రిలేదీక్షలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్న అన్నాచెల్లెలు బి.దుర్గాప్రసాద్, సరస్వతీ క్యారమ్స్‌లో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల తమిళనాడు మధురైలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-14 జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీల్లో సరస్వతి కాంస్య పతకం సాధించింది. ప్రకాశం జిల్లాలో జరిగిన సబ్‌జూనియర్ మీట్‌లో స్వర్ణపతకం సాధించి ముంబయిలో జరుగుతున్న జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికైంది. జనవరి 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలకు చెల్లి సరస్వతితో పాటు దుర్గాప్రసాద్ కూడా ఎంపికయ్యాడు. వీరిద్దరిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, అదనపు ప్రధానోపాధ్యాయులు ఎ.జయప్రద, పీడీ పెంటకోట రాము తదితరులు అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు

బురదలో కూరుకుపోయిన లారీ... నిలిచిన ట్రాఫిక్

కొమ్మాది, న్యూస్‌టుడే : మధురవాడ పైవంతెన నుంచి నవోదయ రహదారి వరకు వెళ్లే మాస్టర్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా వంతెన నిర్మాణం జరుగుతోంది. దీంతో వంతెన పక్కన నుంచి తాత్కాలికంగా మట్టి రోడ్డు వేసి వాహన రాకపోకలకు అంతరాయం కలుగకుండా అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సిమెంటు బస్తాలతో వెళ్తున్న ఓ లారీ దారి మధ్యలోని బురదలో కూరుకుపోయింది. దీంతో దాదాపు మూడు గంటల సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మరో దారిలో వాహనాలను పంపించారు.


రేవళ్లపాలెం రహదారిలో కురుకుపోయిన లారీ

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

తాటితూరు(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: లక్ష్మీపురం, సింగనబందల్లోని చౌకదుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను మంత్రి గంటా ప్రతినిధి చిక్కాల విజయ్‌బాబు, మాజీ ఎంపీపీ గాడు వెంకటప్పడు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీపురం అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.5వేల నగదు, బియ్యం, నిత్యావసరాలను అందించారు. లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రహరీ నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని మంత్రి గంటా దృష్టికి తీసుకెళ్తామన్నారు. సర్పంచి కరుభుక్త జోగినాయుడు, భీమిలి మండల తెలుగుయువత అధ్యక్షుడు గాడుతాతినాయుడు, మజ్జివలస పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కనకల వెంకటరమణ, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గుడ్డాల ఎల్లయ్య పాల్గొన్నారు.


కానుకలను పంపిణీ చేస్తున్న విజయ్‌బాబు, వెంకటప్పడు, తదితరులు

చంద్రన్న బీమా బాండ్ల పంపిణీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం, సాగర్‌నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం చంద్రన్న బీమా బాండ్లను ఆరో వార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శిలు సీహెచ్.గోపి, బి.దొరబాబు, గుడ్ల లక్ష్మణరెడ్డి పర్యవేక్షణలో పంపిణీ చేశారు. తాటిచెట్లపాలెంలో ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యు.చిన్నగోపి, భువనేశ్వరికాలనీ, ముసలయ్యపాలెం ప్రాంతాల్లో జూపార్కు సలహా కమిటీ సభ్యుడు ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాండ్లను అందజేశారు.

పర్యాటక పడవ తరలింపు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ సమీప కొండ ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న పర్యాటక పడవను తరలించారు. ఇక్కడ కొండ ప్రాంతంలో హెలీ టూరిజాన్ని అందుబాటులోకి తెచ్చే క్రమంలో హెలీప్యాడ్‌ను వుడా నిర్మించిన విషయం తెలిసిందే. దీంతో హెలీప్యాడ్‌కు ఎదురుగా ఉన్న ప్రదేశంలోని పడవను వేరే ప్రాంతానికి తరలించామని వుడా ఇంజినీరింగ్ అధికారులు బుధవారం తెలిపారు.



నేరవిభాగపు ఎస్ఐగా సూరిబాబు



మధురవాడ, న్యూస్‌టుడే: పోతినమల్లయ్యపాలెం నేరవిభాగపు అదనపు ఎస్ఐగా డి.సూరిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ఎయిర్‌పోర్టు ఇమ్మిగ్రేషన్‌లో విధులు నిర్వహించారు. ఎస్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



గాజువాక సినిమాలు

కన్య: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి),** శ్రీకన్య: **2 కంట్రీస్**
లక్ష్మీకాంత్, విశేష్, అరుణ, అన్నపూర్ణ: **ఒక్క క్షణం,** లక్ష్మి: **జుమాంజీ**
మినీ మోహినీ: **జుమాంజీ,** శ్రీకన్య హెవెన్: **రాజా ది గ్రేట్**
మోహినీ (35ఎంఎం): **హలో**
మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**

గాజువాక

చెత్త బదిలీ కేంద్రం పనుల పరిశీలన

గాజువాక, న్యూస్‌టుడే: 52వ వార్డు స్వతంత్ర నగర్‌లో చెత్త బదిలీ కేంద్రంలో అభివృద్ధి పనులను బుధవారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పరిశీలించారు. పట్టణంలో పలుచోట్ల ఆయన పర్యటించారు. చెత్త బదిలీ కేంద్రంలో కంపోస్టు బెడ్లు, ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, కేంద్రాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. తడి పొడి చెత్త వినియోగం వివరాలను ఏఎంఓహెచ్ డాక్టర్ జయరాంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రై రీసోర్స్ సెంటర్, నడుపూరు గెడ్డల ఆధునికీకరణ పనులను పర్యవేక్షించారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలని, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ ఆర్. సోమన్నారాయణ ఆయా పనుల వివరాలను కమిషనర్‌కు వివరించారు. ఈఈ నాగేశ్వరరావు, ఏసీపీ శ్రీదేవి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కంపోస్టు బెడ్లను పరిశీలిస్తున్న కమిషనర్ హరినారాయణన్, జోనల్ అధికారులు

పథకాల పండగొచ్చింది...!

- ✦ నియోజకవర్గంలో 2,665 మందికి కొత్త రేషన్ కార్డులు
- ✦ 1,697 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు
- ✦ డ్వాక్రా గ్రూపులకు రూ.97 లక్షల రివాల్వింగ్ ఫండ్ మంజూరు

న్యూస్‌టుడే, గాజువాక

సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా..? అన్నట్లుగా పేద కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఎప్పటినుంచో వివిధ సంక్షేమ పథకాలపై కోటి ఆశలు పెట్టుకున్న లబ్ధిదారుల కళ్లల్లో కొత్త కాంతులు వెల్లివిరుస్తున్నాయి. ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు గాజువాక నియోజకవర్గంలో నిర్వహించే జన్మభూమి- మాఊరు అయిదో విడత కార్యక్రమంలో అర్హులకు లబ్ధిచేకూరనుంది.

గతంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర రాయితీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వారందరి దరఖాస్తుల పరిశీలన అనంతరం... అర్హులైన వారికి ప్రస్తుత జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిచేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెల్లరేషన్‌కార్డుల మంజూరు

- ✦ గాజువాక జోన్‌లో మొత్తం రేషన్‌డిపోలు- 156
- ✦ ఈ డిపోల పరిధిలోని తెల్లకార్డు దారుల సంఖ్య - 1,22,465
- ✦ కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య- 5,542
- ✦ పౌర సరఫరాల శాఖ సర్కిల్-3 అధికారులు ఎంపిక చేసిన అర్హుల సంఖ్య- 2,665
- ✦ అర్హులందరికీ ప్రస్తుతం జన్మభూమిలో కొత్తకార్డులు అందజేయనున్నారు.





డ్వాక్రా గ్రూపు సభ్యులు

పింఛన్ల పంపిణీ

- ✦ గాజువాకలో ప్రస్తుతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందుతున్న వారి సంఖ్య : 18,685
- ✦ కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య- 3,236
- ✦ పరిశీలన అనంతరం ఎంపిక చేసిన అర్హుల సంఖ్య- 1,697
- ✦ ఇందులో వృద్ధాప్య పింఛన్లు- 592
- ✦ వితంతు పింఛన్లు- 854
- ✦ దివ్యాంగ పింఛన్లు- 241
- ✦ కల్లుగీత కార్మికులు - 10
- ✦ *వీరందరికీ జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్లో పింఛన్లు పంపిణీ చేయనున్నారు.*

మరికొన్ని..

- ★ డ్వాక్రా గ్రూపు మహిళలు, స్లమ్‌లెవెల్ ఫెడరేషన్ బృందాలకు మంజూరైన రివ్వాల్వింగ్ ఫండ్ - రూ.97 లక్షలు
- ★ చంద్రన్న బీమా పథకం కింద గాజువాక జోన్‌లో మంజూరైన బాండ్లు- 83,584
- ★ కొత్తగా నమోదైన 127 స్వయం సమృద్ధి సంఘాలకు రూ.10 వేల చొప్పున రూ.21.70 లక్షలు మంజూరు చేశారు.
- ★ 24,172 గృహ పథకం కింద రుణపత్రాలు అందుకునే వారి సంఖ్య : 24,172

ప్రభుత్వ పనితీరు బాగుంది



పేద కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుబాటులోకి తేవడం బాగుంది. అయితే అనేక మందికి నేటికీ సొంతిల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. అలాంటి వారి అవసరాలను గుర్తించి పక్కా గృహ నిర్మాణ పథకాలు అమలు చేయాలి. వలస వచ్చిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

– చిన్నారావు, రిక్షాకాలనీ

అందరికీ సమన్యాయం



తెలుగుదేశం ప్రభుత్వం అందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఇప్పటికే గాజువాకలో అనారోగ్యానికి గురైన 120 కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి రూ.1.30 కోట్లు నిధులు మంజూరు చేశాం. ఇవే కాకుండా చంద్రన్న బీమా పథకం కింద 350 మందికి లబ్ధి చేకూరింది. గృహ నిర్మాణ పథకం కింద రానున్న ఏడాదిన్నరలో 6 వేల మందికి ఇళ్లు ఇవ్వాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. జన్మభూమి అయిదో విడత కార్యక్రమంలో అన్ని పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపుతాం.

–ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గాజువాక

మహిళా సంక్షేమానికి పెద్దపీట

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడం బాగుంది. బ్యాంకు లింకేజీ ద్వారా అర్హులకు రుణాలు మంజూరయ్యేలా చూడాలి. యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు ఆంక్షలు విధించి, రుణాల మంజూరుకు జాప్యం చేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమం అలాంటి సమస్యలు పరిష్కరించాలి.

– సుందరరావు, హెచ్‌బీ కాలనీ



జనసేన ఫ్లెక్సీల ధ్వంసంపై నిరసన

అగనంపూడి, న్యూస్‌టుడే: ఫార్మాసిటీ పునరావాస కాలనీలో జనసేన ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంపై ఆ పార్టీ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా కాలనీలో సుమారు 30 వరకూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. జనసేన విశాఖ సేవాదళ్ సభ్యుడు సతీష్ ఆధ్వర్యంలో గాజువాక సేవాదళ్ సభ్యులు లక్ష్మీనారాయణ, అట్టా అప్పారావు, ఎం.సన్యాసినాయుడు పవన్ కల్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ ఘనటపై జనసేన నాయకులు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

బాధితురాలికి మద్దతుగా ప్రజా సంఘాల ధర్నాలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: గిరిజన మైనర్ బదిర బాలికపై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటరావు డిమాండ్ చేశారు. బుధవారం కూర్మన్నపాలెం అంబేడ్కర్ కూడలిలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ మహిళా సమాఖ్య నగర గౌరవ అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి, చింతయ్య, పుల్‌జాన్, సాంబారి, తుఫాన్‌కుమార్, విజయలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. బదిర బాలికను ప్రభుత్వమే ఆదుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు కోరారు. బుధవారం వీసెజ్ ప్రధాన గేటువద్ద ఐద్వా, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంయుక్తాధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మాజీ గిరిజన శాఖా మాత్యులు పసుపులేటి బాలరాజు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సోమ మద్దతు తెలిపారు. ఐద్వా నాయకులు వేణు, సత్యవతి, మంగవేషి, ఎన్‌పీఆర్డీ నాయకులు నూకప్పారావు తదితరులు పాల్గొన్నారు. అత్యాచార ఘటనపై మాజీ మంత్రి పి.బాలరాజు సంఘటనకు సంబంధించిన వివరాలు హెబీఎల్ పరిశ్రమ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, ముత్యాలు, రామచంద్రరావు, సతీశ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



కూర్మన్నపాలెం అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న వెంకటరావు

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ పోటీలు బుధవారం పోలీసు బ్యారెక్సు మైదానం, ఇందిరాప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలలో ప్రారంభమయ్యాయి. పోటీలను ఒలింపియన్ ఎం.వి. మాణిక్యాలు, ఎ.పి.ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణలు ప్రారంభించారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లలో కడప 2-0 గోల్స్‌తో చిత్తూరుపై, ప్రకాశం 3-0 గోల్స్‌తో పశ్చిమగోదావరి జట్టుపై, విశాఖ 4-0 గోల్స్‌తో అనంతపురము జట్లపై గెలుపొందాయి. కర్నూలు, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం

గాజువాక, పెదగంట్యాడ న్యూస్‌టుడే: మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయమని తెదేపా 63వ వార్డు అధికార ప్రతినిధి నెల్లి సాధూరావు అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు బుధవారం కణితిరోడ్డు కూడలిలో నిర్వహించారు. తెదేపా, ఇతర సంఘాల నాయకులు జి.వాసు, ఎండీ ముర్తజ, సరోజిని, చెరుకూరి నాగేశ్వరరావు, ప్రసాద గాంధీ, శివ పాల్గొన్నారు. పెదగంట్యాడలో నవ్య చేతన మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మీ మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు స్టీల్ కంచాలు పంపిణీ చేశారు. అఖిల పక్ష నాయకులు హేమలత, దేవన్‌రెడ్డి, జ్వాల, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



పెదగంట్యాడలో నవ్య చేతన మహిళా సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

గాజువాక

నేడు 60, 61వ వార్డుల జన్మభూమి

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: గాజువాక జోనల్ కార్యాలయం వద్ద గురువారం 60, 61వ వార్డులకు జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించనున్నట్లు జీవీఎంసీ జోనల్ కమిషనర్ సోమన్నారాయణ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. అర్హులకు రేషన్ కార్డులు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, డ్వాక్రా గ్రూపులకు రుణ పత్రాలు అందజేస్తామని చెప్పారు.

భూ బాధితుల పట్టాలకు గుర్తింపు: ఎమ్మెల్యే పల్లా

■ 63, 64 వార్డుల్లో జన్మభూమి ■ అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక హౌస్ కమిటీ భూ బాధితులు జీవో నంబరు-301 కింద పొందిన పట్టాలకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఐదేళ్ల కాల పరిమితిని సడలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గాజువాక 63, 64 వార్డులకు సంబంధించి 'జన్మభూమి-మాఊరు' గ్రామసభ బుధవారం గాజువాక ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. తొలుత జెడ్సీఆర్. సోమన్నారాయణ అధ్యక్షత వహించి ప్రభుత్వ సందేశం చదివి వినిపించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం 30 ఏళ్ల నాటి భూసమస్యకు పరిష్కారం చూపిందన్నారు. లబ్ధిదారులందరికీ పట్టాలపై సంపూర్ణ హక్కులు ఉంటాయని, అపోహలు విడనాడాలన్నారు. మూడున్నరేళ్ల పాలనలో రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. జీవీఎంసీ ప్రత్యేకాధికారి సకలారెడ్డి, గాజువాక తహసీల్దార్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీను, ఎండీ రఫీ, తెదేపా నగర నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, పప్పు రాజారావు, విజయకుమార్, వార్డు అధ్యక్ష కార్యదర్శులు జి.వాసు, ముర్తజ, రంగాయాదవ్‌లు ఆయా వార్డుల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.




ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా, వివిధ శాఖల అధికారులు, గ్రామసభకు హాజరైన ప్రజలు

సభలో గందర గోళం..

సభలో ముందుగా మైకు అందుకున్న మాజీ కౌన్సిలర్, వైకాపా నాయకులు పల్లా చినతల్లి, పెంటారావులు మాట్లాడుతూ.. 'తెదేపాకు ఇదే చివరి జన్మభూమి అని, వార్డులో ఒక్క అభివృద్ధి జరగలేదని అనడంతో తెలుగు మహిళలు సిగటాపు సుజాత, అరుణకుమారి, ప్రభావతి, జిల్లా సభ్యులు అత్తిలి అప్పారావు, డి.సీతారాం తీవ్ర అభ్యంతరం తెలపడంతో కొంతసేపు గందరగోళం చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఘర్షణ పడడంతో పోలీసులు జోక్యం చేసుకుని సర్ది చెప్పారు. ఎమ్మెల్యే ఆందోళనకారులకు చురకలంటించారు. ఇది రాజకీయ వేదిక కాదని, నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వొచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద జనాలు దరఖాస్తులు అందించడానికి పోటీ పడ్డారు.

'జన్మభూమి-మాఊరు'పై అవగాహనకు కృషి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రంగవల్లుల పోటీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జెడ్సీ సోమన్నారాయణ అన్నారు. బుధవారం అక్కిరెడ్డిపాలెంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి సోమన్నారాయణ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు రాజేశ్, రోహిణి, జీవీఎంసీ అధికారులు శంకరరావు, చంద్రశేఖర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలు.. ఆనంద వేడుకలు

గాజువాక: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం గాజువాకలో పలువార్డుల్లో ఆరోగ్య శిబిరాలు, ఆనంద వేడుకల పేరిట ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గాజువాక, పెదగంట్యాడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేసి పేదలకు మందులు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు సీతారాం, వాసు, రఫీ, తెలుగు మహిళలు పాల్గొన్నారు. జీవీఎంసీ విభాగాల అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఉత్సాహంగా జన్మభూమి ఆటలు

ఆటోనగర్, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా తుంగ్లాంలో బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. జన్మభూమి వార్డు ఇన్‌ఛార్జి ఇంజినీరింగు విభాగం ఏఈ సుమిత్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటలు, డ్యాన్సు, మహిళలకు మ్యూజికల్ ఛైర్ వంటి పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొమ్మిది రోజులపాటు వార్డుల్లో చదరంగం, ఖోఖో, తాడాట, బొంగరం, క్యారమ్స్, ఉప్పలకుప్ప, పరుగు పందెం వంటి సంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు యూసీడీ విభాగం ఏపీడీ జన్మభూమి నోడల్ అధికారి సీహెచ్ శాంతకుమారి తెలిపారు. గ్రామస్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. తెదేపా నాయకులు కాకి గోవిందరెడ్డి ఏర్పాట్లను సమీక్షించారు.

అగనంపూడి: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పెదమడక కాలనీలో మహిళలకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. నడక కుర్చీ పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. టీమ్ లీడర్ బి.మీనా, ఈఈ నాగేశ్వరరావు విజేతలను ఎంపిక చేశారు. జన్మభూమి గ్రామసభలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.




ఆటోనగర్, అగనంపూడిలో జన్మభూమి ఆటలాడుతున్న విద్యార్థులు, మహిళలు

ఘనంగా గోదా, రంగనాథుల వేడుక

బీసీరోడ్డు (గాజువాక), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా గాజువాకలో పలు ఆలయాల్లో తిరుప్పావై పాశుర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాత గాజువాక వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు, పాశుర వేడుక జరిగింది. గోదా, రంగనాథులకు ఆలయ పురోహితుడు రంగనాథం ఆధ్వర్యంలో దీపారాధన, అర్చనలు చేశారు. దయాల్‌నగర్ కొండపై వెలసిన కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ పురోహితులు సంప్రదాయ పూజలు జరిపారు. దీపారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సహస్ర దీపాలంకరణ

ఆటోనగర్, న్యూస్‌టుడే: గ్రీన్‌సిటీ వైభవ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నుంచి ఆలయ ఆవరణలో సహస్ర దీపాలంకరణ, స్వామివారికి ఊంజల్ సేవలు ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. గురువారం ఉదయం స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వేంకటేశ్వర స్వామి తిరువీధి ఉత్సవం



ఉక్కునగరం వీధుల్లో శ్రీవారి ఊరేగింపులో భక్తులు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: సెక్టారు-1లో వెలసిన వేంకటేశ్వర ఆలయంలో బుధవారం తిరువీధి ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు భక్తులచే ప్రత్యేక దీపారాధన చేయించారు. సాయంత్రం 3 గంటల నుంచి ఆలయం నుంచి బయలుదేరి ఉక్కునగరంలోని పలు వీధుల గుండా ఉత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కృష్ణమాచార్యులు, భావనారాయణలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముత్యాలనాయుడు కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న తెదేపా నాయకులు

చంద్రన్న బీమా సాయం పంపిణీ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: మిండి గ్రామంలో అనారోగ్యంతో ఎ.ముత్యాలనాయుడు సోమవారం మృతి చెందాడు. బుధవారం తెదేపా నాయకుల సమక్షంలో రూ.5 వేల నగదును బీమా ప్రతినిధులు ముత్యాలనాయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగతా సొమ్ము త్వరితగతిన బాధిత కుటుంబ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని బీమా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈటి శ్రీను, తెదేపా నాయకులు రాజేశ్, నిర్మలాకుమారి, రోహిణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి'

ఉక్కునగరం, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు అన్నారు. ఉక్కునగరం సెక్టారు-8లోని సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా విభాగాల్లోని అధికారులతో చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని ఆయన కోరారు. సింహాద్రి, నాగేశ్వరరావు, అప్పారావు, జి.నరేంద్ర, సత్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లెనిన్‌బాబు



డీఈ శివరామకృష్ణకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వినతిపత్రం అందజేత

ఆటోనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భోజన విరామ సమయ నిరసన కార్యక్రమం నిర్వహించారు. చట్టివానిపాలెం 220 కేవీ ఉపకేంద్రం ఆవరణలో ఒప్పంద ఉద్యోగులు ధర్నా చేశారు. అనంతరం ఐక్య వేదిక సభ్యులు డివిజనల్ ఇంజినీర్ శివరామకృష్ణని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సమాన పనికి సమాన వేతనం కోరుతూ కార్మికులు జనవరి 27 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

యువజనోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

శ్రీనగర్ (గాజువాక), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించాలని టీఎస్సార్ టీబీకే కళాశాల ఛైర్మన్ టి.బలరామకృష్ణ అన్నారు. ఏయూ ఎన్ఎస్ఎస్ విభాగం యువజనోత్సవంలో బృంద నాట్యంలో జిల్లా స్థాయిలో ప్రథమ, యూనివర్సిటీ స్థాయిలో తృతీయ స్థానం పొందిన విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ ఎస్.విష్ణువర్ధన్‌రావు, వైస్ ప్రిన్సిపల్ సుభాషిని, పీడీ సింహాద్రి నాయుడు, పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ బలరామకృష్ణ తదితరులు

విశాఖ తూర్పు

5న 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం' కార్యక్రమాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య నాగేశ్వరరావు తెలిపారు. 0891 2844455 నెంబరుకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల మధ్య ఫోన్‌చేసి సమస్యలు తెలపవచ్చని ఆయన కోరారు.

'మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జిల్లా వాడబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బడే నర్సింగారావు కోరారు. ఇప్పటికే 16 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మత్స్యకారులను ఎస్సీ, ఎస్టీలుగా పరిగణిస్తున్నారని, కానీ మనరాష్ట్రంలో మాత్రం బీసీ జాబితాలో ఉంచారన్నారు.

కొత్త కార్డుల లబ్ధిదారులకూ
చంద్రన్న సరుకులు

పౌర సరఫరాల శాఖ సర్కిల్-2 అధికారి ఎం.వి.ప్రసాద్



సర్కిల్-2 కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న తెల్లరేషన్‌కార్డులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో అర్హులకు తెల్లరేషన్‌కార్డులు



అందజేస్తున్నారు. ఇలా కార్డులు తీసుకుంటున్న లబ్ధిదారులు చంద్రన్న సంక్రాంతి సరుకులను ఉచితంగా పొందవచ్చునని పౌర సరఫరాల శాఖ సర్కిల్-2 అధికారి ఎం.వి.ప్రసాద్ తెలిపారు.



ఆయన 'న్యూస్‌టుడే'కి పలు విషయాలను వెల్లడించారు. కొత్తరేషన్ కార్డులకోసం దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఎంతమందికి అందజేస్తున్నారన్న విషయాలను ఆయన తెలిపారు.

✦ కొత్త రేషన్‌కార్డుల కోసం సర్కిల్-2 పరిధిలో మొత్తం 6,322 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన 3,396 మందికి కార్డులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకి ఈనెల 11వ తేదీలోపల ఆయా వార్డుల జన్మభూమి కార్యక్రమాల్లో కార్డులు అందజేయనున్నారు. వీరు ఉచితంగా ఆరు రకాలైన రూ. 227 విలువ చేసే చంద్రన్న సంక్రాంతి సరుకులు పొందవచ్చు. ✦ చంద్రన్న సంక్రాంతి కానుకల పేరిట శనగపప్పు అరకేజీ, కందిపప్పు అరకేజీ, బెల్లం(డబ్బా)1/2కేజీ, గోధుమపిండి కేజీ, నెయ్యి వంద గ్రాములు, పామాయిల్ అర లీటరు అందజేస్తున్నారు.

✦ సర్కిల్-2 పరిధిలో మొత్తం 150 డిపోలు ఉన్నాయి. కొత్తకార్డులతో కలిపి మొత్తం 1,28,898 కార్డులున్నాయి. అన్నపూర్ణ కార్డులు 101, అంత్యోదయ కార్డులు 2,147 ఉన్నాయి.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సన్మాన కార్యక్రమంలో వీసీ నాగేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ప్రజాకవి జయరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 186వ జయంతిని బుధవారం డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.కె.వి.కృష్ణారావు అధ్యక్షత వహించారు. పలువురు అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.చంద్రశేఖర్, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.భీమేశ్వరరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు: సావిత్రీబాయి పూలే చేసిన సేవలు నిరుపమానమైనవని ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు అన్నారు. చినవాల్తేరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం సాయంత్రం మున్సిపల్ ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. 20 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాల్ ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు రవిసిద్ధార్థ, తుమ్మిడి రామ్‌కుమార్, పూర్వ ఆచార్యులు ప్రసాదరావు పాల్గొన్నారు.

★ చినవాల్తేరు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే విగ్రహానికి పాఠశాల హెచ్.ఎం జి.కృష్ణవేణి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుత్తేదారు రమేష్, వినియోగదారుల ఫోరం ప్రతినిధి హేతు ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాక్షినగర్: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం నగర శివారు ప్రాంతాలలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

★ తోటగరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలికా విద్య కోసం ఆమె చేసిన కృషిని ప్రధానోపాధ్యాయులు డానియల్‌కుమార్, రంజని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలాపనలు ఆకట్టుకున్నాయి.

★ పెదగదిలి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రవికాంత్, భానుమతి పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

★ తహసిల్దారు కార్యాలయం పక్కన గల పుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ రవికుమార్ బహుమతులు అందించారు.

★ విశాఖవ్యాలీ పాఠశాలలో విద్యార్థులకు పరుగుపందెం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రిన్సిపల్ వల్లీస్‌నాథ్ బహుమతులు అందించారు.

ఏయూ ప్రాంగణం : మహిళా అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు, తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఏయూలో బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య ఉమామహేశ్వరరావు.. పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

★ వైఎస్సార్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతారావు, నాయకులు మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8న ముగ్గుల పోటీలు



బూత్‌కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వైకాపా ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం 9 గంటలకు కృష్ణ కళాశాల సమీపంలో సంక్రాంతి సంబరాలు పేరిట మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నగర కార్యదర్శి మొల్లి అప్పారావు అన్నారు. బుధవారం మద్దిలపాలెంలో ఉన్న పార్టీ కార్యాలయంలో వార్డు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గాజువాకలో ఇటీవలే పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న 21మంది బూత్‌కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ గుడ్ల గణేష్‌రెడ్డి, నాయకులు పీతల మూర్తియాదవ్, పెసల శ్రీను అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించే క్రీడాకారులకు ప్రభుత్వపరంగా అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయస్థాయి టార్గెట్ బాల్ విజేతలను బుధవారం మంత్రి అభినందించారు. టార్గెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో నాలుగు సార్లు రాష్ట్ర జట్లు విజయం సాధించాయన్నారు. త్వరలో విశాఖ వేదికగా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు.



టార్గెట్ బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

'సీపీఎంకు తీరని లోటు'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రజానాట్య మండలి, ప్రజా ఉద్యమాలు, ఏయూ ఉద్యోగుల సంఘంలో కీలకపాత్ర పోషించిన కె.సుబ్బారావు (63) మృతి సీపీఎంకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు సి.హెచ్.నర్సింగరావు అన్నారు. బుధవారం శివాజీపాలెం- రాజీవ్‌నగర్‌లో సుబ్బారావు నివాసం వద్ద కుటుంబ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. పద్మనాభరాజు, బి.గంగారావు, ఆర్వేఎస్వీ కుమార్, పి.మణి, ఏయూ వివిధ సంఘాల నాయకులు, ఏయూ ఉద్యోగులు, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



సుబ్బారావు సంస్మరణ సభలో మాట్లాడుతున్న సి.హెచ్.నర్సింగరావు

ప్రతిభను వెలికితీసే జుపైర్ జాతర



సదస్సులో మాట్లాడుతున్న ఆచార్య సుదర్శనరావు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: కామర్స్ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ కళాశాలలో జుపైర్ -2018 సదస్సును నిర్వహించారు. బుదవారం ఉదయం ఈ సదస్సును ఏయూ డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్ ఆచార్య జి.సుదర్శనరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరంతర కృషి, సానుకూల దృక్పథం, అనుభవజ్ఞుల మార్గదర్శనంలో యువతరం అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జి.వి.పి. అధ్యక్షులు ఎ.ఎస్.ఎన్. ప్రసాద్, యాజమాన్య ప్రతినిధులు ఆచార్య దక్షిణామూర్తి, ఆచార్య శ్రీనివాసరావు, ఆచార్య సోమరాజు, ఆచార్య ప్రగడ రాజగణపతి, ఆచార్య పి.వి. శర్మ, ప్రిన్సిపల్ ఆచార్య కె.వి.సూర్యనారాయణరాజులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలలకు చెందిన కామర్స్ విద్యార్థులకు వ్యాపార ప్రకటనలకు సంబంధించి యాడ్-మాడ్, అపరాధ పరిశోధక బృందం దర్యాప్తు, ఒక్క నిమిషం చక్కగా మాట్లాడటం, మెలోడియస్ బాండ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో సి.ఎ. వి. ఆర్.కె.ఎస్.శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీ, సి.ఎ. కోర్సుల్లో అవకాశాలు శ్రమ, స్వయంకృషితోనే సాధ్యమని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కామర్స్ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ రామచంద్రాచార్యులు పర్యవేక్షించారు.

సంక్షేమ ఫలాలు అందించేందుకు జన్మభూమి

ఎం.వి.పి.కాలనీ: సంక్షేమ పథకాలను నిరుపేదలకు చేరువ చేసేందుకు జన్మభూమి - మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని, దీన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్మీడియట్ ప్రాంతీయ అధికారి నగేష్‌కుమార్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.వి.ఎస్.పాత్రుడు అన్నారు. బుధవారం సాయంత్రం ఎంవీపీకాలనీ ఎ.ఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాలలో జన్మభూమి అవగాహన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఎంవీపీకాలనీలోని పలు ప్రాంతాల్లో జన్మభూమి ఆవశ్యకతను ప్రచారం చేశారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ విలాసమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ నారాయణలు మహిళా సాధికారతపై మాట్లాడారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు నగేష్‌కుమార్, పాత్రుడు తదితరులు

విశాఖ తూర్పు

సంక్రాంతి చంద్రన్న కానుకలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రేషన్ షాపుల్లో ఇస్తోన్న చంద్రన్న సంక్రాంతి కానుకలు అందుకోవడానికి కార్డుదారులు బారులు తీరుతున్నారు. పెదవాల్తేరు బజారు వీధిలో బుధవారం సాయంత్రం పెద్దఎత్తున జనాలు హాజరై కానుకలు తీసుకెళ్లారు. అయితే బయోమెట్రిక్ మొరాయించడంతో కొంత మంది ఇబ్బంది పడక తప్పలేదు..

కోలాట కళ... చిన్నారుల భళా

ప్రాచీన కళలు అడుగంటిపోతున్న నేపథ్యంలో వాటిని వెలుగులోకి తేవడానికి తితిదే చర్యలు చేపట్టింది. రేపటి తరంలో ఆ కళల పట్ల అనురక్తిని రేకెత్తించి.. శిక్షణ ఇవ్వడం ద్వారా పూర్వవైభవం తేవడానికి ప్రణాళికలు రూపొందించింది. ఇందులో ప్రధానంగా స్వామివారి ఊరేగింపులో కోలాటం ప్రదర్శన నిర్వహిస్తుంటారు. శరీరం అలసిపోయే వరకూ హరినామ స్మరణచేసేలా కోలాటం నృత్యాలు సాగుతుంటాయి. అలా సందడిగా సాగే ఈ క్రీడను పశ్చిమగోదావరి జిల్లా యువత నేర్చుకుని రాష్ట్రంలోని పలు జిల్లాలు తిరుగుతూ ప్రదర్శన ఇస్తున్నారు. ఇటీవల నగరంలోని కిర్లంపూడి లేఅవుట్‌లో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని లలితా త్రిపుర సుందరి ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి లక్ష్మణస్వామి సహకారంతో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, పెదవాల్తేరు


కోలాటం చేస్తున్న బాలికలు

మరిన్ని మెరుగులు..

గతంలో కోలాటం ఒకే రంగు చీరలు కొట్టుకొని హరినామ స్మరణ చేస్తూ ప్రదర్శన నిర్వహించేవారు. వీటికి ఇటీవల మెరుగులు దిద్దారు. కూచిపూడి, భరతనాట్యంలా అలంకరణకు ప్రాధాన్యం ఇచ్చారు. నడుముకు వడ్డాణం, కంఠాభరణాలు, మేకప్ వేసుకొని కోలాట నృత్యాలు చేస్తున్నారు. కోలాటానికి నృత్యాన్ని కూడా జతచేస్తున్నారు. వాయిద్యాలను ఉపయోగించి సరికొత్తగా వాటిని ప్రదర్శిస్తున్నారు.

ఆనందంగా చేస్తాం...

కోలాటం దేవుని కోసం చేస్తున్నాం. అందుకే దానిలో మాకు చాలా ఆనందం ఉంటుంది. మూడు నెలలుగా ఈ కళలో శిక్షణ పొందుతున్నాం. మేమంతా 8, 9 తరగతులు చదువుతున్నాం. సెలవుల సమయాల్లో బయటి జిల్లాలకు వెళ్లి ప్రదర్శనలు ఇస్తుంటాం. ఈ కళ వల్ల సమన్వయంతో పనిచేయడం, బృందంతో కలిసిపోవడం నేర్చుకుంటాం.

– కోలాటం చిన్నారులు



10 నుంచి 14 ఏళ్ల పిల్లలే

ద్వారకా తిరుమల పరిసర ప్రాంతాల్లో గల పల్లెటూళ్లలో ఈ కళను నేర్చుకునేవారు ప్రతీ గ్రామంలోనూ ఉంటున్నారు. 10 నుంచి 14 సంవత్సరాల వయసుండే బాలికలు అక్కడ నిత్యం కోలాటం అభ్యసిస్తున్నారు. వీరికి ఉచితంగా శిక్షణ ఇచ్చి తిరుపతి బ్రహ్మోత్సవాలు, స్వామి కల్యాణాల్లో కోలాటం ప్రదర్శన చేయిస్తున్నారు. దేవుడికి సేవ చేయడంతో పాటు శరీరానికి కూడా మంచి వ్యాయామంగా ఈ కళను పరిగణిస్తున్నారు. 30 నుంచి 50 మంది బాలికలను ఒక బృందంగా చేసి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు.

60 బృందాలకు శిక్షణ ఇచ్చా..



నేను 2000 సంవత్సరం నుంచి కోలాటంలో శిక్షణ ఇస్తున్నాను. ఇప్పటి వరకూ 60 బృందాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చాను. 15 నిమిషాల పాటు కోలాటం చేస్తే 45 నిమిషాలు వ్యాయామం చేసినంత ఫలితం దక్కుతుంది. దీని వల్ల ఓ ప్రాచీన కళను నేటి యువతకు పరిచయం చేసినట్టు కూడా ఉంటుంది.

– సత్తార్, కోలాటం గురువు

భక్తిశ్రద్ధలతో దీపారాధన

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంవీపీకాలనీ సెక్టారు-6లోని వేంకటేశ్వరస్వామి, ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని 19వ పాశుర విన్నపం జరిగింది. గురువారం ఆలయంలో వేంకటేశ్వరస్వామికి నవనీత సేవ ఉంటుందని, భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ కార్యదర్శి కె.వి.ప్రసాదరావు కోరారు.


దీపారాధనలో పాల్గొన్న భక్తులు

పనిచేయని ఈ- పాస్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: నగర శివారులోని 1, 2, 3, 6 వార్డుల పరిధిలోని రేషన్ డిపోలలో రెండురోజులుగా ఈ-పాస్ యంత్రాలు మొరాయించడంతో రేషన్ సరకుల కోసం జనాలు పడిగాపులు కాశారు. ఉదయం 8 గంటలకు, సాయంత్రం 5 గంటల వరకూ రేషన్ డిపోలు తెరుస్తుండగా ఉదయం 6 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ వరుసలో నిల్చున్నవారు అధికంగా కనిపించారు. జనవరి నెల రేషన్ సరకులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు ఇస్తుండడంతో జనాలు అధికసంఖ్యలో రేషన్‌డిపోలకు వస్తున్నారు. కానీ రెండు రోజులుగా ఈ పాస్ యంత్రాలు మొరాయించటంతో వారు అసహనానికి గురవుతున్నారు. రేషన్‌కు వేరుగా, చంద్రన్న కానుకకు వేరుగా వేలిముద్రలు తీసుకుంటుండడంతో మరీ ఆలస్యమవుతోంది. కనీసం గురువారం నుంచైనా సాంకేతిక సమస్యలు తొలగించి సరకులు వేగంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.


పెదగదిలి రేషన్ డిపో వద్ద జనాల పడిగాపులు

భూగర్భ మురుగుకాల్వ లీకులతో అవస్థ



విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఆరోవార్డు పరిధిలోని జోడుగుళ్లపాలెంలో భూగర్భ మురుగుకాల్వ నుంచి నీరు లీకవుతుండడంతో స్థానికుల అవస్థలు ఇన్నీ అన్నీ కావు. జోడుగుళ్లపాలెం, విశాలాక్షినగర్‌లలో ఈ సమస్య అధికంగా ఉంది. దీనినుంచి వస్తోన్న దుర్వాసన భరించలేక తల తిరిగిపోతోందని, వాంతులు అవుతున్నాయని, ఆహారం రుచించటం లేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగేంద్రస్వామి ఆలయం వద్ద ఉన్న భూగర్భ మురుగునీటి శుద్ధి కేంద్రం తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శివారు ప్రాంతాలనుంచి వస్తోన్న నీటిని యథాతథంగా సముద్రంలోకి వదిలేస్తుండడంతో ప్రవాహంలా సముద్రంలోకి కలుస్తోందని, ఆవైపు వాకింగ్‌కు వచ్చేవారు ఈ దుర్వాసనను భరించలేకపోతున్నారని నడకసంఘం ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జోడుగుళ్లపాలెం ఓ ఇంటిముందు లీకవుతున్న భూగర్భడ్రైనేజీ

సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌ల ఫలితాలు

తగరపువలస: సౌత్‌జోన్ అంతర్ విశ్వ విద్యాలయాల క్రికెట్ టోర్నీ తొలిమ్యాచ్‌లో కన్నూర్ (కేరళ) వర్సిటీ జట్టుపై పాండిచ్చేరి జట్టు మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కన్నూర్ జట్టు 104 పరుగులకు ఆలౌట్ అయింది. పాండిచ్చేరి బౌలర్లు విఘ్నేశ్, సంజీవ్ చెరో నాలుగేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పాండిచ్చేరి జట్టు ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సంతోష్ 47 పరుగులు చేశాడు.

★ మరో మ్యాచ్‌లో ఎక్కేడీ విశ్వవిద్యాలయం జట్టు 8 వికెట్ల తేడాతో వెల్‌టెక్ వర్సిటీపై విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌లలో యూనివర్సిటీ ఆఫ్ కేరళ జట్టు ఎంఎస్ వర్సిటీ జట్టుపై 24 పరుగుల తేడాతో నెగ్గగా, ఎస్వీ యూనివర్సిటీ జట్టు 6 వికెట్ల తేడాతో మణిపాల్‌పై, భారతీయర్ వర్సిటీ జట్టు 36 పరుగుల తేడాతో క్రైస్ట్ వర్సిటీ జట్టుపై గెలుపొందాయి.

బాలుడు అదృశ్యం

ఆరిలోవ, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదని ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు అందింది. మూడో వార్డు పరిధిలోని క్రాంతినగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మి కుమారుడు ఎస్. సతీష్ (10) పెదగదిలిలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా, ఎలాంటి ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బాలరాజు దర్యాప్తు చేస్తున్నారు.


సతీష్

విశాఖ ఉత్తరం

5న 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం' కార్యక్రమాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య నాగేశ్వరరావు తెలిపారు. 0891 2844455 నెంబరుకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల మధ్య ఫోన్‌చేసి సమస్యలు తెలపవచ్చని ఆయన కోరారు.

సాంకేతిక సమస్యలు..
పింఛన్ల పంపిణీ శాపాలు

మాధవధార, న్యూస్‌టుడే: ఎటువంటి ఆసరా లేని వృద్ధులకు, కదల్లేని వికలాంగులకు, వితంతువులకు ప్రతి నెలా 1వ తేదీన కచ్చితంగా పింఛన్ అందజేయటమే ప్రభుత్వ ధ్యేయం. దీనికి సంబంధించి నూతన విధానాలను రూపొందించి అధునాతన పరిజ్ఞానంతో పరికరాల్ని అందుబాటులో ఉంచినా ప్రతి నెలా సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉన్నాయి. కొన్ని కేంద్రాల్లో సర్వర్‌డౌన్, ఈ పోస్ యంత్రాలు ఛార్జింగ్ లేకపోవడం, వేలి ముద్రలు సక్రమంగా పడకపోవడం వివిధ సమస్యలతో లబ్ధిదారులు సక్రమంగా పింఛన్లు అందుకోలేకపోతున్నారు. ప్రతి రోజు పింఛన్ల కోసం వార్డు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మాధవవధార, మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లో గత మూడు రోజులుగా పింఛన్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సాంకేతిక సమస్యల కారణం వల్లనే జాప్యం జరుగుతుందని సిబ్బంది చెబుతుండటంతో, లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మాధవధార కేంద్రంలో ఇంకా పంపిణీ ప్రారంభం కాలేదు. మర్రిపాలెంలో ప్రారంభమైనప్పటికీ సమస్యలతో ఆలస్యమవుతోంది. తక్షణమే అధికారులు స్పందించి సర్వర్ సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులందరికీ సక్రమంగా పింఛన్లు అందేలా తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఈ-పోస్ యంత్రం ఛార్జింగ్ లేకపోవడంతో మర్రిపాలెం వార్డు కార్యాలయంలో పింఛన్ కోసం వేచి ఉన్న లబ్ధిదారులు

ఐరిస్ యంత్రాలు లేక ఇక్కట్లు

వేలిముద్రలు పడని లబ్ధిదారులకు ఐరిస్ ద్వారా కంటి రెప్పలను తీసుకుని పింఛన్లు ఇచ్చేందుకు అవకాశం ఉంది. గత ఏడు నెలలుగా పింఛన్లు పంపిణీ చేస్తున్న యూసీడీ సిబ్బంది వద్ద ఐరిస్ యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో, చాలా మంది వృద్ధులు వేలిముద్రలు పడక పింఛన్లు పొందలేకపోతున్నారు. ప్రతి నెలా లబ్ధిదారులు కార్యాలయానికి వస్తున్నప్పటికీ వారి వేలిముద్రలు సక్రమంగా పడటం లేదని వారికి పింఛను ఇవ్వడం లేదు. దీంతో గత రెండు నెలలుగా పింఛన్ల కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 40 శాతం మంది వేలిముద్రలు సక్రమంగా పడనివారే ఉన్నారు. అటువంటి వారికి ఐరిస్ యంత్రాల ద్వారా పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. యంత్రాలు లేకపోవడంతో వారు పింఛన్లు పొందలేకపోతున్నారు. వరసగా మూడు నెలల పాటు పింఛన్ తీసుకోకపోతే వారి పింఛన్లు రద్దయ్యే అవకాశం ఉండటంతో పలువురు వృద్ధులు ఆందోళన చెందుతున్నారు.

ఒకటో తేదీ నుంచి పడిగాపులు కాస్తున్నా..

సోమవారం ఉదయం నుంచి మాధవధారలో పింఛన్లు పంపిణీ చేసే కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. ఎవ్వరూ రావడం లేదు. ఐదో తేదీ వరకు ఇస్తారని చెప్పారు. ఇప్పటికి మూడు రోజులు గడిచిపోయాయి. ఇప్పటి వరకు పింఛన్ల పంపిణీ ప్రారంభించలేదు. నాతో పాటు ప్రతి రోజూ 100 మందికి పైగా పింఛన్ల కోసం తిరుగుతున్నాం.

–పి.నరసమ్మ, మాధవధార

సమాధానం చెప్పేవారే లేరు

పింఛన్ కోసం మూడు రోజుల పాటు తిరుగుతున్నాను. పట్టించుకునేవారు లేరు. సమాధానం చెప్పేవారు లేదు. ఆటో ఖర్చులకు తోడు, ఇంట్లో పని కూడా మానుకోవాల్సి వచ్చింది. తక్షణమే అధికారులు పింఛను ఇచ్చేలా తగుచర్యలు తీసుకోవాలి.

–ఆర్.పార్వతీ, అంబేడ్కర్‌కాలనీ

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : తల్లిదండ్రులు కలిసి ఉండటం లేదన్న మనస్థాపంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కైలాసపురం శాంతినగర్ ప్రాంతానికి చెందిన ఇంటి అరుణ అనే మహిళకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం. అరుణకు, భర్త శ్రీనివాస్‌కు మధ్య మనస్పర్థలు రావడంతో చాలా ఏళ్లుగా వేరేగా ఉంటున్నారు. అరుణ తన ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటోంది. పెద్ద కుమార్తె జయదుర్గ టైలరింగ్ నేర్చుకొని ఓ వ్యక్తి వద్ద పనిచేస్తోంది. తల్లిదండ్రులు వేర్వేరుగా ఉండడం ఆమెకు నచ్చేది కాదు. ఈ విషయాన్ని తల్లికి చాలాసార్లు చెప్పి బాధపడేది. బుధవారం ఉదయం తల్లి రైల్వేన్యూకాలనీలో నివాసం ఉంటున్న కుమారుని ఇంటికి వెళ్లింది. చిన్న కుమార్తె హేమలత సరుకులు తేవడానికని బయటకు వెళ్లింది. ఈ నేపథ్యంలో జయదుర్గ(22) తల్లిదండ్రులు కలిసి ఉండడం లేదన్న మనస్థాపంతో ఇంట్లో తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటికి వచ్చిన హేమలత చూసి పెద్దగా కేకలు వేసింది. విషయం తెలిసి వచ్చిన తల్లి అరుణ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా జయదుర్గ రాసినట్లుగా భావిస్తున్న ఓ లేఖను కంచరపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లేఖలో జయదుర్గ తన ఆత్మహత్యకు ఎవ్వరూ కారణం కాదని, తన తల్లిదండ్రులు విడివిడిగా ఉండడం తనను కలిచివేసిందని, తల్లిని క్షమించమని ఆమె పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న జయదుర్గ

రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగిని మృతి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : రోడ్డు మీద నడిచి వెళుతున్న ఓ రైల్వే ఉద్యోగినిని వేగంగా వెళుతున్న టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన సనపల అమ్మాజీ(52) అనే మహిళ రైల్వేలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. పైడిమాంబ కాలనీ సమీపంలోని డీజిల్ లోక్‌షెడ్డులో ఆమె పని. బుధవారం సాయంత్రం విధి నిర్వహణలో ఉండగా ఆరోగ్యం కాస్త బాగాలేదని అనిపించి లోకోషెడ్డు సమీపంలో ఉన్న రైల్వే ఆరోగ్య కేంద్రానికి బయల్దేరింది. ఈ సందర్భంగా వెనుక నుంచి వేగంగా వెళుతున్న టాటా ఏస్ వాహనం అదుపు తప్పి ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన ఆమెను సహచరులు మొదట రైల్వే ఆసుపత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హెచ్.సి. సత్యనారాయణ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన మౌనిక నృత్యం

మురళీనగర్, న్యూస్‌టుడే : నేపాల్‌లో గత నెల 24న జరిగిన ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్‌లో నృత్యభారతి అవార్డు పొందిన వి.మౌనికను వాకర్స్ సభ్యులు అభినందించారు. 12 దేశాల నుంచి 240 మంది నృత్య కళాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో టి.ఎస్. కళాసమితి విద్యార్థి మౌనికకు అవార్డు రావడంతో కాలనీవాసులు ప్రశంసించారు. నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న మౌనిక గత 8 ఏళ్లుగా నాట్యంలో శిక్షణ తీసుకుంటున్నట్లు కళాసమితి ప్రిన్సిపల్ కళ్యాణిభవ్య తెలిపారు. భవిష్యత్‌లో మరింత మందికి నృత్యంలో శిక్షణ ఇచ్చే దిశగా అధ్యాపకురాలిగా స్థిరపడాలని మౌనిక అభిలషిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం వాకర్స్‌పార్కులో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో గుజరాతీ జానపద నృత్యాన్ని ప్రదర్శించింది. మౌనిక అభినయించిన తీరును ఆహుతులను అలరించింది. నాలుగేళ్ల చిన్నారి జాస్మిత కాశ్మీరీ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు నాగరాజు పట్నాయక్, రామాలయం కార్యదర్శి ఎస్.వరప్రసాద్, జనార్ధన్, రమణారావు, లూసీ, డాక్టర్ కృష్ణ, వాకర్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.కృష్ణమూర్తి, కె.త్రిపురసుందరరావు, డాక్టర్ కె.బాబూరావు, కె.జి.కృష్ణారావు, ఆదినారాయణ, లలిత, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.



మౌనికను సత్కరిస్తున్న వాకర్స్‌క్లబ్ సభ్యులు

అదృశ్యమైన కేసులో పురోగతి

మాధవధార, న్యూస్‌టుడే : బ్యాంకులో ఉన్న ఇళ్ల డాక్యుమెంట్లు తీసుకువస్తానని బంగారు నగలతో 2015లో అదృశ్యమైన కేసు దర్యాప్తులో ఎయిర్‌పోర్టు పోలీసులు పురోగతి సాధించారు. నిందితుడి వివరాలను తెలుసుకునేందుకు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ఏడీ గణేష్‌నగర్ ప్రాంతానికి చెందిన పరస వెంకటరమణరావు (40) కారు డ్రైవర్. తన భార్య, కుమార్తె మృతి చెందారని, కొడుకుని తన చెల్లెలికి దత్తత ఇచ్చానని చెప్పాడు. తనకు ఇక ఎవరూ లేరని చెప్పి, 2015లో అదే ప్రాంతానికి చెందిన మహాలక్ష్మి అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. నెల రోజులపాటు కాపురం చేశాడు. అయితే మహాలక్ష్మికి సంబంధించిన ఒక స్థలం కాగితాల్ని కాకినాడలో ఉన్న ఒక బ్యాంక్‌లో తాకట్టు పెట్టింది. ఆ కాగితాలను విడిపిస్తానని చెప్పి మహాలక్ష్మి వద్ద ఉన్న బంగారం, వెండి వస్తువులను తీసుకొని వెళ్లిన వెంకటరమణరావు ఇప్పటి వరకు తిరిగి రాలేదు. అప్పట్లో ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. బ్యాంకు వ్యవహారాల్ని మాత్రం ఆమె ఇటీవల చెప్పడంతో కాకినాడ వెళ్లి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలియజేశారు. నిందితుడిపై 498ఎ, 420, 380 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లుగా ఎస్.ఐ నాగేశ్వరరావు తెలిపారు.



అదృశ్యమైన వెంకటరమణరావు (ఫైల్‌ఫోటో)

విశాఖ దక్షిణం

5న 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో 'డయల్ యువర్ విశ్వవిద్యాలయం' కార్యక్రమాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య నాగేశ్వరరావు తెలిపారు. 0891 2844455 నెంబరుకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల మధ్య ఫోన్‌చేసి సమస్యలు తెలపవచ్చని ఆయన కోరారు.

ఈనెల 8న ముగ్గుల పోటీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వైకాపా ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం 9 గంటలకు కృష్ణ కళాశాల సమీపంలో సంక్రాంతి సంబరాలు పేరిట మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నగర కార్యదర్శి మొల్లి అప్పారావు అన్నారు. బుధవారం మద్దిలపాలెంలో ఉన్న పార్టీ కార్యాలయంలో వార్డు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అదిగో ద్వారక...
సమస్యల ఏలిక...

న్యూస్‌టుడే, ద్వారకానగర్(కార్పొరేషన్)

విశాఖ నగరంలోని ముఖ్యమైన వాణిజ్య సముదాయాల కూడలిగా పేరొందిన ద్వారకానగర్‌ను సమస్యలు చుట్టుముట్టాయి. ప్రధాన కార్యాలయం కూతవేటు దూరంలోనే ఉన్నా జీవీఎంసీ అధికారులు ఈ ప్రాంతంపై దృష్టి కేంద్రీకరించకపోవడంతో నిత్యం రాకపోకలు సాగించేవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతి సోమవారం జీవీఎంసీ కమిషనర్ ఈ ప్రాంతంలో పర్యటించేవారు. అయితే ఇటీవల కాలంలో కేవలం ఆర్టీసీ కాంప్లెక్స్, సెంట్రల్‌పార్కు, చేపల మార్కెట్, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలపైనే దృష్టి కేంద్రీకరించడంతో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోతుంది. రూ. కోట్ల వ్యాపారం జరిగే ఈ ప్రాంతంలో సమస్యలపై అధికారులు పట్టించుకోవాలని స్థానికులతోపాటు, ఈ ప్రాంతానికి వచ్చేవారు కోరుతున్నారు.



బుధిల్‌పార్కు రహదారిలో నెల రోజులుగా ఉన్న ఇసుక

రహదారిపైనే ఇసుక, ఇటుకలు...

ద్వారకానగర్‌లో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి ఇసుక, ఇటుక, పిక్కను రహదారిపైనే వేసి నెలల తరబడి ఉంచడంతో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. నిర్మాణ సమయంలో ఇసుక తదితరాలను రహదారిపై వేసినా, రెండు నుంచి నాలుగు రోజులలోగా వాటిని తొలగించాలి. లేకుంటే ప్రణాళిక విభాగాధికారులు దాడి చేసి, వాటిని స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. బుధిల్‌పార్కు రహదారిలో గత నెల రోజులుగా ఇసుక రహదారికి సగానికిపైగా విస్తరించి ఉన్నా, సంబంధిత భవన యజమాని కానీ, జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడంలేదు. తక్షణమే ప్రణాళికాధికారులు స్పందించి ఇసుక తొలగించాలని, ప్రణాళిక విభాగం దిగువస్థాయి సిబ్బంది వార్డుల్లో పర్యటించి, రహదారిని భవన నిర్మాణ ఇసుక, ఇటుక, పిక్కతో ఆక్రమించినవారిని హెచ్చరించేలా చేస్తే సమస్య పరిష్కారమయ్యే అవకాశాలున్నాయి.



భూగర్భ మురుగునీరు బయటకు రావడంతో ఇసుక వేసి తాత్కాలిక చర్యలు చేపడుతున్న దృశ్యం

ద్వారకానగర్ మొదటి, ద్వితీయ, తృతీయ వరుసల్లోని ప్రధాన రహదారిపై భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిత్యం పొంగి పొర్లుతోంది. ఈ ప్రాంతం నుంచి

భరించలేని దుర్వాసన...

జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించిన తరువాత చెత్త తరలించడం, కాలువల్లో మురుగును తొలగించడంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ద్వారకానగర్‌లోని అన్ని వరుసలతో పాటు, బుధిల్‌పార్కు రహదారిలో ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. జీవీఎంసీ ఏర్పాటు చేసిన బిన్నులు సైతం తరలించకపోవడంపై ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీనగర్ మీదుగా ఉన్న గెడ్డలో మురుగుతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిండిపోయిన బిన్నుల్లో మూడు రోజుల వరకూ చెత్త నిల్వ ఉండటంతోనే వాటినుంచి దుర్వాసన పెద్దఎత్తున వెలువడుతోంది. దీంతో వాహనాలపై ఆ పక్కగా వెళ్లలేని పరిస్థితులున్నాయి.



నిండిపోయిన చెత్త బిన్ను

పొంగుతున్న యూజీడీ

కనీసం పది మంది వరకు ఫిర్యాదు చేసినా, జీవీఎంసీ అధికారులు స్పందించకపోవడంతో రహదారులపై మురుగునీరు ఇప్పటికీ పారుతూనే ఉంది. సమస్య మరీ ఎక్కువైతే అప్పుడు స్పందిస్తోన్న ఇంజినీరింగ్ అధికారులు తూతూమంత్రంగా తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. గత పదిహేను రోజుల్లో ఎనిమిది ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ పొంగి రహదారిపైకి మురుగునీరు చేరిందంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థమవుతుంది. ఇకనైనా అధికారులు భూగర్భ మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చేయడంతోపాటు, ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితులను తెలుసుకోవాల్సి ఉంది.

రోగులకు సేవలందించడంలో నర్సుల పాత్ర కీలకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో రోగులకు సేవలందించే విషయంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఎ.కృష్ణమూర్తి అన్నారు. ప్రభుత్వ నర్సుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఉదయం ఆసుపత్రి రేడియాలజీ లెక్చర్ హాల్లో నిర్వహించారు. గత వారం రోజుల నుంచి నర్సింగ్ విద్యార్థినులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. డాక్టర్ కృష్ణమూర్తి కేక్‌ను కోసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రోగుల సంఖ్యకు తగ్గట్టుగా నర్సుల సంఖ్యను పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ కె.సత్యవరప్రసాద్, డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డాక్టర్ బి.బంగారయ్య, డాక్టర్ విజయశంకర్, డాక్టర్ సాధన, నర్సింగ్ విభాగ పర్యవేక్షకులు డి.లక్ష్మి, నర్సుల సంఘం ప్రతినిధులు సుభాషిణి, సుజన, భవాని, ఎంఎస్ నిర్మలకుమారి పాల్గొన్నారు.



వేడుకుల్లో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, భాగ్యలక్ష్మి తదితరులు

అఖిల భారత మేజర్‌పోర్టు క్రీడలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అఖిల భారత మేజర్ పోర్టుల క్రీడలు నగరంలోని పోర్టు స్టేడియంలో బుధవారం ప్రారంభమయ్యాయి. టేబుల్‌టెన్నిస్, చదరంగం, క్యారమ్స్ పోటీలను పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పి.ఎల్.హరనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా చక్కని ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మేజర్ పోర్టుల క్రీడల నిర్వహణ విశాఖ ఓడరేవు యాజమాన్యం చేపడుతుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి హరిశ్చంద్రన్, చీఫ్ ఇంజినీర్ ఎ.కె.మెహర, ట్రాఫిక్ మేనేజర్ జయదేవ్ వందనం, డిప్యూటీ చీఫ్ న్యాయాధికారి జి.కె.బాపిరాజు, 'ద' ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టి.ఎస్.ఆర్.ప్రసాద్, క్రీడాధికారి ఎం.వి.మాణిక్యాలు తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పి.ఎల్.హరనాథ్

ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించే క్రీడాకారులకు ప్రభుత్వపరంగా అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయస్థాయి టార్గెట్ బాల్ విజేతలను బుధవారం మంత్రి అభినందించారు. టార్గెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో నాలుగు సార్లు రాష్ట్ర జట్లు విజయం సాధించాయన్నారు. త్వరలో విశాఖ వేదికగా జాతీయస్థాయి పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు, ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ పేర్కొన్నారు. జ్ఞానాపురం దరి సెయింట్ జోసఫ్ కళాశాలలో హోంసైన్స్ విభాగం ఆధ్వర్యంలో పెడిలైట్ వర్క్‌షాప్‌ను బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన పలు బొమ్మలు, రంగురంగుల సంచులు, ఇతర ఉత్పత్తులను సదస్సులో ప్రదర్శించారు. వాటిని పరిశీలించిన ప్రిన్సిపల్ షైజీ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభకు సానపెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కళల్లో రాణిస్తూ వాటినే జీవనోపాధిగా మార్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రదర్శనలో కళాశాల అధ్యాపకురాలు అరుణ, హోంసైన్స్ విభాగం అధ్యాపకురాలు లక్ష్మీప్రభ, సాయిలీలా, డాక్టర్ పి.కె.జయలక్ష్మి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బాధితురాలికి పలువురి ఓదార్పు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: అత్యాచారానికి గురై కేజీహెచ్ ప్రసూతి విభాగంలో చికిత్స పొందుతున్న గిరిజన బాలికకు పలు సంస్థలు అండగా నిలిచాయి. బుధవారం వివిధ హక్కుల సంఘాల ప్రతినిధులతో పాటు, రాజకీయపార్టీల ప్రతినిధులు బాలికను పరామర్శించి, ఘటన వివరాలను ఆమె బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులను కోరారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ గంటా హైమావతి, సభ్యులు కె.అప్పారావు, పి.వి.వి.ప్రసాద్, బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ, కె.ఎల్.మనోహర్ బాలికను ఓదార్చారు. ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఎ.కృష్ణమూర్తితో సమావేశమై బాలిక ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. కమిషన్ ఛైర్‌పర్సన్ హైమావతి మాట్లాడుతూ సఖి వన్‌స్టాప్ కేంద్రం ద్వారా అవసరమైన న్యాయ, వైద్య సహాయం అందిస్తామని చెప్పారు. తక్షణమే బాధిత కుటుంబానికి పరిహారంగా రూ.లక్ష ఇవ్వాలని అధికారులకు సూచించారు. పిల్లలతో పనిచేయిస్తోన్న సంస్థలపై చర్యలను తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ, ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ (సిఆర్‌పిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు గొందుసీతారాం, జిల్లా అధ్యక్షులు సత్యకుమార్, సౌత్ ఏసీపీ రాంమోహన్‌రావు తదితరులు పరామర్శించారు.



కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారితో మాట్లాడుతున్న గంటా హైమావతి

విశాఖ దక్షిణం

'తాంత్రిక పూజలు జరిగిఉంటే రాష్ట్రానికే అరిష్టం'

జగదాంబకూడలి: విజయవాడ దుర్గ గుడిలో తాంత్రిక పూజలు జరిగిఉంటే తక్షణమే శాంతిహోమాలు నిర్వహించాలని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఇప్పటికే వ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ఈ సమయంలో దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరిగాయంటూ వస్తోన్న వార్తలు రాష్ట్రానికి, ప్రజలకు కూడా అరిష్టమన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



తలపడుతున్న క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ పోటీలు బుధవారం పోలీసు బ్యారెక్సు మైదానం, ఇందిరాప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలలో ప్రారంభమయ్యాయి. పోటీలను ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, ఎ.పి.ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణలు ప్రారంభించారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లలో కడప 2-0 గోల్స్‌తో చిత్తూరుపై, ప్రకాశం 3-0 గోల్స్‌తో పశ్చిమ గోదావరి జట్టుపై, విశాఖ 4-0 గోల్స్‌తో అనంతపురము జట్లపై గెలుపొందాయి. కర్నూలు, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది.

బాలుడి అదృశ్యం

ఆరిలోవ, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదని ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు అందింది. మూడో వార్డు పరిధిలోని క్రాంతినగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మి కుమారుడు ఎస్. సతీష్ (10) పెదగదిలిలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా, ఎలాంటి ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బాలరాజు దర్యాప్తు చేస్తున్నారు.

పొంచిఉన్న ప్రమాదం

ఘోషాసుపత్రి వద్ద కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్తు స్తంభం

మహారాణిపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ విక్టోరియా (ఘోషా) ఆసుపత్రిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఎస్ఎన్‌సీయూ బ్లాక్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభం అడుగు భాగంలో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అది ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అటువైపు వెళ్లకుండా ఆసుపత్రి వర్గాలు కంచెను ఏర్పాటుచేశారు. విద్యుత్ స్తంభం సమీపంలోనే సులభ్ కాంప్లెక్స్ ఉండడంతో ఆవైపు వెళ్లేందుకు రోగులకు, వారి సహాయకులకు అవకాశం లేకుండాపోతుంది. ఈ పరిస్థితి గత వారం రోజులుగా ఉన్నా విద్యుత్ స్తంభం తొలగించి కొత్తదానిని ఏర్పాటు చేయడం లేదు. దీనికితోడు అడుగు భాగం తుప్పుపట్టేసి, పెద్ద రంధ్రం పడడంతో విద్యుత్ తీగలు తెగిపడితే పెను ప్రమాదమే ఏర్పడే అవకాశం ఉంది. దీంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవిని సంప్రదించగా సమస్యను ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఒకటి రెండు రోజుల్లో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు.



విద్యుత్ స్తంభం వైపు వెళ్లకుండా వేసిన కంచె, అంతర చిత్రంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

ప్రభుత్వం దృష్టికి మత్స్యకారుల సమస్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. తమను ఎస్టీలో చేర్చాలని కోరుతూ గత ఏడు రోజులుగా మత్స్యకారులు రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించిందని, దశలవారీగా అన్నింటినీ పరిష్కరిస్తుందన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చాలాకాలం నుంచి ఉందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారన్నారు. త్వరలో ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా మత్స్యకార నాయకులతో సమావేశం ఏర్పాటు చేయించి, రిజర్వేషన్ ప్రకటన చేసే వీలుందని పేర్కొన్నారు. మత్స్యకారులు తమ ఆందోళన విరమించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు పీసీ అప్పారావు, బర్రె కొండబాబు, గంటా పాపారావు, గరికిన గౌరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

శాస్త్రోక్తంగా పునర్వసు పూజలు



అలంకరణలో సీతారామచంద్రస్వామి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలోని అంబికాబాగ్ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్ర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాభిషేకం జరిపారు. మొత్తం 14 మంది ఉభయదాతలు దీనికి హాజరయ్యారు. ప్రతీ నెలా పునర్వసు నక్షత్రం రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ఈవో జ్యోతి మాధవి తెలిపారు.

అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తలదాచుకునేందుకు గూడు లేక కాలిబాటలపైనే విశ్రమించే అభాగ్యులకు చలిగాలుల నుంచి ఉపశమనం కలిగించడానికి అవంతి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. అర్ధరాత్రి సమయంలో విశాఖ రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఫుట్‌పాత్‌లపై నిదురించే వారందరికీ దుప్పట్లను కప్పారు. 'సర్వ్ హోమ్‌లెస్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతులతో పాటు వలంటీర్లు పాల్గొన్నారు.



కాలిబాటపై నిద్రిస్తున్న వారికి దుప్పట్లు కప్పుతున్న వలంటీర్లు

ఆర్.కృష్ణయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

విద్యుత్ శాఖ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: బీసీ సంఘం నేతగా కొనసాగుతోన్న ఆర్.కృష్ణయ్య తెదేపా ఎమ్మెల్యేగా ఉండడంతో విద్యుత్ శాఖ బీసీ ఉద్యోగుల సంఘంపై రాజకీయ ముద్రపడిందని, దీనికి అతీతంగా ఉండే వ్యక్తిని గౌరవ అధ్యక్షులుగా నియమించాలని కేంద్ర కార్యనిర్వాహక సంఘ సమావేశంలో తీర్మానించినట్లు విద్యుత్ బి.సి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణయ్యకు వ్యతిరేకంగా మాట్లాడామనే అక్కసుతో విద్యుత్ బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగుతున్న తమను తొలగించి ఆ స్థానంలో తాత్కాలిక అధ్యక్ష, కార్యదర్శులను నియమించడాన్ని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తమను తొలగించే అధికారం కృష్ణయ్యకు లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చుతామని ప్రభుత్వం ప్రకటించినపుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. బీసీ సంఘ నేతలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. కృష్ణయ్య తన ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి బీసీల తరపున పోరాటానికి రావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు కృష్ణమూర్తి, కె.అప్పారావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోలాకి శ్రీనివాసరావు

ప్రగతి వెలుగులు పూయిస్తాం!

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఎం.మల్లికార్జుననాయక్ అన్నారు. బుధవారం ఇందిరాప్రియదర్శిని మైదాన ప్రాంగణంలో 20, 21 వార్డులకు సంబంధించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో విశాఖలో పనిచేసిన అనుభవం ఉందని, ప్రస్తుతం ప్రత్యేక అధికారిగా వచ్చానని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి తనను ఆకర్షించిందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ నిరుపేదలందరికీ ప్రభుత్వ సాయం అందేలా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పేద ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలతో పాటు గర్భిణీలకు సీమంతం చేశారు. బీమా, రుణాలకు సంబంధించిన చెక్‌లను కూడా లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో జీవీఎంసీ యూసీడీ పీడీ శ్రీనివాసన్, జెడ్‌సీ చక్రధర్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



గర్భిణీలకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగిని మృతి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రోడ్డు మీద నడిచి వెళుతున్న ఓ రైల్వే ఉద్యోగినిని వేగంగా వెళుతున్న వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. నగరానికి చెందిన సనపల అమ్మాజీ(52) అనే మహిళ రైల్వేలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. పైడిమాంబ కాలనీ సమీపంలోని డీజిల్ లోక్‌షెడ్డులో ఆమె పని. బుధవారం సాయంత్రం విధి నిర్వహణలో ఉండగా అనారోగ్యం సోకడంతో సమీపంలో ఉన్న రైల్వే ఆరోగ్య కేంద్రానికి బయల్దేరింది. ఈలోగా వెనుక నుంచి వేగంగా వచ్చిన వాహనం అదుపు తప్పి ఆమెను ఢీకొంది. తీవ్ర గాయాలైన ఆమెను సహచరులు మొదట రైల్వే ఆసుపత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.

విశాఖ పశ్చిమం



గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: జుమాంజీ, శ్రీనరసింహ: 2 కంట్రీస్
శంకర: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి), సుకన్య: మళ్లీరావా,
సౌజన్య: హలో, సత్యం: ఒక్క క్షణం, మౌర్య: ప్రాజెక్ట్-జెడ్
శ్రీహరిపురంలో సినిమాలు : ఎస్‌వీసీ లిఖిత: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

కాలువలో పూడికతీత

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 66వ వార్డు నందమూరినగర్- జనతాకాలనీల మధ్య ఉన్న ప్రధాన కాలువను ఆధునీకరించకపోవడంతో క్రమేపీ ఆక్రమణలకు గురై కుదించుకుపోతుంది. దీంతో పైప్రాంతాల నుంచి వచ్చిన మురుగునీరు, వర్షంనీరు ఎక్కడికక్కడే స్తంభించుకుపోతోందని జనతాకాలనీ అధ్యక్షురాలు మొజ్జాడ విమల ఇటీవల జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు బుధవారం కాలువలో పూడికలు తొలగించారు. పనులను కాలనీ అధ్యక్షురాలు విమల, గౌరవ అధ్యక్షుడు ఎన్.సోములు పర్యవేక్షించారు.

చంద్రన్న కానుక అందజేత

సింధియా : సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రభుత్వం అందించిన చంద్రన్న కానుకను బుధవారం 46వ వార్డు పిలకవానిపాలెం చౌకడిపో వద్ద వార్డు తెదేపా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్ పంపిణీ చేశారు. తొలుత చౌకడిపోకు చేరిన సరకులను పరిశీలించారు. కార్డుదారులంతా చంద్రన్న సరకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


మహిళల ఔన్నత్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం


విద్యార్థులు తయారు చేసిన వివిధ వంటకాలు

భళా...బాల
ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

గోపాలపట్నం : గోపాలపట్నం బాలాజీ పబ్లిక్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సామాజిక, సాంస్కృతిక వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు వివిధ నమూనాలు తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వారు తయారు చేసిన నమూనాలపై సందర్శకులకు వివరణ ఇచ్చి.. ఆకట్టుకున్నారు. ముందుగా పాఠశాల ఛైర్మన్ మండవ రవికుమార్ ఈ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాలపైనా అవగాహన పెరగాలనే లక్ష్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రణీత్, కో-డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మదనమాల పాల్గొన్నారు.


వరిపంటపై వివరణ ఇస్తున్న చిన్నారులు




మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

వరికుప్పలు దగ్ధం


గోపాలపట్నం : గుర్తు తెలియని వ్యక్తి వరికుప్పకు నిప్పు పెట్టిన ఘటన బుధవారం గోపాలపట్నం శివారు జీవీఎంసీ 66వ వార్డు పరిధి కంపరపాలెంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... కంపర తాతబాబు వ్యవసాయం చేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్నారు. పది రోజుల కిందట తన వరి పొలంలో కోత కోసి కుప్ప వేశారు. గుర్తు తెలియని వ్యక్తులు వరికుప్పలకు నిప్పు పెట్టడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న గ్రామస్థులు మంటలను అదుపు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో మర్రిపాలెం అగ్నిమాపక కేంద్ర సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.25 వేల పంటనష్టం జరిగినట్లు బాధితుడు చినగదిలి మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందించారు.

రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగిని మృతి

తాటిచెట్లపాలెం : రోడ్డు మీద నడిచి వెళుతున్న ఓ రైల్వే ఉద్యోగినిని వేగంగా వెళుతున్న టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన సనపల అమ్మాజీ(52) అనే మహిళ రైల్వేలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. పైడిమాంబ కాలనీ సమీపంలోని డీజిల్ లోకోషెడ్డులో ఆమె పని. బుధవారం సాయంత్రం విధి నిర్వహణలో ఉండగా ఆరోగ్యం కాస్త బాగాలేదని అనిపించి లోకోషెడ్డు సమీపంలో ఉన్న రైల్వే ఆరోగ్య కేంద్రానికి బయల్దేరింది. ఈ సందర్భంగా వెనుక నుంచి వేగంగా వెళుతున్న టాటా ఏస్ వాహనం అదుపు తప్పి ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన ఆమెను సహచరులు మొదట రైల్వే ఆసుపత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హెచ్.సి. సత్యనారాయణ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి..

సింధియా : పారిశ్రామిక ప్రాంతంలో తిరిగే గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై బుధవారం మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాల మేరకు శ్రీహరిపురం పరిసరాల్లో సంచరించే యాచకుడు (55) మంగళవారం మధ్యాహ్నం యారాడ పార్కు గేటు పరిసరాల్లో పడి ఉన్నాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో అతడిని కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా కుటుంబీకులు ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని మల్కాపురం పోలీసులు తెలిపారు.



పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి


పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మల్కాపురం, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ పి.నానాజీ అన్నారు. బుధవారం జీవీఎంసీ 49వ వార్డు మల్కాపురం పరిధి దుర్గానగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పూలే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. స్థానిక తెదేపా నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GAJUWAKA

E.P. 147/2017 in O.S. 2007/2014

Between :
P. Hymavathi ... Petitioner/ Dhr.
And
Khurshid ... Respondent/ Jdr.

NOTICE

To :
Respondent/ Jdr
Khurshid, W/o. M.K. Hussain, Muslim, Aged 43 yrs, previous R/o. D.No. 63-3-77, Jawaharnagar, Sriharipuram, Malkapuram (Po), Visakhapatnam
Present R/o. Flat No. 514, Vasavi Apartments, Behind More Shop, N.A.D. Kotha Road, Visakhapatnam.

Please take notice that the above named Petitioner filed the E.P. 147/2017 against you to order sale of the property mentioned in the schedule that has already been attached by way of public auction under order 21 rules 64 to 66 of C.P.C. before the Honourable Principal Senior Civil Judge Court at Gajuwaka. You are hereby required to appear in this court on 18-01-2018 at 10.30 A.M. in person or by pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings. Also take notice that in default of your appearance on the aforesaid day the matter will be settled and the said case heard and determined in your absence.

(By Order)
B. PRABHAKARA RAO, Advocate
D.No. 2-275, Indiranagar, Dairy Farm
Kotha Road, Visakhapatnam-40.
Mobile No: 9542190342

జన్మదిన శుభాకాంక్షలు



నిగర్వి, నిస్వార్ధపరులు, సహృదయభావాలు కలిగి, చిరునవ్వుతో ఆప్యాయంగా అందరిని పలకరించి, అకుంఠిత దీక్షతో నిర్విరామంగా కష్టపడుతూ, అంచెలంచెలుగా రియల్ఎస్టేట్ రంగంలో ఎదుగుతూ, తనకంటూ ఒక ఇమేజ్‌ను సంపాదించుకొని ఎంతో అభివృద్ధి చెందుతున్న మహా విశాఖనగరంతో పాటు మారుమూల పల్లెలలో కూడా రియల్ఎస్టేట్ రంగాన్ని ప్రారంభించి సంపన్నులకే కాకుండా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలవారికి కూడా అనువైన ధరలకే విలువైన స్థలాలను అందిస్తూ, రియల్ ఎస్టేట్ రంగంలో తిరుగులేని స్థానాన్ని సంపాదించి, సంస్థలో పనిచేసే వారందరికి ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించి, మాకు అత్యంత ఆరాధ్యులైన శ్రీ **P.D.K. ప్రసాద్** గారు నేడు జన్మదినం జరుపుకుంటున్న శుభవేళ ఆ దేవుని ఆశీస్సులతో నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనసారా భగవంతుని ప్రార్థిస్తూ...



కాళ్ళ నగేష్‌కుమార్
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
పద్మనాభం మండలం



పి. శ్రీనివాస్‌కుమార్
డైరెక్టర్,
సిరి షెల్టర్స్ Pvt. Ltd.



పి. బాబూరావు



వి. మోహన్‌రావు



M. సంతోష్



M. శ్రీనివాస్‌రెడ్డి



B. సింహాచలం



I.V.R.L. రావుపట్నాయక్



B. శ్రీనివాస్



K. శ్రీనివాస్



G. శ్రీనివాస్



S. మణికుమార్



D. రాజు

శ్రీ P.D.K. ప్రసాద్ గారు

చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, సిరి షెల్టర్స్ ప్రైవేట్ లి॥

SIRI SHELTERS PVT. LTD.

SIRI Shelters

Head Office : # 38-30-276, Ronnaki Complex, First Floor Nr. Punjab Hotel Bus Stop, Green Gardens, Marripalem, Visakhapatnam, Andhra Pradesh, India. Ph: 0891-2780025, 2780026, E-Mail: sirishelters@gmail.com

Branch Office 2 : # 45-47-21/1, MBN Complex, Second Floor, Opp. Madeti Gardens, 80 Feet Road, Akkayyapalem, Visakhapatnam.

www.sirishelters.com